వాకిలి
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 161 పేజీలు : 10+4 వెల : 6.50

ఢిల్లీ ఆర్డినెన్స్: కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు
చిన్నపిల్లల స్కూలులో కత్తిపోట్లు, ఆరుగురు మృతి
5లో

# ముంపు

ఢిల్లీ, పంజాబ్, హార్యానా, మరికొన్ని చోట్ల కుండపోత

28కి పెరిగిన మృతులు

ప్రమాదకర స్థాయిలో యమున, బియాస్, మరికొన్ని నదులు

పలుచోట్ల స్కూళ్లకు సెలవులు.. కూలుతున్న ఇళ్లు, కొట్టుకపోతున్న వంతెనలు

మంత్రులతో అత్యవసర సమావేశం జరిపిన ప్రధాని, ఢిల్లీ సిఎం



మధురలో నడుములోతు నీటిలో రిక్షావాలా




ఉత్తరాఖండ్‌లో బియాస్‌నది వరద బీభత్సం దృశ్యం

**న్యూఢిల్లీ, జులై 10:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఢిల్లీ, పంజాబ్,హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ-కశ్మీర్ వంటి రాష్ట్రాల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న ≫2

# యుసిసిని అడ్డుకుంటాం

## బిల్లుకు మేం వ్యతిరేకం..

### అసదుద్దీన్, మతపెద్దలకు స్పష్టం చేసిన సిఎం కెసిఆర్



సోమవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన అసదుద్దీన్ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై10:** యునిఫాం సివిల్ కోడ్ (ఉమ్మడి పౌర స్మృతి) పేరుతో ప్రజలను విభజించేందుకు బిజెపి కుయుక్తులు పన్నుతున్నదని బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు.కేంద్రం తీసుకొస్తున్న యుసిసి బిల్లును తమ పార్టీ వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశాభివృద్ధిని విస్మరించి ఇప్పటికే పలు రకాలుగా దేశ ప్రజల నడుమ చిచ్చుపెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం, ఉమ్మడి పౌర స్మృతి (యునిఫామ్ సివిల్ కోడ్) పేరుతో మారోమారు దేశ ప్రజలను విభజించేందుకు కుయుక్తులు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు. విభిన్న ప్రాంతాలు,జాతులు,మతాల ఆచార వ్యవహారాలు,సంస్కృతులు కలిగి... భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత ప్రజల ఐక్యతను చీల్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను తాము నిర్ద్వందంగా తిరస్కరిస్తామని,అందులో భాగంగానే ఉమ్మడి పౌర స్మృతిని బిల్లును వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. యుసిసి బిల్లుతో దేశంలో ప్రత్యేక సంస్కృతి కలిగిన గిరిజనులు, పలు ≫2



## ఈటలలకు వైప్లస్, అర్వింద్‌కు వై కేటగిరి భద్రత

### కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇద్దరు బిజెపి నేతలకు మరింత భద్రత కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. హుజూరాబాద్ ఎంఎల్ఎ, బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల ≫2

## 12న గాంధీభవన్‌లో సత్యాగ్రహ దీక్ష

### 20న కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ

### హాజరు కానున్న ప్రియాంక గాంధీ

### జూపల్లితో పాటు పార్టీలో చేరనున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 10 ప్రభాతవార్త:** ఈనెల 12వ తేదిన గాంధీభవన్‌లో గాంధీవిగ్రహం ముందు కాంగ్రెస్ నేతలతో సత్యాగ్రహ దీక్ష ఉంటుందని ఈ దీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు హాజరు కావాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి పేర్కొన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ 12వ తేదిన ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సత్యాగ్రహదీక్ష ఉంటుందన్నారు.రాహుల్‌గాంధీపై అణచివేతకి నిరసనగా ఈ సత్యాగ్రహ దీక్ష ఉంటుందన్నారు. ఈసత్యాగ్రహం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో చేస్తున్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా ఐక్యమత్యంగా ఉండాలని ≫2

## టిఎస్‌పిఎస్‌సి లీకేజీ కేసు: మరో 19 మంది అరెస్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై10:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్సీ)లో పేపర్ లీక్ వ్యవహారంలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో తాజాగా సిట్ అధికారులు మరో 19 మందిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిందితుడిగా అభియోగాలు ఎదుర్కొంటున్న పోల రమేశ్ నుంచి ప్రశ్న పత్రం కొనుగోలు చేసిన వారిని సిట్ అరెస్ట్ చేసింది. పరీక్షలో హైటెక్ పద్ధతిలో మాస్‌కాపీయింగ్ చేయించి ≫2

## భట్టి నివాసానికి జూపల్లి, పొంగులేటి

### కొల్లాపూర్ బహిరంగ సభకు రావాలని భట్టిని కోరాం: జూపల్లి

**హైదరాబాద్, జూలై 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలోకి జూపల్లి చేరిక, రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం బంజరాహిల్స్‌లోని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క నివాసానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్‌లో భారీ బహిరంగసభను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంపై చర్చించారు. పార్టీలో చేరే సమయంలో భారి బహిరంగ సభకు నిర్వహించడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ జూపల్లి పార్టీలో చేరుతున్నందుకు దన్యవాదాలు తెలిపారు. జూపల్లి చేరిక సమయంలో కొల్లాపూర్‌లో భారీ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ ద్వారా తెలంగాణ సమాజానికి ఓ మెసేజ్ వెళ్లనుందన్నారు. సభకు రాష్ట్రవ్యాప్తంగా, కేడర్ కదలిరావాలని పిలుపునిచ్చారు. సభడేట్, ప్రియాంకగాంధీ, ≫2







VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO WWW.NEXAEXPERIENCE.COM TO BOOK YOUR TEST DRIVE.

Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

**CONTACT YOUR NEAREST NEXA DEALER: HYDERABAD: NEXA BANJARA HILLS** (VARUN MOTORS PH: 04067263433), **NEXA JUBLIEE** (RKS MOTORS PH: 04066588489), **NEXA LB NAGAR** (KALYANI MOTORS PH: 04071326633), **NEXA MUSHEERABAD** (THE MITHRA AGENCIES PH: 04067263455), **NEXA RAIDURGAM** (PAVAN MOTORS PVT. LTD. PH: 04071327134), **NEXA LUMBINI PARK** (RKS MOTORS PH: 04067263307), **NEXA MALAKPET** (GEM MOTORS INDIA PVT LTD PH: 04047474949), **NEXA KUKATPALLY** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326576), **NEXA GACHIBOWLI** (JAYABHERI AUTOMOTIVE PH: 04067263427), **NEXA QCITY ROAD** (SAI SERVICE PVT LTD PH: 04066588133), **BEGUMPET: NEXA BEGUMPET** (VARUN MOTORS PH: 040-71327598), **ATTAPUR: NEXA ATTAPUR** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071328907), **MIYAPUR: NEXA MIYAPUR** (JAYABHERI AUTOMOTIVE PH. 9100053502), **SECUNDERABAD: NEXA BOWENPALLY** (AUTOFIN LIMITED PH: 04071326637), **NEXA SAINIKPURI** (VARUN MOTORS PH: 04071326630), **WARANGAL: NEXA WARANGAL EAST** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326593), **KARIMNAGAR: NEXA RAMPUR** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326572), **NIZAMABAD: NEXA NIZAMABAD EAST** (VARUN MOTORS PH: 04071326631), **NALGONDA: NEXA NALGONDA NORTH** (PAVAN MOTORS PVT LTD PH: 04071326557), **KHAMMAM: NEXA WYRA ROAD** (PARAMSHIVA MOTORS PH: 04071326638), **MAHABUBNAGAR: NEXA MAHABUBNAGAR SOUTH** (SRI JAYARAMA MOTORS PVT. LTD. PH: 04071326553), **MANCHERIAL: NEXA MANCHERIAL CENTRAL** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04067263320).

Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.



ఉత్తరాఖండ్‌లో వరదల్లో కొట్టుకుపోతున్న బస్సు పైకి ఎక్కిన ప్రయాణికులు

సోమవారం ఢిల్లీలో కురిసిన భారీ వర్షాలకు చెరువును తలపిస్తున్న రహదారులు



సోమవారం కురిసిన భారీ వర్షాలకు ఉత్తరాఖండ్ మండి జిల్లాలోని తురాగ్ ప్రాంతంలో ఇళ్లమధ్య సాగుతున్న భారీ వరద

# ముంపు

>> వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. యమున సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీకి వరద హెచ్చరికలు జారీ చేశారు. మూడు రోజులుగా పడుతోన్న భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో రెండు రోజుల్లో ఆయా రాష్ట్రాలకు భారీ వరద ముప్పు ఉందని భారత వాతావరణశాఖ అంచనావేసింది. సోమవారం ఉదయం ఢిల్లీలోని పాత రైల్వేబ్రిడ్జి వద్ద యమునా నదిలో నీటి మట్టం203.33 మీటర్లను తాకింది. హర్యానాలోని హతినీకుండ్ బ్యారేజ్ నుంచి సోమవారం ఉదయం యమునా నదిలోకి 2.79 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో నీటిమట్టం పెరిగింది. ఈ నది నీటిమట్టం ప్రమాదకర స్థాయి 204.50 మీటర్లు. దీంతో ఏ క్షణానైనా యమునా నది ఉప్పొంగి ఢిల్లీకి వరదలు సంభవించే ముప్పు పొంచి ఉంది. దీంతో యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే 16 కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. ఢిల్లీ, నోయిడా, గురుగావ్‌లలో విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. ఢిల్లీలో పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రగతి మైదాన్ టన్నెల్‌ను తాత్కాలికంగా మూసివేశారు. అదేవిధంగా అటు హిమాచల్ ప్రదేశ్‌లో బియాస్ నది ఉగ్రరూపం దాల్చింది. ఈ నది ఉద్ధృతికి ఇప్పటికే పలు చోట్ల వంతెనలు కొట్టుకుపోగా, రహదారుల చీలిపోయాయి. రానున్న గంటల్లో హిమాచల్ వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలకు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నారు. దీంతో 10 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేశారు. అత్యవసరమైతే తప్పఇళ్ల నుంచి బయటకు రావొద్దని సిఎంప్రజలకు సూచించారు. హిమాచల్‌లో పలు నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో ఇళ్లు కొట్టుకుపోయాయి. భారీ వృక్షాలు నేలకూలాయి. అటు ఉత్తరఖండ్, ఉత్తరప్రదేశ్‌లోనూ భారీ వర్షాల కు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక యంత్రాంగం రంగంలోకి దిగి వరదల్లో చిక్కుకున్న వారిని సాహసోపేతమైరనమ ఆపరేషన్ చేట్టి బియాస్ నదిలో చిక్కుకున్న ఆరుగురిని కాపాడారు.

**ఢిల్లీ వరద ముప్పుపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్**

దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలకు యమునానది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే వార్నింగ్ మార్క్‌ను దాటిన నది నీటి మట్టం ప్రమాదకరస్థాకియి చేరువైంది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన వర్షాలపై అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతానికి ఢిల్లీకి వరద పరిస్థితి రాకపోవచ్చని పేర్కొన్నారు. ఇది ఒకర్నొకరు నిందించుకునే సమయం కాదు. ప్రజలకు సహాయం అందించేందుకు మనమంతా కలిసి పనిచేయాలి. యమునా నదిలో నీటిమట్టం పెరుగుతుండటంతో కేంద్ర జల కమిషన్‌ను సంప్రదించాం. అయితే ఢిల్లీలో వరదలు సంభవించే పరిస్థితులు ప్రస్తుతానికి లేవని నిపుణులు అంచనావేస్తున్నారు. అయితే పరిస్థితులకు అనుగుణంగా మేం సిద్ధంగా ఉన్నాం. ఒకవేళ నీటి మట్టం 206 మీటర్లు దాటితే యమునా నది పరిసరాల్లో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయిస్తాం అని వెల్లడించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా రోడ్లపై గుంతలను ఎప్పటికప్పుడు పూడుస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఢిల్లీలో రోడ్లు కుంగిన ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. భారీ వర్షాల కారణంగా హతనికుండ్ బ్యారేజ్ నుంచి హర్యానా మరింతగా ఈనటిని విడుదల చేసింది. దీంతో యమునా నది నీటిమట్టం అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం ఉన్న అధికారిక సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటిమట్టం వార్నింగ్ మార్క్ దాటి 204.63 మీటర్లకు చేరింది. రేపు మధ్యాహ్నం నాటికి నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటి 205.5 మీటర్లకు చేరే అవకాశముందని అధికారులు అంచనావేస్తున్నారు. వరద ముప్పు పొంచి ఉండటంతో ఢిల్లీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ మంత్రి అతిషి యమునా నది పరిస్థితిని పర్యవేక్షించారు. ఇప్పటికే 16 కంట్రోల్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు. క్విక్ రెస్పాన్స్ టీమ్, బోట్లను అందుబాటులో ఉంచారు.

**వర్షాలపై పిఎం మోడీ సమీక్ష**

భారీ వర్షాలకు ఉత్తరాది రాష్ట్రాలు వణికిపోతున్నాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీతోపాటు హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లు, భవనాలు నీటిలో కొట్టుకుపోతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్, ఢిల్లీతోపాటు సమీప ప్రాంతాలకు వరద ముప్పు ఉందని హెచ్చరించింది. ఇప్పటికే యమునా నది వార్నింగ్‌మార్క్‌ను దాటి ప్రమాదకరస్థాయికి చేరువైంది. మరోవైపు దేశవ్యాప్తంగా రిజర్వాయర్లలో నీటిమట్టాలు క్రమంగా పెరుగుతున్నాయని సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా తెలిపింది. ఉత్తర్ భారత్‌లో భారీ వర్షాలు, వరదల పరిస్థితులపై సీనియర్ మంత్రులు, ఉన్నతాధికారులతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమీక్ష జరిపారు. ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక పాలనా యంత్రాంగంతో పాటు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళంతోపాటు రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు పనిచేస్తున్నాయని పిఎంవో వెల్లడించింది.

# సత్యాగ్రహ దీక్ష

>> పాదయాత్ర చేశారు. 4500 కిలోమీటర్లు నడిచారన్నారు. రాహుల్‌గాంధీ భావి ప్రధానిగా ఉంటే మంచిదని ప్రజలు భావిస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీని రాజకీయంగా దెబ్బతీయడానికి బిజెపి ప్రభుత్వం మోడిని చిన్నమాట అన్నందుకు వేధిస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయించి, కోర్టు ఆర్డర్ కాపీ ఇచ్చి ఒక్క రోజులోనే సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. ఇళ్లు ఖాళీ చేయించారని, సెక్యూరిటీ తగ్గించారన్నారు. చిన్న కేసును పెద్దగా చేసి ప్రభుత్వం అండగా నిలబడి అణచివేయాలని చూస్తుందన్నారు. హైకోర్టులో స్టే ఇవ్వాలని అప్పీలును కోర్టులు కూడా తీసుకోకుండా కింది స్థాయి కోర్టు శిక్షణే పరిగణిస్తున్నారన్నారు.

**20న కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ**

ఈనెల 20వ తేదిన కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మల్లు రవి తెలిపారు. ఈ సభకు ప్రియాంకగాంధీ హాజరవుతున్నారన్నారు. ఈ సభలో జూపల్లితో పాటు ఎమ్మెల్సీ కూచుకుల్లా దామోదర్‌రెడ్డితో పాటు మరికొందరు పార్టీలో చేరనున్నారన్నారు. సభకు ఏర్పాటుపై సమావేశం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కొల్లాపూర్ సభ ఖమ్మం సభ కంటే విజయవంతం అవుతుందన్నారు. బిజెపిలో లుకలకలు ఉన్నాయన్నారు. కాషాయం పార్టీలో చాలా మంది నేతల మధ్యభిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. బిఆర్ఎస్‌ను ఎదుర్కొనే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అన్నారు. ఎన్ని మాయమాటలు చెప్పినా బిఆర్ఎస్, బిజెపిలను ప్రజలు నమ్మరన్నారు. 100 సీట్లతో రాష్ట్రంలో 300 సీట్లతో కేంద్రంలో కాంగ్రెస్ సర్కార్‌లు ఏర్పడనున్నాయన్నారు. ప్రజా ప్రభుత్వం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓటు వేయాలన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:10/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 842573
2nd Prize Rs.7000/- 57400
3rd Prize Rs.3500/-
02998 04802 14882 25988 38035
38881 41014 50576 62877 77912
4th Prize Rs.200/-
0427 0649 2569 4677 5317 6390 6561
8351 8576 9952
5th Prize Rs.100/-
0088 0628 1053 2370 3793 3995 7595
8515 9155 9164
6th Prize Rs.50/-
0145 1164 2981 4232 5246 6738 8652
0186 1192 3016 4245 5305 6773 8776
0188 1230 3034 4246 5518 6970 8873
0297 1247 3102 4342 5532 7027 8955
0376 1289 3363 4366 5555 7097 9081
0399 1373 3402 4394 5720 7165 9486
0474 1411 3438 4493 5876 7262 9617
0601 1454 3477 4570 5961 7367 9619
0794 1645 3623 4624 5979 7459 9838
0917 1768 3677 4783 6322 7537 9996
0938 1884 3721 4928 6389 7549
0971 1953 3809 4980 6475 7787
1027 2188 3862 4995 6589 7853
1089 2892 3893 5047 6624 8039
1096 2961 4073 5078 6712 8343

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 485837
2nd Prize Rs.7000/- 52687
3rd Prize Rs.3500/-
17138 32198 57943 58648 62439
72284 72646 73176 78667 96884
4th Prize Rs.200/-
1735 2227 2595 6077 6633 7858 8068
8257 8395 8728
5th Prize Rs.100/-
0476 0839 2673 3653 4400 6927 8246
8642 9048 9200
6th Prize Rs.50/-
0286 1397 2596 4427 6283 7947 9230
0374 1400 2929 4428 6500 8021 9331
0475 1660 2935 4457 6574 8022 9441
0518 1777 2952 4743 6748 8039 9503
0576 1779 3032 4785 6757 8226 9581
0630 1820 3134 4798 6842 8255 9609
0729 1823 3164 4933 6843 8556 9615
0744 2021 3501 5237 6940 8578 9634
0871 2125 3557 5602 6976 8586 9740
0931 2208 3629 5856 7083 8619 9779
1010 2245 3916 6006 7222 8809
1082 2264 3929 6052 7263 8850
1113 2340 3997 6068 7374 9046
1346 2512 4069 6126 7414 9127
1359 2546 4245 6149 7849 9185

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:10/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 167995
2nd Prize Rs.7000/- 77816
3rd Prize Rs.3500/-
00620 00787 04748 14122 18304
39658 45430 51923 62721 80428
4th Prize Rs.200/-
1723 1739 1922 3672 3702 5444 5724
6149 7894 8453
5th Prize Rs.100/-
1002 1039 1421 3198 4057 6575 7135
7722 9338 9435
6th Prize Rs.50/-
0044 1220 2349 3894 5206 7093 8420
0098 1239 2432 3989 5348 7213 8549
0173 1276 2495 4040 5599 7331 8821
0191 1290 2548 4046 5887 7499 8930
0269 1305 2696 4068 5995 7536 9050
0456 1535 2903 4110 5996 7635 9304
0799 1607 2910 4368 6111 7646 9567
0825 1650 2917 4391 6151 7698 9688
0921 1810 2971 4414 6278 7782 9922
0946 1854 3039 4453 6344 7809 9986
0973 1962 3043 4495 6438 7813
1049 2150 3479 4588 6517 7828
1063 2194 3484 4608 6955 7862
1140 2202 3848 4801 6968 7973
1144 2283 3878 4977 7092 8346

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 526749
2nd Prize Rs.7000/- 14096
3rd Prize Rs.3500/-
00910 02254 27965 34651 35074
37345 42883 42903 52931 57728
4th Prize Rs.200/-
1111 1840 2548 5408 5514 6968 8432
9214 9449 9568
5th Prize Rs.100/-
2484 4780 4884 5302 6427 6877 7693
9533 9583 9859
6th Prize Rs.50/-
0137 1451 2978 3960 5512 7377 8993
0180 1465 3079 4115 5540 7686 9117
0257 1568 3113 4401 5714 7786 9138
0383 1721 3133 4404 5787 8044 9378
0422 1870 3273 4406 6009 8103 9513
0489 1901 3322 4720 6304 8373 9549
0691 1945 3393 4776 6444 8487 9582
0703 2022 3435 4778 6593 8706 9589
0833 2026 3575 4913 6625 8731 9700
0875 2264 3657 5119 6692 8765 9968
0991 2367 3768 5135 7034 8849
1061 2487 3788 5207 7228 8890
1128 2589 3866 5276 7297 8917
1144 2714 3870 5293 7332 8923
1287 2974 3933 5454 7346 8971

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:10/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 364772
2nd Prize Rs.7000/- 24128
3rd Prize Rs.3500/-
01763 01906 05874 16158 26230
44957 62408 66436 67149 82535
4th Prize Rs.200/-
1103 1887 2395 3254 3542 4119 4670
9438 9473 9927
5th Prize Rs.100/-
0924 1150 1281 1506 1865 2214 3709
4912 5093 5532
6th Prize Rs.50/-
0095 1032 2357 3703 5170 6694 8790
0101 1056 2370 3744 5211 6730 8844
0129 1194 2386 3888 5229 6763 9035
0159 1228 2448 3946 5239 7182 9040
0236 1367 2481 3984 5330 7446 9133
0258 1424 2541 4040 5438 7651 9192
0397 1553 2647 4078 5446 8030 9346
0537 1598 2676 4143 5480 8041 9919
0648 1628 2835 4171 5528 8294 9924
0724 1640 2959 4203 5659 8335 9974
0770 1777 3031 4600 5917 8426
0863 1966 3048 4663 6119 8440
0909 2126 3210 4954 6164 8471
0972 2202 3252 5035 6467 8509
0976 2351 3481 5085 6561 8529

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 275384
2nd Prize Rs.7000/- 81302
3rd Prize Rs.3500/-
00850 21155 26530 36757 40806
55113 56677 82936 85444 98789
4th Prize Rs.200/-
0621 1486 2191 2925 3399 3833 4367
6830 8386 9492
5th Prize Rs.100/-
1334 1872 2809 5158 5843 6348 7145
8248 8811 9895
6th Prize Rs.50/-
0029 1259 3062 5041 6347 7565 8662
0197 1328 3107 5088 6415 7637 8728
0264 1356 3161 5124 6485 7654 8876
0300 1377 3347 5209 6513 7660 8877
0679 1983 3365 5248 6690 7754 8920
0733 1987 3524 5254 6715 7856 9020
0734 2014 3757 5495 6873 7938 9251
0856 2032 3829 5529 6941 7952 9650
0962 2163 3838 5551 7046 8147 9742
0994 2174 4542 5624 7054 8261 9935
1031 2289 4640 5855 7083 8398
1074 2391 4747 5887 7125 8460
1108 2623 4903 5933 7213 8467
1142 2740 4943 5986 7450 8521
1209 2987 5022 6220 7454 8649

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:10/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 422952
2nd Prize Rs.7000/- 47677
3rd Prize Rs.3500/-
12961 15427 45112 49753 58189
73398 90487 92686 98839 99688
4th Prize Rs.200/-
0676 1894 2607 5778 5783 7006 7846
9176 9273 9891
5th Prize Rs.100/-
1298 1707 2609 4212 6396 6687 7387
7689 9577 9993
6th Prize Rs.50/-
0023 2074 3502 5892 6885 7857 9133
0080 2113 3565 5978 6932 7923 9168
0152 2173 3679 5985 6958 8003 9239
0195 2224 3719 6001 7034 8029 9390
0217 2226 3891 6016 7043 8367 9441
0371 2306 4340 6039 7166 8379 9561
0541 2319 5173 6086 7228 8481 9615
0613 2429 5178 6228 7274 8563 9661
1065 2562 5204 6268 7287 8669 9893
1187 2715 5409 6295 7311 8671 9940
1190 2732 5444 6386 7395 8677
1254 2937 5479 6520 7406 8742
1683 3284 5601 6728 7643 8924
1980 3306 5753 6755 7651 9006
2013 3318 5891 6861 7810 9107

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 781784
2nd Prize Rs.7000/- 26958
3rd Prize Rs.3500/-
16849 17190 33084 34905 39880
46434 88567 92516 96338 96844
4th Prize Rs.200/-
0059 0228 0687 3011 3694 4015 4033
6236 6761 8415
5th Prize Rs.100/-
0362 0442 1026 1648 2272 3630 4529
6259 9832 9901
6th Prize Rs.50/-
0046 0933 2517 4316 5900 6949 9224
0051 0934 2600 4366 5974 7037 9236
0062 1211 2734 4386 6002 7323 9433
0188 1371 3043 4415 6018 7498 9466
0251 1491 3076 4499 6170 7555 9565
0282 1495 3081 4558 6185 7911 9607
0342 1674 3109 4588 6220 7972 9677
0427 1708 3315 4644 6251 8090 9820
0506 1821 3365 4699 6256 8192 9834
0762 1906 3573 4700 6317 8381 9940
0806 2301 3657 4866 6340 8421
0851 2317 3736 4956 6383 8546
0870 2352 3829 4990 6605 8551
0897 2415 3952 5115 6606 8956
0905 2512 4309 5729 6817 9051

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:10/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 353628
2nd Prize Rs.7000/- 32332
3rd Prize Rs.3500/-
04376 09502 17009 19435 22693
26046 46121 65602 79942 83680
4th Prize Rs.200/-
1134 1386 3721 4115 5246 5739 6504
9587 9628 9900
5th Prize Rs.100/-
2486 3327 3429 5025 5452 6983 8766
9649 9692 9840
6th Prize Rs.50/-
0073 1600 2428 4444 5611 7257 9311
0385 1644 2589 4676 5616 7262 9351
0594 1654 2686 4751 5645 7561 9355
0730 1693 2777 4858 5689 7746 9470
0800 1728 3222 4926 5840 7811 9528
0801 1774 3534 4937 5976 7852 9535
0873 1863 3578 5043 6051 7914 9536
0879 1896 3730 5045 6088 7939 9580
0966 1934 3788 5053 6123 8038 9619
1071 2058 3842 5129 6159 8311 9660
1102 2068 3915 5130 6234 8499
1209 2126 4094 5419 6251 8604
1320 2152 4250 5425 6363 8909
1326 2178 4349 5431 6967 8941
1337 2364 4366 5600 7082 9064

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 432477
2nd Prize Rs.7000/- 54188
3rd Prize Rs.3500/-
03429 13833 15374 27814 32512
34862 46113 53668 77522 93334
4th Prize Rs.200/-
0605 2633 2851 3494 3848 4172 7687
8590 8642 8647
5th Prize Rs.100/-
1153 1443 1668 2377 2897 4351 4655
4849 7635 8133
6th Prize Rs.50/-
0182 1691 3315 5086 6481 7944 9546
0381 1720 3438 5106 6562 8234 9594
0482 1871 3532 5369 6595 8299 9612
0601 1906 3565 5459 6645 8303 9705
0614 1928 3569 5506 6969 8305 9749
0732 2014 3605 5751 7107 8452 9774
0804 2025 3704 5826 7227 8620 9922
0914 2052 4008 5966 7314 8720 9938
1137 2335 4196 6046 7360 8891 9979
1295 2467 4203 6133 7397 9010 9988
1458 2508 4214 6151 7572 9019
1494 2670 4300 6253 7580 9166
1517 2882 4473 6378 7651 9173
1608 3069 4912 6385 7748 9486
1674 3081 4932 6423 7848 9526

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:10/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 816657
2nd Prize Rs.7000/- 62932
3rd Prize Rs.3500/-
16307 27644 38447 49274 49946
51184 62643 73714 84930 95623
4th Prize Rs.200/-
0989 2498 2980 3227 3839 5265 5692
7504 8345 9159
5th Prize Rs.100/-
1852 1936 3391 4723 5372 6589 7542
8264 8684 8876
6th Prize Rs.50/-
0122 1748 3135 4884 6345 7497 8967
0263 1782 3191 4934 6406 7581 9256
0370 1792 3314 5231 6467 7637 9275
0452 1835 3369 5363 6760 7691 9298
0466 1875 3497 5402 6772 7832 9353
0622 1904 3501 5509 6799 7839 9377
0701 1979 3773 5618 6925 7914 9523
0750 2080 3978 5869 6984 8152 9538
1303 2171 4293 5946 7347 8309 9600
1342 2357 4480 5987 7382 8344 9694
1356 2438 4514 5995 7415 8431
1414 2751 4549 6120 7455 8493
1550 2857 4565 6209 7465 8572
1655 2935 4732 6231 7468 8671
1706 3042 4758 6239 7485 8818

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 237899
2nd Prize Rs.7000/- 61435
3rd Prize Rs.3500/-
15266 26232 37417 48643 59383
61977 72614 83911 94100 94758
4th Prize Rs.200/-
0621 2091 3782 4603 5360 5692 6000
6379 6984 9684
5th Prize Rs.100/-
0732 1753 4990 5626 7636 8454 8936
9147 9792 9832
6th Prize Rs.50/-
0186 1856 3862 5462 6463 7689 9068
0204 1954 4137 5561 6480 7767 9101
0445 2114 4218 5628 6553 7820 9213
0450 2318 4294 5659 6594 8055 9483
0552 2337 4407 5888 6602 8132 9517
0558 2522 4650 5892 6616 8200 9564
0643 2548 4788 5899 6662 8372 9628
0661 2585 4798 5992 6728 8407 9685
0699 3119 4814 6140 6781 8429 9686
1050 3166 4984 6243 6988 8443 9971
1139 3448 5055 6321 7143 8458
1246 3530 5089 6404 7176 8502
1449 3635 5116 6428 7461 8710
1733 3661 5244 6435 7586 8838
1777 3713 5316 6446 7629 8910



సోమవారం సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్ తమిళిసై

## ఉజ్జయిని మహంకాళి ఆలయంలో పూజలు చేసిన గవర్నర్

**హైదరాబాద్ (బేగంపేట) జులై 10,ప్రభాతవార్త:** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల జాతర సందర్భంగా గవర్నర్ తమిళ్‌సై సౌందర్ రాజన్ సోమవారం రాత్రి ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్,గవర్నర్‌ను ఆలయానికి తోడ్కొని వెళ్లారు.ఆలయంలో ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి గవర్నర్ కు స్వాగతం పలికి పూజలు నిర్వహింపజేసారు.ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు.అనంతరం గవర్నర్ భాగ్యనగర్ బోనాల ఉత్సవ సేవా సమితి వద్దకు చేరుకుని వారితో ముచ్చటించారు.అనంతరం క్యూలైన్లలో ఉన్న భక్తులను పలుకరించారు.ఓ చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దు చేసారు.అనంతరం గవర్నర్ మాట్లాడుతూ ఉజ్జయినీ మహాకాళీ ప్రజలందరినీ చల్లంగా కాపాడాలని కోరుకున్నారు.

# అడ్డుకుంటాం

>> మతాలు,జాతులు, ప్రాంతాలతో పాటుగా హిందూ మతాన్ని ఆచరించే ప్రజలూ ఆయోమయానికి లోనవుతున్నారని సిఎం అన్నారు. దేశ ప్రజల అస్థిత్వానికి వారి తర తరాల సాంప్రదాయ సాంస్కృతిక ఆచార వ్యవహారాలను గొడ్డలి పెట్టుగా మారిన... బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యుసిసి బిల్లును వ్యతిరేకించాలని, తద్వారా దేశ ఐక్యతకు పాటు పడాలని కోరుతూ... సోమవారంనాడు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖాలీద్ సయిఫుల్లా రెహ్వానీ ఆధ్వర్యంలో బోర్డు కార్యవర్గం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సమావేశమైంది. ఈ సమావేశంలో ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఎంపీ అసదుద్దీన్ ఓవైసి,ఎమ్మెల్యే అక్బరుద్దీన్,మంత్రులు మహమూద్ అలీ, కెటిఆర్,బోర్డు కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ....' కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యుసిసి నిర్ణయం దురుద్దేశంతో కూడుకున్నదని స్పష్టమౌతున్నద'ని పేర్కొన్నారు. దేశంలో ఎన్నో పరిష్కరించాల్సిన సమస్యలున్నా పట్టించుకోకుండా గత తొమ్మిదేళ్లుగా దేశ ప్రజల అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. దేశంలో పనేమి లేనట్టు... ప్రజలను రెచ్చగొట్టి అనవసరమైన గొడవలు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు యుసిసి అంటూ మరోసారి విభజన రాజకీయాలకు పాల్పడుతున్నదని,అందుకే యుసిసి బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో తమ పార్టీ వ్యతిరేకిస్తుందని సిఎం స్పష్టం చేశారు. అంతే కాకుండా భావ సారూప్యత కలిగిన పార్టీలను కలుపుకుపోతూ యుసిసి బిల్లుపై పోరాడుతామని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి పార్లమెంట్ ఉభయ సభల్లో చేపట్టే కార్యాచరణకు రంగం సిద్దం చేసుకోవాలని పార్లమెంటరీ పార్టీ నేతలు కె.కేశవరావు,నామా నాగేశ్వరరావులకు సిఎం కెసిఆర్ దిశానిర్దేశం చేశారు. కాగా... మతాలకు ప్రాంతాలకు అతీతంగా,దేశ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని, దేశంలో గంగ జమున తహజీబ్‌ను రక్షించేందుకు ముందుకు రావాలని,తమ అభ్యర్థనను అర్థం చేసుకుని,తక్షణమే స్పందిస్తూ... ఉమ్మడి పౌరస్మృతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించినందుకు దేశ ప్రజలందరీ తరపున బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు కెసిఆర్‌కు, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కార్యవర్గం ధన్యవాదాలు తెలిపింది.

# భట్టి నివాసానికి జూపల్లి, పొంగులేటి

>> షెడ్యూల్‌ను ఏఐసిసి పెద్దలు ప్రకటిస్తారన్నారు. అనంతరం జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కొల్లాపూర్ బహిరంగ సభకు రావాలని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కను కోరామన్నారు. సభకు పార్టీ జాతీయ నేతలు కూడా రాబోతున్నారన్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. కూచుకుళ్ల దామోదరరెడ్డి, కుమారుడు మేఘారెడ్డి కాంగ్రెస్‌లో చేరుతారన్నారు. వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో విలీనం, చేరబోతున్న అంశాలపై కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. షర్మిల చేరికకు సంబంధించి పార్టీలో పెద్దవాళ్లు ఉన్నారని, ఈ వ్యహారాన్ని వాళ్లే చూసుకుంటారన్నారు. ఏపికి వెళ్లి సిఎంఓ అధికారులను మాత్రమే కలిశానని, సిఎం జగన్‌ను తాను కలవలేదన్నారు. తన సంస్థకు చెందిన కాంట్రాక్టు సంబంధించి అంశాలు అధికారులతో చర్చించినట్లు తెలిపారు. వైఎస్ షర్మిలకు సంబంధించి ఏ టాపిక్ చర్చించలేదన్నారు. వైఎస్సాఆర్‌టిపిని తెలంగాణ జగన్ వద్దనుకుంటున్నారని వెల్లడించారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కను మార్యదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించిన రాజకీయాలపై చర్చించినట్లు తెలిపారు. కెసిఆర్ పరిపాలనను బంగాళఖాతంలో కలపడంపై చర్చింమన్నారు. కెసిఆర్ ప్రధాన మోడి తీరు నేను కొట్టినట్లు చేస్తా, నువ్వు ఏడ్చినట్లు చేయి అన్నట్లు ఉందంటూ సెటైర్ విసిరారు.

# మరో 19 మంది అరెస్టు

>> అరెస్ట్ అయిన పోల రమేశ్‌కు నిందితులతో ఉన్న సంబంధాలపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. అసిస్టెంట్ ఇంజనీర్ పేపర్‌ను 30 మందికి విక్రయించినట్లు గుర్తించిన సిట్ అధికారులు... పోల రమేశ్ ఇచ్చిన సమాచారంతోనే తాజాగా మరో 19 మందిని అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటి వరకు అరెస్ట్ చేసిన వారి సంఖ్య 85కు చేరింది.

## వారం - వర్జ్యం

**11-7-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
నవమి రా.09-44; అశ్వని రా.11-12
వర్జ్యం రా.07-19 ల 08-52
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** సామాన్య ధన లాభం. భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కన్య:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**తుల:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**ధనుస్సు:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**మకరం:** వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ధన యోగ సూచనలున్నాయి.

**కుంభం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## గంగుల కమలాకర్ ఎన్నిక వివాదం... హైకోర్టుకు బండి సంజయ్ హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై10:** బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ జరిగింది. గంగుల ఎన్నిక చెల్లదంటూ బండి సంజయ్ వేసిన పిటీషన్ వేశారు. దీనిపై సోమవారంనాడు హైకోర్టు విచారణ జరిపింది. ఈ విచారణ సందర్భంగా హైకోర్టు బండి సంజయ్ హాజరయ్యారు. బండి సంజయ్ వేసిన ఈ పిటీషన్‌పై తదుపరి విచారణను ఈనెల 27కి ధర్మాసనం వాయిదా వేసింది. అయితే, గంగుల కమలాకర్ ఎన్నికపై కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ వేసిన పిటీషన్ పై కూడా హైకోర్టు విచారణ చేపట్టింది. 2018 ఎన్నికల్లో గంగుల పరిమితికి మించి ఖర్చు చేశారని పొన్నం పిటీషన్‌లో పేర్కొన్నారు. మంత్రి ఎన్నికల ఖర్చు వివరాలు ఇచ్చేలా ఈసీని ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇనేళ్ల తర్వాత పత్రాలు ఇవీ ఇవ్వాలనడం అభ్యంతకరమని గంగుల కమలాకర్ వాదించారు. ఈ క్రమంలోనే ఆయన వాదనను న్యాయస్థానం తోసి పుచ్చింది. ఎన్నికల ఖర్చు పత్రాలను పొన్నం కోరడంలో తప్పులేదని పేర్కొంది. పొన్నం ప్రభాకర్ మధ్యంతర పిటీషన్ అనుమతి ఇస్తూ తదుపరి విచారణను ఈనెల 13కి వాయిదా వేసింది.

## ఈటలకు వైప్లస్, అర్వింద్‌కు వై కేటగిరి భద్రత

>> రాజేందర్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్‌లకు ఇకముందు కేంద్ర బలగాలు భద్రత కల్పించనున్నాయి. ఈ మేరకు కేంద్ర హోం శాఖ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈటలకు వై.ప్లస్, అర్వింద్‌కు వై కేటగిరి భద్రతను కల్పించారు. ఇదే సమయంలో ఇద్దరికి బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సమకూర్చనున్నారు. ఈటలకు 11 మందితో కూడిన సిఆర్‌పిఎఫ్ బలగాలు భద్రతగా వుండనుండగా అర్వింద్‌కు ఎనిమిది మందితో కూడిన పారా మిలటరీ బల గాలు రక్షణ కల్పిస్తాయి. కాగా ఈటల రాజేందర్‌కు తెలంగాణ సర్కారు ఇప్పటికే వై.ప్లస్ భద్రత కల్పిస్తుండడం తెలిసిందే. ఈటల హత్యకు కొందరు కుట్ర పన్నారని ఆ యన సతీమణి జమున ఆరోపించిన నేపథ్యంలో దీనిపై విచారించిన రాష్ట్ర పోలీసు విభాగం ఈటకు బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు 16 మందితో భద్రత కల్పించడం తెలిసిందే. ఈటల, అర్వింద్‌లకు కేంద్ర బలగాలు భద్రత కల్పిస్తే రాష్ట్రం కేటాయించిన గన్‌మెన్లు, ఇతర సిబ్బంది వెనుదిరగనున్నారు.

# సీతక్కను సిఎం చేస్తాం

### తానా సభల్లో రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికాలోని తానా సభల్లో ఎన్నారైలు అడిగిన పలు ప్రశ్నలకు రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. దళితులు, ఆదివాసీలను సిఎం కానివ్వరా అంటూ ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే సీతక్కకు ఉపముఖ్యమంత్రి పదవైనా ఇవ్వాలని ఎన్నారైలు కోరారు. దీనిపై రేవంత్ రెడ్డి స్పందించారు. ఎన్నికల ముందుకు సిఎం అభ్యర్థులను ప్రకటించే సంప్రదాయం కాంగ్రెస్‌లో లేదన్నారు. అవసరం అయితే సీతక్కను పార్టీ సిఎం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఎస్సీ, ఎస్టీల పక్షాన నిలుస్తుందన్నారు. దళితుడైనా మల్లిఖార్జునఖర్గేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులను, గిరిజనులకు అనుకూలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రులు కావోచ్చునని, పనిచేసే వారికి గౌరవం ఖచ్చితంగా దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పైరవీలు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమారుడు గుండెపోటుతో మృతి



**ఖమ్మం, ప్రభాతవార్త:** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ ద్వితీయ కుమారుడు శ్రీధర్(31) గుండెపోటుతో మృతిచెందిన ఘటన ఖమ్మంలోని బాలాపేట్‌లో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన శ్రీధర్ జిమ్‌కు వెళ్లి ఇంటికి వచ్చిన తర్వాత కొద్ది సేపటికే అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా శ్రీధర్ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీధర్ మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు

### 13 వరకూ విస్తారంగా వానలు.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** పశ్చిమ భారత ప్రాంతాల నుండి తెలంగాణలోకి తక్కువ ఎత్తులో గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 13వ తేదీ వరకూ రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. ఈ నెల 12, 13వ తేదీన పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట్, మహబూబాబాద్, జనగామ్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే వీలుందని హెచ్చరించింది. అలాగే బుధవారం వరకూ రాష్ట్రంలోని పలుచోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు పడే వీలుందని తెలియచేసింది. మరోపక్క రాష్ట్రంలోని నిజామాబాద్, సిరిసిల్ల, కామారెడ్డి, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, హన్మకొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి.

## వారణాసికి బండి సంజయ్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి వారణాసికి వెళ్లారు. సోమవారం సాయంత్రం కుటుంబం సభ్యులతో కలిసి శంషాబాద్ విమానశ్రయం నుంచి బయలుదేరి వారణాసికి వెళ్లారు. మంగళవారం బండిం సజయ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కాశీవిశ్వేశ్వరుడిని దర్శించుకోవడంతోపాటు స్థానిక ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్

### 40 మందికి అస్వస్థత

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ఆహారం విషతుల్యం కావడంతో హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాష్ట్రంలోని వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికా విద్యాలయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఫుడ్ పాయిజన్ కావడంతో పలువురు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి భోజనం చేసిన విద్యార్థులు సోమవారం తెల్లవారు జామున ఒక్కసారిగా అస్వస్థత బారిన పడ్డారు. ఈ హాస్టల్‌లో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, మరికొందరు వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. ఇంకొందరు విద్యార్థులు స్పృహతప్పి పడిపోవడంతో వారందరినీ హుటాహుటిన ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. వీరిలో 8 మంది విద్యార్థుల పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారు.

విద్యార్థులను పరిశీలించిన వైద్యులు నాణ్యత లేని ఆహార పదార్థాలతో భోజనం పెట్టడం వల్లనే విద్యార్థులు అస్వస్థతకు గురయినట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీరందిరకీ అవసరమైన చికిత్స ఒదిస్తున్నామని వెల్లడించారు. ఈ విషయం తెలిసిన విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టలు పరిస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గత కొన్ని రోజులుగా హాస్టల్‌లో ఆహార పదార్థాలు రుచికరంగా లేవని ఫిర్యాదు చేసినా వార్డెన్లు, టీచర్లు ఏ మాత్రం పట్టించుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు.

# పోడుకు పట్టం కట్టాం.. గిరిజనులను రాజులు చేశాం

### 1,127 మందికి 1,808 ఎకరాల పోడు భూమి పట్టాల పంపిణీ

### ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన ఘనత కెసిఆర్‌దే: ఆర్థికమంత్రి హరీశ్‌రావు

**జహీరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణలో కొనసాగుతున్న అభివృద్ధిని సినీ నటుడు సూపర్‌స్టార్ రజినీకాంత్‌కు కనిపించింది కాని రాష్ట్రంలోని కొందరు గజినీలకు (ప్రతిపక్ష పార్టీలకు) కానరావడం లేదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వ్యంగ్రస్త్రాలు వదిలారు. సోమవారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణ శివారులోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమలో జహీరాబాద్, అందోల్ నియోజకవర్గాలోని 1127 మంది గిరిజనులకు 1808.07 ఎకరాల పోడు భూమి (ఝరంసంగం మండలంలో 7 గురికి 19ఎకరాలు, జహీరాబాద్ మండలంలో 213మందికి 123.57ఎకరాలు, కోహీర్ మండలంలో 168మందికి 218.57 ఎకరాలు, మొగుడంపల్లి మండలంలో 593 మందికి 1392 ఎకరాలు, వట్‌పల్లి మండలంలో 145 మందికి 53.16ఎకరాలు, చౌటకూరు మండలంలో 1లబ్ధిదారుడికి 1.2ఎకరాలు) పట్టాల పంపిణి కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి హరీష్‌రావు గిరిజనులకు పోడుభూమి పట్టాలను అందించి ప్రసంగించారు. పోడు భూములకు పట్టాలు కట్టామని, గిరిజనులను రాజులుగా చేయడమే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు లక్ష్యమన్నారు. రైతులకు భూమి పట్టాలతో పాటు యాజమాన్య హక్కు, రైతు బంధు, రైతు భీమా, వారసత్వం హక్కు, ఉచిత విద్యుత్, సబ్సిడీలపై పనిముట్లు, పంట నష్ట పరిహారం, గిరిజనులపై పెట్టిన కేసులను రద్దు చేయడం, పంట రుణాలు, సొసైటీల్లో అదికారాలు పోడు రైతులు ప్రయోజనం పొందనున్నారని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు పోడు రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని దెమ్మెత్తిపోశారు. విద్య, ఉద్యోగాల్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లఉ కల్పించామన్నారు. రాష్ట్రంలో 3146 తండాలను గ్రామ పంచాయితీలుగా ప్రకటించి తండాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తయ్యేలా చేసిన ఘనత బిఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. 95 గిరిజన గురుకులాలను ఏర్పాటు చేసి వారు విద్యావంతులుగా మారేందుకు అవకాశం కల్పించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఎంపి బిబి పాటిల్, జహీరాబాద్, అందోల్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, చంటి క్రాంతి కిరణ్‌లు మాట్లాడుతూ గిరిజనుల పన్నిదిగా ముఖ్యమంత్రి కేసిఆర్ సేవలు అందిస్తున్నారన్నారు. గిరిజనుల ఎన్నో ఏండ్ల పోరాట ఫలితం తెలంగాణ ప్రభుత్వం తీర్చిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు అందించి ధైర్యంగా వ్యవసాయం చేసుకునేలా గిరిజనులకు తెలంగాణ ప్రభత్వం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. అటవీ హక్కు చట్టం కింద జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 1127 మందికి పోటు భూముల పట్టాలను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజల్వన చేసి సేవాలాల్ మహారాజ్, అమ్మవారి చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి పట్టాలను పంపిణి చేశారు. లబ్దిదారులు సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, జిల్లా కలెక్టర్ శరత్, ఎస్‌పి యం రమణకుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జహీరాబాద్, అందోల్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, చంటి క్రాంతి కిరణ్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం అధ్యక్షులు వి భూపాల్‌రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, జిల్లా అధికారులు, నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.



గిరిజనులకు పోడు భూముల పట్టాలను అందచేస్తున్న మంత్రి హరీశ్‌రావు

# ఆలస్యమైనా సమృద్ధిగా వర్షాలు

### అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### రంగం (భవిష్యవాణి) కార్యక్రమంలో స్వర్ణలత

**హైదరాబాద్ (బేగంపేట) జులై 10, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళీ అమ్మవారి ఆషాడ బోనాల వేడుకల్లో ప్రధాన ఘట్టమైన రంగం (భవిష్యవాణి') కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహంకాళీ అమ్మవారి ఆలయానికి ఎదురుగా ఉండే మాతంగేశ్వరీ ఆలయం ముందు పచ్చికుండపై నిల్చుని అమ్మవారిని ఆవాహనం చేసుకున్న జోగిని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. గతేదాడి మీరు ఇచ్చిన వాగ్దానం మరి చారు. అగ్నిప్రమాదాలతో అప్రమత్తంగా ఉండండి. ఆలస్యమైనా వర్షాలు కురుస్తాయి అని జోగిని స్వర్ణలత రంగం కార్యక్రమంలో భవిష్యవాణి వినిపించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని చెప్పారు. భవిష్యవాణి కార్యక్రమం అనంతరం అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా సాగింది. సాయంత్రం ఫలహారబండ్ల ఊరేగింపు సైతం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆదివారం బోనాల జాతర సం దర్భంగా లక్షలాదిగా అమ్మ వారిని దర్శించుకున్నారు. సోమవారం కూడా వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. రెండోరోజు రంగం కార్యక్రమం అట్టహాసంగా సాగింది. భవిష్యవాణిని భక్తులు ఎంతో ఆసక్తిగా విన్నారు. ఉదయం అమ్మవారి ఆలయం నుంచి పసుపు, కుంకు మలు, వస్త్రాలతో మాతంగి స్వర్ణలత నివాసానికి వెళ్లిన ఆలయ సిబ్బంది. పూజారులు ఆమెకు పసుపు రాసి డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి తోడ్కొని వచ్చారు. రంగం కార్యక్రమంలో అమ్మవారిని ఆవాహనం చేసుకుని భవిష్య వాణి వినిపించారు. ప్రజల నుంచి సంతోషంగా పూజలు అందుకున్నానని చెప్పారు. గత యేడాది మీరు ఇచ్చిన వాగ్దానం మరిచి పోయారన్నారు. మీకు కావాల్సిన బలాన్ని నేను ఇచ్చాను. భక్తుల వెంటే ఉంటానని చెప్పారు. కొంత ఆలస్యమయినా తప్పకుండా వర్షాలు కురుస్తాయని భవిష్యవాణి ద్వారా చెప్పారు. అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజలు భయపడవద్దు, నావద్దకు వచ్చే ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటానన్నారు. ఐదు వారాలపాటు నాకు తప్పని సరిగా నైవేద్యాలు సమర్పించాలన్నారు. ఏ పూజలు చేసినా సంతోషంగా అందుకుంటున్నా అని స్వర్ణలత అన్నారు. కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్, ఆలయ ఇఒ గుత్తా మనోహర్‌రెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కుటుంబంతోపాటు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి భవిష్యవాణి విన్నారు.



సోమవారం శ్రీఉజ్జయినీ మహంకాళీ అమ్మవారం ఆలయంలో భవిష్యవాణి వినిపిస్తున్న స్వర్ణలత

# పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించాలి

### పలువురు కేంద్ర కార్యదర్శులతో సిఎస్ శాంతికుమారి భేటీ



**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు అభివృద్ధి పథకాలకు సంబంధించిన కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరుతూ న్యూఢిల్లీలోని పలువురు కేంద్ర కార్యదర్శులను కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి విజ్ఞప్తి చేశారు. ఒక రోజు పర్యటన కోసం న్యూఢిల్లీ వెళ్లిన సిఎస్ కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్, కేంద్ర పర్యావరణ, అటవీశాఖ కార్యదర్శి లీలానందన్, కేంద్ర రహదారులు, రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్‌లతో ప్రత్యేకంగా భేటి అయ్యారు. రాష్ట్రంలోని పలు పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి అనుమతులను జారీ చేయాలని సిఎస్ కోరారు. ప్రధానంగా ప్యారడైజ్ జంక్షన్ నుంచి కండ్లకోయా ఓఆర్ఆర్ వరకు, ప్యారడైజ్ నుంచి కరీంనగర్, రామగుండం మార్గంలోని ఓఆర్ఆర్ వరకు నిర్మించ తలపెట్టిన రెండు ఎలివేటెండ్ కారిడార్ల నిర్మానానికి, అదేవిధంగా మెహదిపట్నం జంక్షన్‌లో ప్రతిపాదిత స్కై వాక్ నిర్మాణ పనులకు అవసరమైన మొత్తం 150.39 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయింపు చేయాలని సిఎస్ శాంతికుమారి కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్‌ను కోరారు. రక్షణశాఖ భూములకు సరిపడా ప్రత్యామ్యాయ భూములను కూడా అందిస్తామన్నారు. సిఎస్ శాంతికుమారి విజ్ఞప్తులపై కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి స్పందిస్తూ ఈ విషయంలో సంబంధిత వివరాలను తెప్పించుకుని త్వరలోనే తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిఎస్‌తో పాటు రోడ్డు, రవాణా శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌లు పాల్గొన్నారు.

అనంతరం కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ కార్యదర్శి లీలా నందన్‌ను సిఎస్ కలిశారు. జాతీయ వన్యప్రాణి సంరక్షణ బోర్డులో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వానికి సంబంధించి 60 ప్రతిపాదనలను ఆమోదం తెలుపాలన్నారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలు, పిఎంజిఎస్‌వై పనులకు సంబంధించి త్వరితగతిన అటవీశాఖ అనుమతులను ఇవ్వడానికి నేషనల్ బోర్డు ఫర్ వైల్డ్ లైఫ్ కమిటీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి నిర్ణయం తీసుకోవాలన్నారు. అదేవిధంగా, కేంద్ర రహదారులు, రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ సిఎస్ సమావేశం అయ్యారు. రీజినల్ రింగు రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు.

## పాలీసెట్ కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకు నేడు తుదిగడువు

### 14న సీట్ల కేటాయింపు.. 17లోపు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాలీసెట్ కౌన్సెలింగ్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి గడువు ముగిసిన విషయం తెలిసిందే. అయితే నప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు కావాలో పేర్కొంటూ ఇచ్చే వెబ్ ఆప్షన్ల గడువు నేటి(మంగళవారం)తో ముగియనుందని సాంకేతిక విద్యా కమిషనర్ వాకాటి కరుణ సోమవారం ఒక పత్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో పాలిసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేసిన విషయం తెలిసిందే. నేటి వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడాకికి అవకాశం కల్పించారు. 14న సీట్ల కేటాయింపు చేస్తారు. 14 నుంచి 17 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశమిచ్చారు. సీటు పొందిన విద్యార్థులందరూ ఈ నెల 17లోపు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించి ఈ నెల 14 నుంచి 20 వరకు ఒరియంటేషన్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తారు. జులై 21 నుంచి క్లాసులను ప్రారంభించనున్నారు.

## పవర్‌గ్రిడ్ డైరెక్టర్‌గా రాజీవ్‌కుమార్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** పవర్ గ్రిడ్ ఇండియా (సిస్టిమ్ ఆపరేషన్స్) డైరక్టర్‌గా పోర్వాల్ రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. భారతదేశ పవర్ సిస్టమ్ మొత్తం సురక్షితమైన, నమ్మదగిన ఆపరేషన్, కార్యాచరణ ప్రణాళిక, గ్రిడ్ ఇంటిగ్రేషన్, షెడ్యూలింగ్, విద్యుత్ పంపిణీ, విద్యుత్ గ్రిడ్ కార్యకలాపాలను పర్యవేక్షించడం, పోస్ట్ ఫాక్టో బాధ్యతలను నిర్వర్తించనున్నారు. అలాగే ఎన్ఎల్‌డిసి, ఆర్ఎల్‌డిసిలు, సైబర్ సెక్యూరిటీ ద్వారా గ్రిడ్ కార్యకలాపాల విశ్లేషణ నిర్వహించనున్నారు. ఇంతకు ముందు ఆయన ఇండియాలోని నార్త్‌రాన్ రీజినల్ లోడ్‌న డిస్పాచ్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

## దివ్యాంగులు, ఒంటరి మహిళల పెన్షన్ పెంపు!

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణలోని దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికుల పెన్షన్‌ను పెంచాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించినట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను పెంచాలని ప్రతిపాదించింది. ఎన్నికలకు మూడు నాలుగు నెలల ముందు నుండి అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. దివ్యాంగులకు గతంలో ఇస్తున్న పింఛన్‌ను 4 వేల రూపాయలకు పెంచే అవకాశాలు ఉన్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. అలాగే ఒంటరి మహిళలు, చేనేత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న 2,016 రూపాయలను రెట్టింపు చేసే ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు.

## కడియం వాళ్ల అమ్మ పద్మశాలి!

### బైండ్ల కులంలో శ్రీహరి పెరిగి ఎస్సీగా మారాడు!

### రేవంత్‌రెడ్డితో ములాఖత్ అయ్యాడు

### మాదిగలను శత్రువులుగా చూశాడు: ఎమ్మెల్యే టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, జులై 10, ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో జడ్పీటీసీ, ఎంపీపీలు ప్రమాణస్వీకారం చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున సోమవారం వారికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన సర్వేలో అభివృద్ధిలో



నియోజకవర్గం నాల్గవ స్థానంలో ఉందని పేర్కొన్నారు. దేవాదుల సృష్టికర్త అని కడియం అంటున్నారు రీ డిజైన్ ఇంజనీరింగ్‌పై అవగాహనతో కాళేశ్వరం పూర్తిచేశారు తప్పా దేవాదుల పూర్తి చేశాను అనడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. టీడీపీ హయాంలో తట్ట మట్టి తీయకుంటే తాను పిండాలు పెట్టి నిరసన వ్యక్తంచేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ రీ డిజైన్ చేసి వంద టీఎంసీల నీరు మళ్లీస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడా లేని రిజర్వాయర్లు నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నాయని ఘన్‌పూర్‌కు వంద బెడ్‌రూంల హాస్టల్ మంజూరు అయ్యాందని, 1978నుంచి ఘన్‌పూర్ ఎస్సీ రిజర్వేషన్‌గా ఉందని అన్నారు. తాను మాదిగ అని నియోజకవర్గంలో 85వేల మంది ఎస్సీలు ఉంటే 68వేల మంది మాదిగలు ఉన్నారన్నారు. దళితునిగా చెప్పుకుని కడియం దళిత దొరగా ఉండి 14సంవత్సరాలు కాబినెట్ మినిస్టర్‌గా ఉండి అభివృద్ధి చేయలేదని, మినిస్టర్‌గా ఉన్నన్నీ రోజులు ఘన్‌పూర్ వైపు చూడలేదని ఎద్దేవా చేశారు. తనహయాంలో 16వేల ఇండ్లు ఎస్సీలకు మంజూరు చేశానని తెలిపారు. శ్రీహరి గత 60ఏండ్ల నుంచి ఎస్సీ రిజర్వేషన్‌ను వాడుకోవడం జరిగిందని, వాళ్ల అమ్మ పద్మశాలి, బైండ్లకులంలో పెరిగి ఎస్సీగా మారడం జరిగిందని ఆరోపించారు. దీనిపై చర్చ జరగాలని, కడియం అసలు సిసలైన బైండ్ల కాదని, కడియం నిజం నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. 14సంవత్సరాలు కాబినెట్‌లో ఉంటే దళితులను ఎదుగనీవ్వలేదని తెలిపారు. రేవంత్‌రెడ్డితో ములాకత్ అయి వర్ధన్నపేటకు కావ్యకు టికెట్ ప్రయత్నం చేశాడని కడియం శ్రీహరి ఒంటెద్దు పోకడతో ఎమ్మెల్యేకు తెలువకుండా స్థానిక నాయకులకు తెలియకుండా శిలాఫలకాలు పెట్టకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాడని విమర్శించారు. ఆయన జీవిత కాలంలో మాదిగలను శుత్రువులుగా చూశాడని, లింగంపల్లి ప్రాజెక్టు కట్టాలని ప్రజలు అంటే ఆ కమిషన్‌లతో ఇల్లు కట్టుకున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎంపీపీలు జడ్పీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నీ కమీషన్ల కథలు తేలుస్తా రాజయ్య!



సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీకడియం శ్రీహరి

- రిజర్వాయర్‌లో టిఎంసిలంటే ఆయనకు తెలియదు
- రాజకీయం నాతో చెయ్యి.. నా కుటుంబంతో కాదు
- ఎమ్మెల్యే రాజయ్యపై ఎమ్మెల్సీ కడియం మండిపాటు

**స్టేషన్‌ఘన్‌పూర్, జులై 10 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే రాజయ్య తీసుకున్న కమీషన్ల కథలు తేలుస్తానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్‌కేంద్రంలోని కెఆర్.గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. తాను 1994నుంచి 2004 వరకు టీడీపీలో మినిష్టర్‌గా ఉన్నానన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న హయాంలో ఎక్కువ ఎన్‌కౌంటర్లు జరిగాయని పేర్కొన్నారు. 2004 నుంచి 2014వరకు రాజయ్య ఎక్కడున్నావని ప్రశ్నించారు. ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయాలు ఉంటాయని దానికి తనను ఎన్‌కౌంటర్ల సృష్టికర్త అని రాజయ్య అనడాన్ని ఆయన ఖండించారు. తనకు వేలకోట్ల ఆస్తులు ఉన్నాయని అంటే తనకు నవ్వొస్తుందన్నారు. ఎమ్మెల్సీ రాజన్న ఏదో ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడని, తన ఆస్తుల వివరాలతో తనకు రేపు పత్రికాముఖంగా తెలియపరిస్తే ఆ ఆస్తిని అంతా నియోజకవర్గం దళితులకు రాసి ఇస్తానని పేర్కొన్నారు. రాజయ్య నీకు వారం రోజుల డెడ్‌లైన్ పెడుతున్నా ఆధారాలతో రావాలని మళ్లీ వారానికి ప్రెస్‌మీట్ పెడుతా లేదంటే రాజయ్య తనకు క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. 2003లో తాను భారీ నీటిపారుదల శాఖమంత్రిగా ఉన్నప్పుడు రిజర్వాయర్ కట్టానని ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు చేశానని, తాను అభివృద్ధి చేయని గ్రామం ఏదో చెప్పాలన్నారు. నియోజకవర్గంలో చాలా రిజర్వాయర్‌లు ఉన్నాయని చెప్పకుంటున్న రాజయ్య నీకు టీఎంసీలు అంటే తెలుసా, ఎంత కెపాసిటి ఉంటుందో తెలుసా అని ఎద్దేవా చేశారు. కడియం శ్రీహరి తొమ్మిదేళ్ల నుంచి నియోజకవర్గంకు రావడం లేదని అంటున్నావు తాను ఏ గ్రామానికి పోలేదో చెప్పాలన్నారు. రాజయ్యకు కడియం శ్రీహరి అంటే భయం అందుకే రాజయ్య పార్టీ కార్యక్రమాలకు పిలువలేదని పత్రికాముఖంగా కూడా చెప్పానని గుర్తుచేశారు. సోడషపల్లిలోజరిగిన కార్యక్రమంలో కేటీఆర్ ఎవరిని పొగిడిండో తెలియదా అని అన్నారు. మూడు దశాబ్దాల కాలంలో ఏ ఒక్కరినైనా మోసం చేసి ఏ ఒక్కరికైనా పదవి ఇచ్చి వారి వద్దనుంచి తాను డబ్బులు తీసుకున్నానని చెబితే నియోజకవర్గం నుంచి వెళ్లిపోతానని తిరిగిరానని అన్నారు. రాజయ్య నవ్వు బీఫారాలు అమ్ముకోలేదా, పదవులు అమ్ముకోలేదా, దళితబంధు పేరుమీద వందలమంది వద్ద డబ్బులు వసూలు ఏయలేదా వారు పుస్తెలుతాళ్ళ అమ్ముకుని నీకు ఇవ్వలేదా అని ఆరోపించారు. సమయం వస్తే పనులిచ్చి డబ్బులు ఇచ్చిన వారిని దళితబంధ డబ్బులు ఇచ్చినవారిని, పదవులకు డబ్బులు ఇచ్చిన వారిని ఒకరోజు తీసుకొస్తా ప్రెస్‌మీట్ పెట్టిస్తానని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ రాజయ్యను చేసే వంద తప్పుల కొరకు చూస్తున్నారని, నా తల్లిని, బిడ్డను తిడుతావన, నీకు లేదారా తల్లి బిడ్డలు అని నిప్పులు చెరిగారు. రాజయ్య నీకుటుంబం గురించి మాట్లాడితే ఉరివేసుకుంటావని తనకే గాక తన బిడ్డాకు కూడా భయపడుతున్నావ్‌రా భయ్ అని విమర్శించారు. ప్రజాప్రతినిధి అంటే రోల్‌మోడల్‌గా ఉండాలి నీచంగా మాట్లాడకూడదని నియోజకవర్గ ప్రజలు నీ వెంటే ఉంటే ఇంకా భయమెందుకు రాజన్న అన్నారు. పల్లెనిద్రకు పోతే గ్రామ గ్రామాన నిన్నుఎందుకు నిలదీశారు. నిన్ను ఎందుకు వెళ్లగొట్టారని ప్రశ్నించారు. రాజయ్య తనకు తమ్ముని లాంటోడని, మా అమ్మ 93సంవత్సరాలు ఉంటుంది అమ్మను ఎలా అంటావ్‌రా అని అన్నారు. తాను ఈరోజు వివరణ ఇచ్చుకోకపోతే తప్పుడు సంకేతం పోతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చినా వారికి ఖచ్చితంగా పనిచేస్తాను, గులాబీజెండా ఎగురవేస్తానని కడియం తెలియచేశారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, ఎడ్ల వెంకటస్వామి, పోగుల సారంగపాణి, అనుమాల మల్లేశం, గాదె చంద్రయ్య, బూర్ల లత, రజాక్‌యాదవ్ పాల్గొన్నారు.

వార్త

మానవత్వం విజయం పొందాలంటే
సాత్విక శక్తి అవసరం.
- బాబా ఆమ్టే

# ఇటు మబ్బులు.. అటు వరదలు!

మబ్బులు చూసి ముంతలో నీళ్లు పారబోసుకున్నట్లుగా ఉంది రైతుల పరిస్థితి. ఖరీఫ్ సీజన్ ఆరంభంనుండే వానదేవుడు అదిగో ఇదిగో అంటూ రైతుల్లో ఆశలు కల్పిస్తున్నాడు. దట్టమైన మబ్బులు వస్తున్నాయి. మరొకపక్క ఈసారి అవసరం మేరకు వర్షాలు కురుస్తాయని ఎంతో ముందుగానే ఉగాది నాడే పంచాగశ్రవణకర్తలు జోస్యం చెప్పారు. వాతావరణ శాస్త్రజ్ఞులు కూడా వర్షాలకు ఇబ్బంది ఉండకపోవచ్చునని నైరుతి రుతుపవనాలు సకాలంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయని అంచనా వేశారు. అక్కడక్కడ వర్షపు జల్లులు పడుతూనే ఉన్నాయి. ఈ మబ్బులు అప్పుడప్పుడు కురుస్తున్న చిన్నచిన్న వర్షాలతో రైతులు ఆనందంతో సాగుకు శ్రీకారం చుట్టారు. పత్తి, మిర్చి లాంటి వాణిజ్యపంటలతోపాటు వరిసాగుకు నార్లుపోశారు. దాచుకున్న డబ్బుతో కొందరు, అప్పులు చేసి మరికొందరు పెట్టుబడిపెట్టారు. కానీ వర్షాలు ముఖంచాటడంతో సాగు చేసిన అన్నదాతల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. చేతిలో ఉన్న డబ్బుతోసహా అప్పుతెచ్చిందంతా నేలలో పోశారు. మొలకెత్తిన మొక్కలు వాడుముఖంపట్టాయి. కానీ ఇప్పటికీ మబ్బులు మురిపిస్తూనే ఉన్నాయి. ఇంకొకపక్క భారీ వర్షాలంటూ శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తూనే ఉన్నారు. కానీ దక్షిణభారతదేశంలో మబ్బులు రైతులతో దోబూచులాడుతుంటే ఉత్తరభారతంలో కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు విరుచుకుపడుతున్నాయి. ఇక్కడ వర్షాభావంతో రైతులు అల్లాడుతుంటే అక్కడ అతివృష్టితో వరదలు చేస్తున్న బీభత్సం కల్లోలం సృష్టిస్తున్నది. ఇప్పటికే వరదల వల్ల పదిహేనుమంది వరకు మరణించినట్లు వార్తలు అందుతున్నాయి. రానున్న రెండురోజుల్లో ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాల్లో భారీవర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరించారు. గత నాలుగు రోజులుగా ఢిల్లీలో కురుస్తున్న వర్షాలతో జనజీవనం అతలాకుతలం అవుతున్నది. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి నీళ్లువచ్చి చేరడంతో ట్రాఫిక్‌జామ్‌తో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఢిల్లీలో 153 మిల్లీమీటర్లు రికార్డుస్థాయిలో 1982 తర్వాత అత్యధిక వర్షపాతం నమోదైంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కుండపోత వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను మూడోరోజు కూడా నిలిపివేశారు. అనేకచోట్ల కొండచరియలు విరిగి పడుతుండడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. దక్షిణ భారత్‌లో కేరళ, కర్ణాటకలో కూడా వర్షాలు పడుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లోని ఏడు జిల్లాల్లో వాతావరణశాఖ రెడ్‌అలర్ట్ జారీ చేసింది. మొత్తంమీద అతివృష్టికి గురవుతున్న కొన్ని రాష్ట్రాలుతప్ప మిగిలిన భారతదేశవ్యాప్తంగా ఖరీఫ్‌పంటల సాగు ఇరవైఆరుశాతం మేరకు తగ్గుదల నమోదైంది. నైరుతి రుతుపవనాల ప్రతికూల ప్రభావం ప్రధానంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార్ఖండ్, తదితర రాష్ట్రాలపై తీవ్రప్రభావం చూపుతున్నది. కేంద్ర, వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన వివరాల ప్రకారం 20.32 మిలియన్‌ల హెక్టార్ల ఖరీఫ్ పంటలు సాగుఅయ్యాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో ప్రధానపంట అయిన వరిసాగు విస్తీర్ణం ఇరవైశాతం తగ్గినట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి మరింత ఇబ్బందిగా కన్పిస్తున్నది. సాధారణంగా రోహిణికార్తెలో ఖరీఫ్‌సాగు మొదలవుతుంది. ఆ కార్తెలో వర్షాలుపడితే దుక్కులు దున్నడం, నార్లు తయారు చేసుకోవడంతో వ్యవసాయ కార్యక్రమాలు ఆరంభమవుతాయి. పంటలకు కార్తె బలం కూడా ఉండాలనేది రైతుల ప్రగాఢ నమ్మకం. కానీ ఈసారి తీవ్రఆలస్యం కావడంతో పరిస్థితి తలకిందులవుతుందేమోననే ఆందోళనలో రైతులు ఉన్నారు. మరొకపక్క 'ఎల్‌నినో' ముప్పు పొంచి ఉన్నదనే వార్తలు వెలువడుతున్నాయి. పసిఫిక్ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత బాగాపెరిగితే ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులుసంభవిస్తాయి. దీని ప్రభావంతో అనేకదేశాల్లో రుతుపవనాలు గతితప్పి వర్షపాతం ఊహించనివిధంగా తగ్గిపోతుంది. చివరకి అది తీవ్ర దుర్భిక్షానికి దారితీసే అవకాశాలున్నాయి. దాన్ని ఎల్‌నినో ప్రభావం అంటారు. ప్రతి నాలుగునుంచి పన్నెండేళ్లకు ఒకసారి ఎల్‌నినో ప్రపంచం మీద పరుగెడుతూ ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఆస్ట్రేలియా, ఆగ్నేయాసియా, ఆఫ్రికా, బ్రెజిల్‌తో పాటు అమెరికాలోని కొన్నిప్రాంతాలు గతంలో ఎల్‌నినో ప్రభావానికి గురయ్యాయి. భారత్‌లో కూడా దాని ప్రభావం తీవ్రంగాఉంటుంది. ఇండియాలో గడచిన నూటనలభైఏళ్లలో సంభవించిన కరవుల్లో అరవైశాతానికి పైగా ఎల్‌నినోవల్ల వచ్చినవేనని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూతాపంవల్ల రానున్నరోజుల్లో ఎల్‌నినోతరహా వాతావరణ వైపరీత్యాలు మరింతపెరిగే ప్రమాదంఉందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా పసిఫిక్‌మహాసముద్రం చల్లగానే ఉంటుంది. పొడివాతావరణంలోఉండే ప్రశాంత మహాసాగరమే అంటారు. భూతాపం దుష్ఫలితంగా దాని ఉపరితలాల మీద ఉష్ణోగ్రత ఉన్నట్టు ఉండి 28 డిగ్రీలు మించిపోవడంతో ఉత్పాదకం ఉప్పటిల్లుతున్నది. 1982-83, 1997-98ప్రపంచానికి ఈ కారణంవల్లనే చేదు అనుభవాలు మిగిల్చాయి. ఆ సంవత్సరాల్లో వాతావరణ వైపరీత్యాలవల్ల దాదాపు అన్ని ఖండాల్లోనూ భారీవరదలు ముంచెత్తాయి. మరొకపక్క తీవ్రకరవు కాటకాలు తాండవించాయి. అదేసంకేతాలు ఈ యేడాది కూడా వెలువడుతున్నాయేమోననిపిస్తున్నది. ఖరీఫ్‌కువాతావరణం అంతగా అనుకూలిస్తున్నట్లు కన్పించడంలేదు. పాలకులు ముందస్తు ప్రణాళిక వ్యూహంతో రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తూ అవసరమైన చేయూతనివ్వాల్సిన తరుణమిది.

ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.



విల్సన్ మిజ్నర్

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజీ

# ప్రజావాక్కు



## హాస్యాస్పదం కాదా?

**తన సొంత** పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ ప్రైవేట్ ఏజెన్సీ వారి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వివరాలు కోరడం హాస్యాస్పదంగా విడ్డూరంగా ఉంది. పార్టీకి చెందిన కొన్ని వేలమంది సర్పంచ్‌లు, జెడ్‌పిటిసిలు, వార్డు కార్పొరేటర్లు ఎన్నికైనవారు ఉన్నారు. వారినెవరినీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఇలా సొంత ఎమ్మెల్యేలపై వేరే వారి చేత విచారణ జరిపించడం దారుణం. అసలు ఎమ్మెల్యేలు చేయడానికి ఏముంది? మీరు కోట్లు ఖర్చు పెట్టండి, మీకు అయిదు రెట్లుసంపాదించుకోవడానికి అవకాశం ఇస్తానని చెప్పి ఎన్నికల్లో ఖర్చు పెట్టించారు. వారు ఆ విధంగానే ఆ పనిలోనే ఉన్నారు. ఇంకా వారి పనితీరు అడగడం సిగ్గుచేటు. మీ బటన్ నొక్కుడు డబ్బులురాకపోతే వారు గడపగడపకు వెళ్లి శాపనార్థాలు భరించాల్సి వస్తున్నది. ఇంకా చెప్పాలంటే సర్పంచ్‌లనే నిర్బంధించి ఊళ్లలోకివెళ్లే దుస్థితికల్పించారు. ఇందుకు మీరుబాధ్యులుకాదా?

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## ఎవరికివారే యమునాతీరే!

కొన్ని అపార్ట్‌మెంట్లలో మనుషులమనస్తత్వాలు చాలా విచిత్రంగాఉంటాయి. అక్కడ మనుషులమధ్య ఆత్మీయత, అప్యాయత, అనురాగాలు మచ్చుకైనా కనిపించవు. ఒకరికొకరికి సంబంధం లేని వింత జీవితాలు. కోపతాపాలు, అసూయద్వేషాలు, పంతాలు, పట్టింపులు, పైకి కనిపించని కులమత బేధాలు. స్వార్థం, స్వలాభం లేకుండా ప్రవర్తించే మనుషులు. అక్కడ మనసువిప్పి మాట్లాడుకునేందుకు మంచి మనసున్న మనిషి దొరకడం కష్టం. ఎవరైనా మంచి సలహాలిస్తే అవి పాటించడానికి ఇగో అడ్డువస్తుంది. సమస్యలను ప్రశ్నించేవారిని చెడ్డవారుగా ముద్ర వేస్తారు. స్వార్థమనే అనారోగ్యం సోకి, సంకుచిత మనస్త్వాలతోఎవరికివారే యమునాతీరేలాగా మారిపోతున్నారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## భ్రష్టుపట్టిపోయిన పోలీసు వ్యవస్థ!

**గత నాలుగు** సంవత్సరాలుగా రాష్ట్రంలో పోలీసుల అక్రమాలు, దుర్వినియోగం, మోసాలు, న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు చేయడం పెరిగిపోతున్నాయి. తాజాగా విశాఖలో ఓ పోలీసు అధికారిణి నోట్ల మార్పిడి మోసం కేసుల్లో పట్టుబడడం వాస్తవపరిస్థితికి అద్దంపడుతున్నది. రాజకీయనాయకుల పైరవీలతో ఈ అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ఏ అధికారి కూడా నిజాయితీగా విధులు నిర్వహించే పరిస్థితి లేదు. గంజాయి అక్రమరవాణాలో భూకుంభకోణాల్లో హత్యల్లో అత్యాచారాల్లో పోలీసుల పాత్ర శృతి మించిపోయింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక ఏది?

**జులై** మాసంలో పదిరోజులు గడిచినా, రాష్ట్రంలో వర్షాల జాడ లేకుండాపోయింది. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కొద్దిపాటి వర్షాలకు రైతులు అదును దాటిపోతుందని ఆందోళనతో విత్తనాలు నాటితే మొలకలు బెట్టకు వచ్చి అవిసిపోతున్నాయి. పోసిన నారుమళ్లు విలవిల్లాడుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రస్తుత వర్షాభావపరిస్థితుల్లో రైతులకు ప్రత్యామ్నాయ పంటలను సూచించాలి. దురదృష్టవశాత్తు పాలకుల్లో, అధికారుల్లో రైతులు నష్టపోకుండా చూడాలన్న స్పృహ లోపించింది. రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయే కంటే పంట విరామం మేలు అన్న భావనకు మానసికంగా సిద్ధం అవ్వాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## సబ్సిడీ తగ్గింపు

**పోషక** విలువలు గల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట అశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయంవలన ఎరువుల ధరలు పెరుగుతాయి రైతులుప్రకృతి వైపరీత్యాలవల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయక పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్తున్నా వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కోర్టు ధిక్కారం

**ఇటీవల** కాలంలో ప్రభుత్వ అధికారులు న్యాయస్థానం ఆదేశాలను పాటించకుండా కోర్టు ధిక్కారానికి పాల్పడటం మరల కోర్టుచివాట్లు పెట్టడం నిత్యంపత్రికల్లో వస్తున్నాయి. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. ఇందువలన కోర్టుల సమయం వృథా అవ్వడమే కాకుండా ప్రజలకు న్యాయం దక్కడం లేదు. మరోవైపు ప్రభుత్వానికి తలవంపులు కూడా! ఇలా వ్యవస్థనుభ్రష్టుపట్టించడం దుర్మార్గం, ఆయా అధికారులు ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జనాభా నియంత్రణపై అవగాహన అవసరం

*పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరికర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈవిషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈరకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్నికాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలు పంచుకున్న వారమవుతాము.*



ఎస్.రామకిష్టయ్య

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా. ఒక నిర్ణీత కాలవ్యవధిలో జనాభాలో వచ్చే జననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, జీవావరణ జననరేటు అనే వివిధలెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట జీవావరణ మరణ రేట్లు ఉంటాయి. మరణాల రేటుకంటే జననాల రేటు ఎక్కువ ఉన్నప్పుడే ఆ జనాభా పరిమాణం పెరుగుతుంది. రోజురోజుకు పెరిగిపోతున్న జనాభా తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు సమస్యపై అవగాహన కలిగించేందుకు యేటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్యసమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11.07.1987న జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాల్లోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వంద కోట్లను దాటింది. అక్కడి నుంచి కేవలం 150యేళ్ల కాలంలోనే 650 కోట్లను దాటింది. వచ్చే యాభైయేళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2024కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారతదేశంలో 1872 నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వసారి 28 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగాఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు. 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573. తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51,93,978, తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం. రాష్ట్రంలో 2001-11 మధ్యకాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2 ఉండగా రాష్ట్రంలో పట్టణ జనాభాశాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్రపట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్రం మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం 61.12 శాతం. 2020 మార్చి నాటికి ప్రపంచ జనాభా 7.8 బిలియన్లకు చేరినట్లు అంచనా. 2023 వరకు 8 బిలియన్లకు 2037 వరకు 9,2055 వరకు10 బిలియన్లకు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డాటా ప్రకారం 2020 జులై 9 నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్టు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7శాతం. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచజనాభాలో సగం శాతాన్ని



ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకోలేకపోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించిపోతున్నాయి. పర్యవసానం జన విస్ఫోటనం . ప్రజలు భూమికి భారమై, శాపమైపోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగుతున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదలకంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లయ్ తగ్గుముఖం పట్టడంతో ధరలు పెరిగిపోతున్నాయి. డిమాండ్, సప్లయ్‌ల మధ్య అగాధం పెరిగిపోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కనుక్కోగలుగుతున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేక చోట్ల ఆకలిచావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలిచావులే దీనికి సాక్షి భూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల భూవనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించిన జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించబడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగస్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యం, ప్రకృతి వైపరీత్యాలతోపాటు ఒకరినొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు దొంగతనాలు, చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మనదేశం జనాభా పెరుగుదల ఇదేరీతిలో కొనసాగితే 2025నాటికల్లా భారత్ చైనాను అధిగమించిప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోకుంటే ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం కరవు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహం అక్కరలేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మనదేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చుచేసింది. కారణాలు ఏవైనా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాయి. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వపథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథక అమలు వల్ల మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాల్లో తీర్చిదిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడం, జనజీవన శైలిని, ప్రమాణాలను వృద్ధిపరచడం జరిగింది. ఈ భూమిమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈవిషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢ నమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి. స్త్రీ విద్యావంతురాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయమని గ్రహించాలి. జనాభాను అదుపుచేసి విద్యావ్యాప్తిచేసి ప్రతిఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదు. జనస్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీప్యమానంగా వెలుగుతుంది. భూమాత భారం తగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈరకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్నికాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలుపంచుకున్న వారమవుతాము. ●

# మణిపూర్ వ్యవహారంలో అమెరికా జోక్యమెందుకు?

కనుమ ఎల్లారెడ్డి

భారత్‌లోని మణిపూర్‌లో రెండువర్గాల మధ్య జరుగుతున్న దాడిలో ఇంకా ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ఆస్తులు ధ్వంసం అయ్యాయి. పరిస్థితులు అనుకూలించడం లేదు. ఇప్పటికి ఆరని కుంపటిగా మణిపూర్ మండుతూనే ఉంది. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి. అల్లర్లు జరుగుతున్న ప్రాంతాల్లో వాటిని సరిదిద్దక ఇంకా జరుగుతున్న నష్టాన్ని చూసి కూడా కేంద్ర పెద్దలు ఆ రాష్ట్రంలో ఎందుకు రాష్ట్రపతి పాలన పెట్టడం లేదు. ఇది అర్థంకాని విషయం. ఇక్కడ రాజకీయ కారణాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రపతి పాలన ప్రవేశపెడితే మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తాత్పర్యం కేంద్రం చేస్తోంది. ఎందుకంటే మణిపూర్‌లో ఉండేది కాషాయ ప్రభుత్వం. అందుకనే కేంద్రం వెనుకంజ వేస్తోంది. ఇదిలా ఉండగా మణిపూర్‌లో పరిస్థితి చక్కదిద్దుతానంటూ అమెరికా ముందుకొచ్చింది. ఏం ఆశించి అమెరికా ముందుకు వచ్చిందో అర్థంకాని ప్రశ్న. విశ్వంలో ఇప్పటికే ఎన్నో సమస్యలు ఉన్నాయి. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. యుద్ధంలో రెండు దేశాలు భారీగా నష్టపోయాయి. అనేక ప్రాంతాలు ఉనికి లేకుండాపోయాయి. యుద్ధ నివారణకు అమెరికా నడుం బిగించాల్సిందిపోయి యుద్ధాన్ని ఇంకా ఎగదోస్తోంది. ఇప్పుడేమో తగుదునమ్మా అంటూ భారత్‌లో తలదూర్చడం, భారత్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం అవివేకం. ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపు చేసి శాంతిదూతగా అమెరికా పేరు తెచ్చుకుంటే విశ్వం మొత్తం సంతోషిస్తుంది. విశ్వంలో శాంతిని నెలకొల్పి దేశాల మధ్య సఖ్యత ఏర్పాటు చేయడంలో అమెరికా కృషి చేయాలి. అప్పుడే అందరూ అమెరికాను ప్రశంసిస్తారు. అంతేకాని ఒక దేశ వ్యవహారాలలో తలదూర్చి ఆ దేశంపై పెత్తనం చేయడం అమెరికాకు తగదు. ఇప్పటికే వెనిజుల దేశంపై పలు ఆంక్షలు చేసిన అమెరికా అపప్రద మూటగట్టుకుంది. వెనిజులలో నిత్యావసరాలు, మందులు, ఆహారం అందకుండా ఆ దేశాన్ని ఎన్నో ఇబ్బందులకు గురి చేసింది. ఇటువంటి కఠోర నిర్ణయాలు, విధానాలు అమలు చేసేవారు ఎవరైనా ఉపేక్షించేది లేదని వెనిజుల అధ్యక్షుడు జార్జి రోడ్రీగజ్ అసహనం వ్యక్తం చేశాడు. అతను అమెరికాపై ఈతీవ్రస్థాయిలో మండిపడ్డాడు. ఇవన్నీ భారత్ గమనించింది. ఇటువంటి తరుణంలో ఆసియాలో అది దక్షిణ ఆసియాలో ఉన్న భారత్, భారత్‌లో ఉన్న ఒక ఈశాన్య రాష్ట్రం అయినా మణిపూర్‌లో అమెరికా జోక్యం చేసుకుంటానని చెప్పడం హాస్యాస్పదం. భారత్‌కు ఏ సమస్య అయినా సొంతంగా పరిష్కరించుకునే శక్తి ఉంది. మా దేశ వ్యవహారాలలో అమెరికా జోక్యం సహించమని భారత్ దీటుగా చెప్పింది. అమెరికా వాదన చూసేవారికి, వినేవారికి ఎబ్బేట్టుగా ఉంటుంది. నీకుచేతనైతే విశ్వంలో శాంతిని పూయించు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధాని ఆపివేసేలా చేయాలి, ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిలో 6వ దేశం ఏది ఉండాలో లేక 10 శాశ్వత సభ్యదేశాలుగా చేసి తన పెత్తనం నిరూపించు కోవాలి. అంతేకాని మణిపూర్‌లో జోక్యం చేసుకోవడం, అక్కడ పరిస్థితి చక్కదిద్దుతా అనడం అనవసరం. ఇది సరైనది కాదు. ఒకవేళ అమెరికా జోక్యం చేసుకొని మణి పూర్‌లో శాంతిని నెలకొల్పితే భార్‌తపై ముప్పెటదాడి మొదలవు తుంది. భారత్ చేతకానితనం బయటపడుతుంది. ఇదే అదనుగా భావించి దాయాది దేశం పాకిస్థాన్‌పరిహాసం చేస్తుంది. కనుక భారత్‌లో అమెరికా జోక్యం తగదు. మణిపూర్‌లో త్వరలోనే సాధారణ వాతావరణం నెలకొంటుంది. పరిస్థితి కుదుటపడుతుందని ఆశిద్దాం. ●

# సామాన్యులకు సత్వర న్యాయం అందని ద్రాక్షేనా?



యేచన్ చంద్రశేఖర్

ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం గల మనదేశ ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రధానంగా నాలుగు స్తంభాల ఆధారంగా మనుగడ కొనసాగిస్తుంది. అందులో మూడవ స్తంభం న్యాయవ్యవస్థ. ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు, నిర్ణయాలు, వాటి అమలు రాజ్యాంగ నిబంధనల పరిధిలో ఉన్నాయో లేదో రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలకు లోబడి ఉన్నాయో లేదో సమీక్షించడానికి ఏర్పాటు చేసినవ్యవస్థ. న్యాయవ్యవస్థ. భారతదేశ న్యాయవ్యవస్థలో భాగంగా 26జనవరి 1950న స్థాపించబడిన సుప్రీంకోర్టుతోసహా హైకోర్టులు, జిల్లా, మునిసిపల్, గ్రామ స్థాయిల్లో సబార్డినేట్ కోర్టులు పనిచేస్తాయి. వందమంది నేరస్తులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషి కూడా శిక్షింపబడకూడదు అన్న మౌలికసూత్రం ఆధారంగా పనిచేసే మన న్యాయవ్యవస్థ 'ఆలస్యంగా అందించే న్యాయం, న్యాయనిరాకరణతో సమానం' అనే విషయాన్ని కూడా స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తే బాగుంటుంది. భారత న్యాయవ్యవస్థలో ఒక వ్యక్తిజాతి, లింగం, ఆర్థిక స్థితిగతులు, అధికారం తదితర అంశాలు న్యాయదేవతను ప్రభావితం చేయజాలవని, ఆమెదృష్టిలో అందరూ సమానమేనని, నిష్పక్షపాతంగా సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతనే న్యాయం వెలువరిస్తుందని అంటారు. అయితే సమాజంలో పలుకుబడి గలవారు, సంపన్నులకోసం న్యాయస్థానాలు సెలవు దినాల్లో సైతం పనిచేసిన దృష్టాంతాలు చరిత్రలో ఉన్నాయి. 2002 నాటి గుజరాత్, గోద్రా అల్లర్లకు సంబంధించి తప్పుడు సాక్ష్యాధారాలను సృష్టించి ఉన్నతాధికారులను ఇరికించడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్ కేసు కోసం సెలవు దినం అయినప్పటికీ శనివారం 1, జులై 2023న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ప్రత్యేకంగా సమావేశమవడం అలాంటిదే. తొలుత సుప్రీంకోర్టులో ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. జస్టిస్ అభయ్ ఎస్‌ఓకా, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సాయంత్రం 6.30 గంటలకు తీస్తా పిటిషన్‌ను విచారించింది. ఇద్దరు న్యాయమూర్తుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో త్రిసభ్య ధర్మాసనానికి కేసు బదలీఅయింది. శనివారం రాత్రి 9.15 గంటలకు దీనిపై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఎఎస్ బోపన్న, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణచేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు బెంచ్ వెంటనే లొంగిపోవాలన్న గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. తీస్తా సెతల్వాద్‌కు ఏడు రోజుల మధ్యంతర రక్షణ కల్పిస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. చట్టప్రకారం మహిళగా ప్రత్యేక రక్షణ పొందేందుకు తీస్తా సెతల్వాద్ అర్హురాలని సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్తర్వులపై అప్పీలు చేసుకునేందుకు ఆమెకు సమయం ఇవ్వకపోవడం నిర్హేతుకమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. తీస్తా సెతల్వాద్ కేసులో సుప్రీంకోర్టు చూపిన ప్రత్యేక చొరవ, సాధారణ విచారణ ఖైదీల కేసులలో కూడా చూపగలిగిన నాడు మన న్యాయవ్యవస్థ తప్పకుండా ప్రజల మన్ననలు చూరగొంటుంది. దేశంలోని వివిధ జైళ్లలో ఉన్నమొత్తం ఖైదీలో దాదాపునాలుగు లక్షల మందికిపైగా విచారణ ఖైదీలుండడం మన న్యాయవ్యవస్థ నత్తనడకకు దర్పణంపడుతుంది. ఎందుకు సమాజంలో కేవలం పలుకుబడి గల నిందితులు మాత్రమే సత్వరన్యాయం పొందగలుగుతున్నారు. కోర్టుల దృష్టిని అంతగా ప్రభావితం చేయగల అంశాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే భారీఫీజులు వసూలు చేసే, పలుకుబడి గల న్యాయవాదుల ద్వారా మాత్రమే సత్వర న్యాయం సాధ్యమవుతుందన్న విషయం మనకు బోధపడుతుంది. అయితే మధ్యాదాయ, స్వల్పాదాయ విచారణ ఖైదీలకు ఇంత భారీ మొత్తంలో ఫీజులు చెల్లించి ఖరీదైన న్యాయవాదులను నియమించుకోవడం సాధ్యమయ్యేపనేనా? దేశంలోని మొత్తం విచారణ ఖైదీలలో దాదాపు 60శాతం మంది అట్టడుగు వర్గాలకు చెందినవారు కావడంగమనార్హం. అంటే వారి ఆర్థిక పరిస్థితి కారణంగా వారు విచక్షణకు గురవుతూ జైళ్లలో పడి మగ్గాల్సిందేనా? ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఏ రాజకీయవేత్తో, సెలబ్రిటీనో లేదా ధనవంతుడో అయితే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారణ పూర్తవుతుంది. దేశంలో కొందరు ప్రముఖ న్యాయవాదులు రూ.15 నుండి రూ.20 లక్షలు ఫీజులు వసూలు చేస్తూ సత్వరమే న్యాయప్రక్రియ పూర్తయ్యేందుకు దోహదపడుతున్నారు. అలా అని న్యాయవాదులందరూ అలాగే ఉంటారనుకుంటే పొరబాటే. మనదేశంలో కక్షిదారు ఆర్థిక స్థితిగతులను బట్టి పూర్తి ఉచితంగా లేదా నామమాత్రపు ఫీజుతీసుకుని నిబద్ధతతో వ్యాజ్యాలు నడిపే న్యాయవాదులు లేకపోలేదు. దేశంలోని వివిధ జైళ్లలో ఉన్న ఖైదీలలో 77 శాతం మంది విచారణ ఖైదీలు అని తెలిస్తే ఆశ్చర్యం కలుగకమానదు. నేరం మోపబడి విచారణప్రక్రియ పూర్తి కానందున జైలులో ఉండే నిందితులను విచారణ ఖైదీలుఅంటారు. వీరిలో దాదాపు 60 శాతం మంది దళితులు, బలహీనవర్గాలకు చెందినవారు. ఆందోళన కలిగించే మరోఅంశం ఏమిటంటే దేశవ్యాప్తంగా దాదాపు 50లక్షల కేసులు పెండింగ్‌లో ఉండడం. ఒక పక్క సాధారణ విచారణ ఖైదీలు దశాబ్దాలతరబడి న్యాయం కోసం పడిగాపులు పడుతుండగా మరోపక్కరాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నులు తమ అర్థబలం పరపతి, పలుకుబడులతో సత్వరం న్యాయ ప్రక్రియను పూర్తి చేయించుకోగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో బలం, పలుకుబడి లేక జైళ్లల్లో మగ్గుతున్న సాధారణ విచారణ ఖైదీల వెతలను గుర్తించిన సుప్రీంకోర్టు ఈ సమస్య పరిష్కారానికి కోర్టులలో పెండింగ్ కేసులను తగ్గించేందుకు దిగువ కోర్టులకు జైలుకు బదులుగా బెయిలులాంటి మార్గదర్శకాలను సూచించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించినప్రగతి కనిపించడం లేదు. సమాజంలో పలుకుబడిగల రాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నుల కోసం సెలవు రోజున కూడా పనిచేసే కోర్టులు సాధారణ విచారణ ఖైదీల కోసం కూడా అదేప్రక్రియను అవలంభించడానికి వారికి ఉన్న ప్రతిబంధకాలు ఏమిటో మరి. సుప్రీంకోర్టు, హైకోర్టులు జిల్లా కోర్టులు కేసులభారంతో సతమతమవుతుండడంతో న్యాయప్రక్రియలో అపారమైన జాప్యం ఏర్పడి వ్యాజ్యాలు దశాబ్దాలపాటు కొనసాగడానికి కారణమవుతున్నాయి. భారతదేశంలో న్యాయవ్యవస్థప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వ్యాజ్యం అనేది ఖర్చుతో కూడుకున్న వ్యవహారంకావడంతో అనేకసందర్భాల్లో సామాన్య ప్రజలు న్యాయపరమైనచర్యలను భరించలేక తమ హక్కులు, దావాలను వదులుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ఆర్థికస్తోమత లేనివారికి ప్రభుత్వ న్యాయవాదిద్వారా ఉచితన్యాయ సహాయం అందించే సౌలభ్యం అందుబాటులో ఉన్న విషయం గురించి విస్తృత అవగాహనకల్పించాలి. కుప్పతెప్పలుగా పేరుకుపోతున్నకేసుల సత్వరపరిష్కారానికి న్యాయవ్యవస్థలో సరిపడామానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా ఒక ప్రధాన సమస్య. న్యాయస్థానాలు ఆధునిక సాంకేతికపరిజ్ఞానాన్ని వినియోగించుకుని విచారణ ప్రక్రియ వేగవంతానికి కృషి చేయాలి. ●

# ఉత్తరకొరియాలో ఆహార కొరత..

## మరోవైపు రూ.5 లక్షల మద్యంతో కిమ్ విందు!



**ప్యాంగాంగ్, జులై 10:** ఉత్తరకొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నా, ఈ దేశ నియంత కిమ్ జోంగ్ ఉన్ విలాసాలు ఏ మాత్రం తగ్గడంలేదు. ఉత్తరకొరియా నియంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నట్లు యుకే రక్షణ రంగ నిపుణులు వెల్లడించారు. అతడు అత్యధికంగా 7వేల డాలర్ల విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని తాగుతాడని పేర్కొన్నారు. అతడికి అవసరమైన విలాసవంతమైన మద్యం బ్రాండ్ల దిగుమతికే యేటా 30మిలియన్ డాలర్లు వెచ్చిస్తారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కొన్నేళ్ల క్రితం చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ బహిర్గతం చేసినట్లు వెల్లడించారు. ఇక కిమ్‌కు ఇష్టమైన బ్రెజిలియన్ కాఫీ కోసం యేటా 9.6లక్షల డాలర్లను యేటా వెచ్చిస్తున్నారు. అతడు తాగే సిగరెట్లు ప్రత్యేకమైన బంగారపు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. ఇంతేకాకుండా కిమ్ మద్యంతోపాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారు చేసే పర్మాహామ్, స్విస్ చీజ్‌ను ఉత్తరకొరియా దిగుమతి చేసుకొంటోంది. ఈ విషయాన్ని ఒకప్పటి కిమ్ వంటవాడు వెల్లడించాడు. గతంలో కూడా కిమ్, అతడి తండ్రి కలిసి కొబె స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో ఆహారం తీసుకొనేవాడని అతడి వద్ద పనిచేసిన వారు వెల్లడించారు. 1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ఇటలీ నుంచి ప్రత్యేకంగా ఓ చెఫ్‌ను రప్పించారు. 2014లో కిమ్ లైంగిక సామర్థ్యం పెరిగేందుకు ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని తెలిసింది. గతంలో కిమ్ 136 కిలోల బరువు దాటిపోయిన విషయం విదితమే. అప్పట్లో దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థ పరిశోధనల్లో కిమ్ ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై సమర్పించిన నివేదికలో వెల్లడించింది. అమెరికా నుంచి మార్ల్‌బోరో సిగరెట్లు, నిద్రలేమికి చికిత్స చేసే జల్పిడెమ్ వంటి వాటిని దిగుమతి చేసుకునేవారు. కరోనా అనంతరం ఉత్తరకొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొన్నట్లు అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తంచేస్తున్న విషయం విదితమే. పొరుగు దేశమైన చైనా నుంచి ఎరువులు, ఆహారోత్పత్తికి అవసరమైన పరికరాలతోపాటు ధాన్యాల దిగుమతి కూడా నిలిపేసింది. దీంతో 2.6 కోట్ల జనాభా ఉన్న ఉత్తర కొరియాలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలయింది.

# ప్రియురాలికి రూ.900 కోట్ల ఆస్తి రాసిచ్చిన ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోని



**రోమ్, జులై 10:** ఇటలీని సుదీర్ఘకాలం పాలించి తిరుగులేని నేతగా గుర్తింపు పొందిన మాజీ ప్రధానమంత్రి సిల్వియో బెర్లుస్కోని ఇటీవల కన్నుమూశారు. అయితే వేల కోట్లకు అధిపతి అయిన సిల్వియో ఆస్తి పంపకాలకు సంబంధించి వీలునామాను ఇటీవల మీడియా సమక్షంలో వారసులకు చదివి వినిపించారు. ఇందులో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. సిల్వియో తన 33 యేళ్ల ప్రేయసి కోసం ఏకంగా రూ.900 కోట్లను రాసిచ్చారు. 33 యేళ్ల మార్టా ఫాసినా అనే మహిళతో సిల్వియో బోర్లుస్కోని (86) ప్రేమాయణం నడిపారు. 2020 మార్చిలో వీరి బంధం మొదలైంది. ఇద్దరి మధ్య వయసులో దాదాపు 53 యేళ్ల వ్యత్యాసం ఉంది. ఫాసినాను సిల్వియో చట్ట ప్రకారం వివాహం చేసుకోనప్పటికీ, ఆమెను భార్యగా చెప్పేవారు. అందుకే తన వీలునామాలో ఆమె కోసం 100 మిలియన్ యూరోల అంటే దాదాపు రూ.905 కోట్ల ఆస్తిని రాసిచ్చారు. ఫాసినా కూడా రాజకీయ నాయకురాలే. ఇటలీ పార్లమెంట్ దిగువ ఛాంబర్‌లో 2018 నుంచి సభ్యురాలిగా కొనసాగుతున్నారు. సిల్వియో స్థాపించిన ఫోర్జా ఇటాలియా పార్టీలోనూ ఆమె సభ్యురాలిగా ఉన్నారు. మీడియా టైకూన్‌గా, వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా పేరొందిన సిల్వియో సామ్రాజ్యం విలువ దాదాపు 6 బిలియన్ యూరోలకు పైనే. అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.54వేల కోట్లకుపైమాటే. చట్టపరంగా ఈయనకు ఇద్దర్ని వివాహం చేసుకోగా, మరో ఇద్దరితో డేటింగ్ చేశారు. సిల్వియోకు మొత్తం ఐదురుగు సంతానం. ప్రస్తుతం ఆయన వ్యాపార సామ్రాజ్యాన్ని తన పెద్ద కుమార్తె మారినా, పెద్ద కుమారుడు పీర్ సిల్వియో చూసుకుంటున్నారు. వ్యాపారంలో ఎగ్జిక్యూటివ్ పదవుల్లో ఉన్న వీరికి, ఫిన్‌ఇన్వెస్ట్ ఫ్యామిలీ హోల్డింగ్‌లో 53శాతం వాటాలున్నాయి. సిల్వియో వీలునామాను ఇటీవల తన ఐదుగురు పిల్లలు, ఇతర సాక్ష్యుల సమక్షంలో చదవి వినిపించారు. ఆస్తుల్లో చాలా వరకు పిల్లలకే పంచిన మాజీ ప్రధాని, 100 మిలియన్ యూరోలను తన సోదరుడు పాలోకు రాసిచ్చారు. తన ఫోర్జా ఇటాలియా పార్టీ తరపున మాజీ సెనెటర్‌గా వ్యవహరించిన తన ఆప్తుడు మార్సెలో డెలుత్రీకి మరో 30 యూరోలు రాసిచ్చారు. కొన్నేళ్లుగా లుకేమియాతో బాధపడుతున్న 86యేళ్ల సిల్వియో జూన్ 12న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇటలీకి మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, దేశాన్ని అత్యధిక కాలం పాలించిన నేతగా గుర్తింపు పొందారు. స్థానికంగా తిరుగులేని మీడియా అధినేతగా ఎదిగిన ఆయన, ప్రస్తుతం దేశంలో మూడోసంపన్న వ్యక్తిగా ఉన్నారు. ఆయన జీవితం అనేక వివాదాస్పద అంశాలతో ముడిపడి ఉంది. విలాసాలతో పాటు అనేక లైంగిక ఆరోపణలు, అవినీతి కేసులు ఎదుర్కొన్నారు.

# అసెంబ్లీకి కత్తితో వచ్చిన మహిళ..

## కర్ణాటకలో కలకలం



**బెంగళూరు, జులై 10:** కర్ణాటక అసెంబ్లీలో ఇటీవల ఓ సామాన్య వ్యక్తి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న ఘటన మరువకముందే మరో ఘటన చోటు చేసుకుంది. విధాన సౌధలోని ఓ మహిళ కత్తితో ప్రవేశించేందుకు ప్రయత్నించింది. భద్రతా సిబ్బంది ఆమెను గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విధాన సౌధ వద్ద ఇటీవల చోటు చేసుకున్న భద్రతా వైఫల్యాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం ఓ మహిళను తనిఖీ చేస్తుండగా, ఆమె వద్ద కత్తి లభించడం కలకలం రేపింది. తూర్పు ద్వారం గుండా ఆ మహిళ లోపలికి వస్తుండగా, అక్కడున్న సిబ్బంది ఆమెను తనిఖీ చేశారు. ఆమె బ్యాగ్‌ను స్కానింగ్ మెషిన్‌లోకి పంపగా అందులో ప్రమాదకర వస్తువులు ఉన్నట్లు సిగ్నల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే బ్యాగ్‌ను తనిఖీ చేయగా, కత్తి బయటపడింది. దీంతో పోలీసులు ఆ కత్తిని స్వాధీనం చేసుకుని సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. అయితే ఆమె ఎవరనే వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా ఆమె అసెంబ్లీ ప్రాంగణంలోనే ఉన్న ఓ విభాగంలో పని చేసే సిబ్బంది అని పేర్కొన్నాయి. ఘటన నేపథ్యంలో విధానసౌధ స్పీకర్ అసెంబ్లీ పరిసరాలను పరిశీలిస్తున్నారు. గతవారం బడ్జెట్ సమావేశాల సమయంలో ఓ వ్యక్తి దర్జాగా సభలో ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న విషయం విదితమే. జెడిఎస్‌కు చెందిన ఎమ్మెల్యే కరియమ్మ కూర్చోవాల్సిన స్థానంలో గుర్తుతెలియని వ్యక్తి కూర్చున్నట్లు అదే పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడంతో మార్షల్స్ అతడిని బయటకు తీసుకెళ్లారు. సదరు వ్యక్తిని 70యేళ్ల తిప్పే రుద్రప్పగా గుర్తించారు. విజిటర్స్ పాస్ సంపాదించిన రుద్రప్ప, తాను ఎమ్మెల్యేనని చెప్పి లోపలకు ప్రవేశించాడని పోలీసులు తెలిపారు. కొత్తగా ఎన్నికైన ఎమ్యెల్యే అనుకుని మార్షల్స్ కూడా అడ్డుచెప్పకపోవడంతో సభలోకి సులువుగా ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్నాడని వివరించారు. రుద్రప్పపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్న కాంగ్రెస్

## గోద్రా ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా



**గోద్రా, జులై 10:** 'మొహబ్బత్ కి దుకాణ్' నినాదంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దానికి భిన్నంగా ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్నాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సోమవారం విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ ఆ పార్టీ ఇతర నాయకులు ద్వేషం చిమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పంచహాల్ జిల్లాలోని గోద్రా పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష పార్టీలపై దుమ్మెత్తిపోశారు. ఆయా పార్టీలన్నీ కుటుంబ పార్టీలయ్యాయని, అంతేతప్ప ప్రజల బాగోగులు, సంక్షేమం వాటికి పట్టవని జెపి నడ్డా అన్నారు. ప్రపంచ వేదికపై ప్రధాని మోడీ ప్రశంసలు అందుకుంటే కాంగ్రెస్ పరివారం దాన్ని జీర్ణించుకోలేకపోయింది. పైగా దేశ ప్రధానిని వ్యతిరేకిస్తుండడంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు దేశాన్ని కూడా వ్యతిరేకించడం మొదలుపెట్టారని ఆయన అన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన బ్రిటన్ పర్యటనలో చెప్పుకొచ్చారు. అయితే ఆయన ఒక విషయం మరిచిపోయినట్టున్నారు. 1975లో దేశంలో అత్యయిక పరిస్థితి అమలుచేసింది స్వయానా నాన్నమ్మ అని (అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ), ఆ కాలంలో దాదాపు లక్షా 50మందిని జైలుకు పంపిన విషయం మరిచిపోయిన రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యం గురించి చిలుక పలుకులు పలుకుతున్నారని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తీవ్రంగా విమర్శించారు. అంతేకాకుండా కాంగ్రెస్ నాయకులు నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రధాని మోడీని రకరకాలుగా చులకనచేస్తూ అపకీర్తిపాలు చేస్తున్నారు. దేశంలోని 140 కోట్ల మంది పౌరులకు ప్రధాని సేవలందిస్తుంటూ కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. ఈర్ష్య పడుతున్నారు. ఒకవైపు మోడీపై ద్వేషం వెల్లగక్కుతూనే మరోవైపు మొహబ్బత్ కీ దుకాణ్ అంటూ ప్రేమానురాగాలు ఎలా కురిపిస్తారో తనకు ఆశ్చర్యం కలుగుతుందని జెపి నడ్డా అన్నారు. ఓవైపు ప్రధాని దేశానికి సేవ చేయడంలో తలమునకలవుతుంటే.. విపక్ష పార్టీలన్నీ తమ తమ కుటుంబాలను కాపాడుకోవడంతో ఎంతో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. రకరకాల పార్టీలన్నీ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, బిఆర్‌ఎస్, ఎన్‌సిపి, నేషనల్ కాన ఫరెన్స్, పిడిపి, చౌతాలా, బాదల్ పార్టీలన్నీ వారి స్వార్థం చూసుకుంటున్నాయే తప్ప ప్రజల గురించి పట్టించుకోవడం లేదని, ఆయా పార్టీలకు విరుద్ధంగా మోడీ దేశం కోసం అహరహరం శ్రమిస్తున్నారని జెపి నడ్డా అన్నారు.



# ఎఐ సరికొత్త ప్రయోగం

## వార్తలు చదువుతున్న కృత్రిమ యాంకర్!

**భువనేశ్వర్, జులై10:** కృత్రిమ మేధస్సు రోజురోజుకూ చాలా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో దాన్ని అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా ఒడిశాలో ఈ టెక్నాలజీని ఉపయోగించి వార్తలు చదివించే కృత్రిమ యాంకర్‌ను తయారుచేశారు. ఒడిశాలోని ఓటివి అనే వార్తా ఛానెల్ లిసా అనే కృత్రిమ మహిళా యాంకర్‌ను సిద్ధం చేశారు. ఈ మేరకు లిసా ఆవిష్కరణ కార్యక్రమం భువనేశ్వర్‌లో జరిగింది. టివి జర్నలిజంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎఐ న్యూస్ యాంకర్‌ను పరిచయం చేశామని ఎండి జిగి మంగత్ పండా తెలిపారు. రాష్ట్రంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ యాంకర్ చాలా రకాల భాషలు మాట్లాడగలదని, ప్రస్తుతం ఇంగ్లీష్, ఒడియాలో వార్తలు చదువుతోందని వార్తా సంస్థ ఎండి లితిషా మంగత్ పండా తెలిపారు. ఒడియాలో లిసాకు శిక్షణ ఇవ్వడం చాలా కష్టమైన పని. అయినప్పటికీ మేం సాధించాం. మనుషులు మాట్లాడేంత స్పష్టంగా ఉచ్చారణ లేకపోయినా గూగుల్ అసిస్టెంట్ కంటే మెరుగ్గానే ఉంటుంది. త్వరలోనే ఇతరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే విధంగా తయారుచేస్తాం అని ఆమె పేర్కొన్నారు. ఓటివి భువనేశ్వర్‌కు చెందిన వార్తా సంస్థ. ఇది 1997లో భువనేశ్వర్, కటక్ ప్రారంభమైంది. ఆ తర్వాత నెమ్మదిగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన పట్టణాలకు విస్తరించింది. దీనిని జిగి మంగత్ పండా ప్రారంభించారు. ఓటివి రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేట్ ఎలక్ట్రానిక్ మీడియా. ఇది 2006లో కేబుల్ నుంచి శాటిలైట్ ఛానెల్‌గా మారింది.

# చైనాలో పిల్లలస్కూల్‌లో కత్తిపోట్లు..ఆరుగురు మృతి

**చైనా, జులై 10:** చైనాలోని ఆగ్నేయ గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులు మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఈ దాడికి పాల్పడిన 25యేళ్ల వ్యక్తిని అరెస్టు చేశారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఓ టీచర్, ఇద్దరు పేరెంట్స్ ఉన్నట్లు స్థానిక ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడి సోమవారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 7.40 సమయంలో చోటు చేసుకొంది. దాడి జరిగిన 20 నిమిషాల్లోనే దాడులు కూడా అధికంగానే ఉంటున్నాయి. గతేడాది ఆగస్టులో కూడా జియాగ్సీ ప్రావిన్స్‌లోని ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. దీనిలో ముగ్గురు మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఇక ఏప్రిల్ 2021లో గువాగ్సీ ఝువాంగ్ అటానమస్ ప్రాంతంలో చోటు చేసుకున్న కత్తిపోట్ల ఘటనలో ఇద్దరు చనిపోగా, 16 మంది గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత నుంచి దాడుల సమయంలో విద్యార్థులు ఎలా తప్పించుకోవాలనే అంశంపై పాఠశాలల్లో




నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడి అని పోలీసులు వెల్లడించారు. చైనాలో ఇటువంటి దాడులు చాలా తక్కువగా చోటు చేసుకొంటాయి. కానీ ఇటీవల కాలంలో కత్తిపోటు ఘటనలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. వీటిల్లో పాఠశాలల వద్ద జరిగే శిక్షణ ఇవ్వడం కూడా మొదలుపెట్టారు. చైనా ప్రభుత్వం 2010 నుంచే పాఠశాలల వద్ద భద్రతను పెంచినా ఇటువంటి ఘటనలు చోటు చేసుకొంటున్నాయి. విద్యార్థులు, టీచ్ల భద్రతను పెంచాలని అదే యేడాది పబ్లిక్ సెక్యూరిటీ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది.

# మరోసారి భగ్గుమన్న అమెరికా-చైనా విభేదాలు



**న్యూఢిల్లీ, జులై 10:** అమెరికా-చైనా మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ సారి వీరి గొడవకు ఢిల్లీ కేంద్రంగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గంలో మానవహక్కుల విభాగం ఉన్నతాధికారి ఉజ్రా జియో, టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాతో భేటీ అయ్యారు. వీరి భేటీకి ఢిల్లీ వేదికైంది. దీంతో అమెరికా తీరుపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. టిబెట్ సంబంధిత అంశాల పేరిట అమెరికా తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలని చైనా హెచ్చరించింది. ఈ మేరకు భారత్‌లోని చైనా దౌత్యకార్యాలయ ప్రతినిధి వాంగ్ షియావ్‌జియాన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు.' షిజాంగ్ టిబెట్ చైనీస్ పేరు) మా దేశంలో అంతర్భాగమన్న దాని నిబద్ధతకు కట్టుబడి ఉండేందుకు అమెరికా గట్టి చర్యలు తీసుకోవాలి. షిజాంగ్ పేరిట చైనా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలి. దలలామా బృందం చేపట్టే చైనా వ్యతిరేక కార్యకలాపాలకు ఎటువంటి మద్దతు ఇవ్వకూడదు' అని పేర్కొన్నారు. షిజాంగ్ వ్యవహారాలు పూర్తిగా చైనా అంతర్గతమైనవి. వీటిల్లో బాహ్యశక్తుల జోక్యానికి ఎటువంటి అర్హత లేదు. టిబెట్ స్వాతంత్ర్యం కోరుకొనే శక్తులు, విదేశీ దౌత్యవేత్తల మధ్య ఎటువంటి సంబంధాలనైనా చైనా బలంగా వ్యతిరేకిస్తుంది' అని చైనా ప్రతినిధి తేల్చిచెప్పారు. అంతేకాకుండా అమెరికా ఉన్నతాధికారని ఉజ్రా జియాకు అక్కడి ప్రభుత్వం టిబెట్ వ్యవహారాల సమన్వయకర్త హోదా ఇవ్వడంకూడా పూర్తిగా నేరపూరితమని పేర్కొన్నారు. చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి, టిబెట్‌లో అభివృద్ధి, స్థిరత్వాన్ని తక్కువచేసి చూపడానికి తీసుకొన్న చర్యగా అభివర్ణించారు. టిబెట్ ప్రవాస ప్రభుత్వాన్ని పూర్తిగా వేర్పాటువాద రాజకీయ సంఘంగా చైనా ప్రతినిధి పేర్కొన్నారు. అదిచైనా చట్టాలకు వ్యతిరేకమన్నారు. దానికి ప్రపంచంలో ఏ దేశం గుర్తింపు లభించలేదని తెలిపారు. అమెరికా మానవహక్కుల విభాగం ఉన్నతధికారి ఉజ్రా జియా తన భారత పర్యటనలో భాగంగా న్యూఢిల్లీలోని దలైలామాతో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ప్రవాస టిబెట్ ప్రభుత్వం కోసం పనిచేసే సెంట్రల్ టిబెటియన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ఉజ్రా జియో జులై 8 నుంచి 14వతేదీవరకు భారత్, బంగ్లాదేశ్‌లో పర్యటించనున్నారు. ఈపర్యటనలో భాగంగా ఆమె భారత్‌లోని ఉన్నతాధికారులను కూడా కలవపనున్నారు. ఈ పర్యటనలో ఆమెవెంట అమెరికా విదేశాంగ సహాయమంత్రి డొనాల్డ్‌లూ ఉన్నారు.

# ఢిల్లీ ఆర్డినెన్స్: కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ, జులై10:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర తెచ్చిన ఆర్డినెన్స్‌ను కేజ్రీవాల్ సర్కార్ సుప్రీంకోర్టులో సవాల్ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా రాజకీయంగా తీవ్ర పోరాటం చేసిన ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చివరకు సుప్రీంకోర్టు తలుపుతట్టారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. దీనిపై వైఖరి ఏంటో తెలపాలని అందులో ప్రశ్నించింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంఈ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. ఢిల్లీలో ప్రభుత్వ అధికారులు బదలీలు, నియామకాల విషయంలో తమ అధికారాలను కేంద్ర ప్రభుత్వం లాగేసుకుందని, ఢిల్లీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఎన్నికైన ప్రభుత్వం నుంచి విచక్షణ అధికారాల విషయంలో కేజ్రీవాల్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మధ్య వివాదం సాగుతోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని ప్రభుత్వ అధికారుల మీద అధికారాల నియంత్రణ విషయంలో కేంద్ర ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో తమ వైఖరిని తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేశారు. దీనితోపాటు ఈ పిటిషన్‌ను సవరించి లెఫ్టినెంట్ గవర్నర్‌ను ప్రతివాదిగా చేర్చాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. ఈ ఢిల్లీ ఆర్డినెన్స్ అంశంలో తదుపరి విచారణను సుప్రీంకోర్టు జులై 17కు వాయిదా వేసింది. ఢిల్లీలోని ప్రభుత్వ అధికారులు, ఐఎఎస్‌ల ట్రాన్స్‌ఫర్లు, నియామకాలపై స్థానికంగా ఎన్నికైన ఆమ్ ఆద్మీపార్టీకే అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు గతంలో ఢిల్లీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా మే19వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. దీని ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కమిటీని నియమించింది. ఈ కమిటీలో తుదినిర్ణయం లెఫ్టినెంట్ గవర్నర్‌కు లోబడే ఉంటుందని ఆర్డినెన్ తెచ్చింది. అయితే అప్పటి నుంచి ఆ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తున్న కేజ్రీవాల్ సర్కార్ భారీ ఉద్యమం చేపట్టింది.

# మోడీ ఫ్రాన్స్ పర్యటనలో కీలక ఆయుధ కొనుగోళ్లు

## పర్యటనకు ముందే మంత్రి వర్గ విస్తరణకు అవకాశం



**న్యూఢిల్లీ, జులై10:** ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం జులై 14 సందర్భంగా ప్రత్యేక అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పారిస్ వెళుతున్నారు. ప్రధాన మోడీ పర్యటన నేపథ్యంలో భారత్, ఫ్రాన్స్ దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం మరింత విస్తరించనుంది. ఇప్పటికే ఫ్రాన్స్ నుంచి శత్రుభీకర రాఫెల్ యుద్ధ విమానాలను అందుకున్న భారత్, మోడీ పర్యటనను మరిన్ని ఆయుధ కొనుగోళ్లకు అవకాశంగా మలుచుకోనుంది. మోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా 26 రాఫెల్ యుద్ధ విమానాలు, 3 స్కార్పియన్ క్లాస్ జలాంతర్గాముల కొనుగోలుకు మేక్రాన్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ముందు భారత నేవీ పలు ప్రతిపాదనలు ఉంచింది. ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరితే 22 సింగిల్ సీటర్ రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలతో పాటు 4 ట్రైనర్ ఎయిర్ క్రాఫ్టులు కూడా భారత్‌కు అందచేస్తారు. హిందూ మహాసముద్రంలో అరేబియా సము ద్రంలో భద్రతా సవాళ్లు పెరిగిపోతున్న నేపథ్యంలో భారత నేవీ ఆయుధాల కొరతను ఎదుర్కొంటోంది. రాఫెల్ యుద్ధ విమానాలు, స్కార్పియన్ సబ్‌మెరైన్లు అత్యవసరంగా కావాలని నేవీ కోరుకుంటోంది. ఒకవేళ ఫ్రాన్స్ గనుక రాఫెల్ మెరైన్ ఎయిర్ క్రాఫ్టులను అందిస్తే, ఐఎన్‌ఎస్ విక్రమాదిత్య, ఐఎన్‌ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి కార్యకలాపాలు సాగించనున్నాయి. ఇదిలా ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ ఫ్రాన్స్ పర్యటనకు ముందు కేంద్ర మంతివర్గ విసర్గ ఉండవచ్చునని జోరుగా వార్తలు వస్తున్నాయి. జులై 14 నుంచి 16 మధ్య మోడీ ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. అంతకంటే ముందే బుధవారం మంత్రవర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే ప్రచారం సాగుతోంది. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యే లోపు మాత్రం విస్తరణ ఉండవచ్చునని భావిస్తున్నారు. ప్రధాని మొదటి టర్మ్ మూడుసార్లు తన మంత్రివర్గాన్ని విస్తరించారు. ప్రస్తుత రెండో టర్మ్ ఇప్పటికే రెండుసార్లు మార్పులు చేర్పులు చేయగా, ఇది మూడోసారి అవుతుంది. ఈసారి ఏకంగా 20 మంది కొత్తవారికి కేబినెట్లో చోటు దక్కవచ్చునని భావిస్తున్నారు. త్వరలో పలు రాష్ట్రాల్లో కీలక అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏ వర్గాల్లోను అసంతృప్తి లేకుండా ఈసారి కేబినెట్ విస్తరణ ఉంటుందని అంటున్నారు.

# 'శివసేన'పేరును మా తాతగారు సూచించారు

## శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే



**ముంబయి, జులై10:** మహా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే విదర్భ పర్యటనలో రెండో రోజు అత్యంత భావోద్వేగంతో మాట్లాడారు. శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్ థాకరే సూచించారని, ఆ పేరును ఎన్నికల కమిషన్ ఇతరులకు ఇవ్వకూడదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చునన్నారు. తాను ముఖ్యమంత్రి పదవిని పొందాలని ఎన్న డూ కోరుకోలేదని, అయితే శివసేన పార్టీకి ఆ పదవి లభించాలని కోరుకు న్నానని చెప్పారు. తన తండ్రి బాలాసాహెబ్ థాకరేకు తాను ఇచ్చిన హామీకి అనుగుణంగానే శివసేనకు ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుకున్నానని చెప్పారు. విదర్భలో పర్యటిస్తున్న థాకరే సోమవారం అమరావతి సభలో మాట్లాడారు. పార్టీలను చీల్చడం కొత్త విషయం కాదని, ఇప్పుడు మాత్రం ఏకంగా వాటిని దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. శివసేన పార్టీ పేరును ఏక్‌నాథ్ షిండే వర్గానికి కట్టబెడుతూ ఇసి తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్‌థాకరే సూచించారని, ఆ పేరును ఇతరులకు ఇచ్చే అధికారం ఇసి లేదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చన్నారు. శివసేన పేరు, ఎన్నికల గుర్తు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని వర్గానికి చెందుతాయని ఎన్నికల కమిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉద్ధవ్ థాకరే వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సుప్రీంకోర్టు దీనిని సోమవారం విచారణకు స్వీకరించింది. ఈ నెల 31న విచారణ జరుపుతామని తెలిపింది. శివసేన మాదిరిగానే ఎన్సీపి కూడా చీలిపోయిన సంగతి తెలిసిందే. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపిని ఆయన సమీప బంధువు అజిత్ పవార్ చీల్చి, తన వర్గంలోని ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి, శివసేన కూటమి ప్రభుత్వంలో చేరారు. శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందనే భయంతోనే అజిత్ పవార్ వర్గాన్ని ప్రభుత్వంలో చేర్చుకున్నారని కొందరు విమర్శిస్తున్నారు. దీనిపై ఉద్ధవ్ స్పందిస్తూ 2019లో శాసనసభ ఎన్నికల్లో గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని రెండున్నరేళ్ల చొప్పున బిజెపి, శివసేన పంచుకోవాలని నిర్ణయం జరిగిందని, ఈ మేరకు అమిత్ షా హామీ ఇచ్చారని చెప్పారు. ఎన్నికల అనంతరం బిజెపి ఈ హామీని నిలబెట్టుకుని ఉంటే, ఇప్పుడు ఇతర పార్టీల తివాచీలను మోయవలసిన అవసరం వచ్చేది కాదన్నారు. కొత్త తలనొప్పులను బిజెపి ఎలా నిభాయించగలదో చూస్తానన్నారు.

# ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరిరంగన్‌కు గుండెపోటు



**న్యూఢిల్లీ, జులై10:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ చైర్మన్ డా.కృష్ణస్వామి కస్తూరి రంగన్‌కు గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న 83యేళ్ల కస్తూర రంగన్‌కు గుండెపోటు రాగా మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. కస్తూరిరంగన్ గతంలో జెఎన్‌యు ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ చైర్మన్‌గా పనిచేశారు. 2003, 09 మధ్య రాజ్యసభ సభ్యుడిగాను ఉన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం రద్దయిన ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. మోడీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ము సాయిదా కమిటీకి కస్తూరి రంగన్ అధ్య క్షుడిగా ఉన్నారు. కస్తూర రంగన్‌కు గుండె పోటు రావ డంపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. త్వరగా కోలుకో వాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేశారు.

## రేపు విద్యాసంస్థల బంద్

**ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి**

**ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల దోపిడీని నియంత్రించాలి**

**బంద్‌కు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాలు**

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు (బుధవారం) రాష్ట్రంలోని విద్యా సంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలను అందించాలని. అలాగే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్‌ను అందించాలని 9 వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్టు విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌బీ, పీడీఎస్‌యూ, పీడీఎస్‌యు(విజృంభణ) విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింప చేయాలన్నారు. ఇందుకు కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేసి మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, ఫీజు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న రాష్ట్రంలోని విద్యా సంస్థలను బంద్ చేస్తున్నట్టు వారు తెలిపారు.

# గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పెరిగిన నిఘా

**● రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు**



**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుంచి ఉత్తరభారతవానికి గంజాయి, డ్రగ్స్ తరలించడానికి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి వెళ్లే జాతీయరహదారులను స్మగ్లర్లు ఉపయోగిస్తుండటంతో చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్‌అధికారులు నిఘాను పెంచుతున్నారు. సలాబాత్‌పూర్, సాలురా, కందకుర్తి చెక్‌పోస్టులలో నిర్లక్ష్యం కారణంగానే అక్రమ మాదక ద్రవ్యాల రవాణా సాగుతోందని నిరంతరం తెలంగాణ ప్రజల నుంచి ఎక్సైజ్‌శాఖ విమర్శలు ఎదుర్కొంటున్నది. నిజామాబాద్ జిల్లా సాలూర చెక్‌పోస్టు, కామారెడ్డి జిల్లా సలాబత్‌పూర్ చెక్ పోస్టు వద్ద గట్టి నిఘా పెంచి ఎపి నుంచి సరఫరా అవుతున్న మత్తుపదార్థాలను కట్టడి చేయడానికి ఎక్సైజ్‌శాఖ అక్కడ తనిఖీలు చేపడుతున్నది. తెలంగాణ ఎక్సైజ్ కమిషనర్ ముషారఫ్ అలీ ఫారూఖీ ఆదేశాలతో సోమవారం జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని సలాబత్‌పూర్ చెక్‌పోస్టువద్ద తనిఖీలు చేశారు. బిచుకుండా ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ నాయకత్వంలో ఆ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రతివాహనం నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దక్షిణాది నుంచి గంజాయి డ్రగ్స్ ఉత్తరభారతదేశానికి అదే విధంగా మహారాష్ట్ర నుంచి దేశీదారు అదే విధంగా కర్ణాటక నుంచి గుడుంబా వంటివి తరలించడానికి నిజామాబాద్ జిల్లా సాలూరా, కామారెడ్డి జిల్లా సలబాత్‌పూర్ ప్రధానరహదారులను, వీటి సరిహద్దు గ్రామాలలోని దొంకదారులను ఉపయోగించుకుంటున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లానుంచి మత్తుమందు రవాణా అవుతుండటంతో ఆయా జిల్లాల ప్రజలకు కూడా సులభంగా మత్తుమందు అందుబాటులోకి వస్తున్నది. దీనితో పలువురు యువత వీటికి బానిసలవుతున్నారు. బోధన్ పట్టణంలో 11 నెలల కాలంలో రూ. 15లక్షల గంజాయి స్వాధీనం చేసుకోగా అందులో రూ.ఐదులక్షల విలువగలవి సిగరెట్లుఉన్నాయి. మోర్తాడు మండల కేంద్రంలో ఈ సంవత్సరం ఏప్రిల్ చివరి వారంలో ఆర్మూర్ పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్ ప్రభాకర్ రావు నాయకత్వంలో నలుగురు గంజాయి సరఫరాదారులను అదుపులోకి తీసుకొని వారి నుంచి ఐదు వందల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ బస్టాండ్ లో గత అక్టోబర్ నెల చివరివారంలో 2.5 కిలోల గంజాయిని ఎసిపి ప్రభాకర్ రావు నాయకత్వంలోని పోలీసులు పట్టుకోవడంతో అప్పట్లో సంచలనం కలిగింది. జిల్లాలో హాషీష్ ఆయిల్ కూడా పోలీసులు ఈ సవంత్సరం స్వాధీనం చేసుకున్నారు. బాల్కొండ సమీపంలో గతంతో ఆగివున్న కారును ఒక లారీఢీకొట్టడంతో ఆ లారీలో పెద్దఎత్తున సరఫరా అవుతున్న మత్తుమందును పోలీసులు కనుగొన్నారు. ఈ ప్రమాదంలో మంటలు చెలరేగి కారులో ప్రయాణించే ఇద్దరు సజీవదహానం కూడా అయ్యారు

## ఢిల్లీ లిక్కర్ స్కాం..

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్ విచారణ వాయిదా

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత పిటిషన్‌పై సోమవారం సుప్రీం కోర్టులో జరగల్సిన విచారణ వాయిదా పడింది, లిక్కర్ స్కాం కేసులో ఈడీ తనకు ఇచ్చిన సమన్లను రద్దు చేయాలని కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. దీంతో పాటు తనపై ఈడీ అధి కారులు ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూడాలని కూడా ఆమె కోరడం విదితమే. కవిత పిటిషన్‌పై సోమవారం విచారణ జరగాల్సి వుంది. అయితే ఈ పిటిషన్‌ను విచారణ చేయాల్సిన కోర్టు నంబర్ 2, 8లో కార్యకలాపాలు జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్ అందుబాటులో లేని కారణంగా రద్ద య్యాయి. దీంతో కవిత పిటిషన్‌కూడా విచారణ జరగకుండానే వాయిదా పడింది. దీనిపై తదుపరి విచారణ తరువాత వెల్లడిస్తామని కోర్టు వర్గాలు తెలిపాయి.

# బిఆర్ఎస్‌కు కోకాపేటలో భూకేటాయింపుపై హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 10:** బిఆర్ఎస్‌కు భూ కేటాయింపుపై హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు చేసింది. కోకాపేటలో ఖరీదైన భూమిని భారత్ రాష్ట్ర సమితి కార్యాలయం కోసం కేటాయిచారని తెలిపింది. రూ.50 కోట్ల విలువైన భూమిని రూ.3.41కోట్లకే కేటాయించారని పేర్కొంది. ఐదు రోజుల్లోనే కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారని ఎఫ్‌జీజీ పేర్కొంది. భూకేటాయింపు డాక్యుమెంట్లనీ రహస్యంగా పెట్టారని వివరించింది. శిక్షణ,ఎక్సలెన్స్ కేంద్రం పేరిట బిఆర్ఎస్ భూమి పొందిందని అన్నారు. బిఆర్ఎస్‌కు బంజారాహిల్స్‌లో పార్టీ కార్యాయలం ఉన్నప్పటికీ మళ్లీ భూమి కేటాయించారని.. వెంటనే ఈ భూ కేటాయింపు జీవోను రద్దు చేయాలనిఇ న్యాయ స్థానాన్ని కోరింది. కోకాపేటలో నిర్మాణ పనులు జరపకుండా స్టే ఇవ్వాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టును కోరింది. ఇటీవలే కోకాపేటలో బిఆర్ఎస్ మానవ వనరుల కేంద్రానికి ఆ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కెసిఆర్ భూమి పూజ చేసిన విషయం తెలిసిందే. పార్టీ నాయకులకు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ పేరుతో భారత్ రాష్ట్ర సమితి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. పార్టీ నాయకులకు శిక్షణ, సంబంధిత కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా భవనాన్ని నిర్మించాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. ఇందుకోసం కోకాపేటలోని 239,240 సర్వే నంబర్లకు చెందిన 11 ఎకరాల భూమిని బిఆర్ఎస్‌కు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో కేటాయించారు. వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టాలన్న ఉద్దేశంతో వెంటనే భవన నిర్మాణం కోసం అనుమతులు తీసుకునే ప్రక్రియను చేపట్టారు. బిఆర్ఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం అన్ని రకాల అనుమతులు లభించినట్లు సమాచారం. పార్టీ నేతలు,శ్రేణులకు శిక్షణ ఇవ్వడం, వసతి సౌకర్యం,గ్రంధాలయాలు,సెమినార్ హాల్స్ ఉండేలా ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కానీ ఇప్పుడు తాజాగా బిఆర్ఎస్ భూ కేటాయింపును రద్దు చేయాలని హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు చేసింది.

## ఒయు ఇంజనీరింగ్ కళాశాలకు మరో పదేళ్లపాటు

## యుజిసి స్వయంప్రతిపత్తి హోదా

**హైదరాబాద్ (తార్నాక), జులై 10, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మరో మైలురాయిని అధిగమించింది. ఒకేసారి మరో పదేళ్ల పాటు యుజిసి స్వయంప్రతిపత్తి హోదాను సాధించింది. 1929లో స్థాపించిన ఈ కళాశాల గతంలో రెండు సార్లు ఆరేళ్ల చొప్పున ఆటనామస్ గుర్తింపు దక్కింది. తాజాగా 3వసారి పదేళ్లగుర్తింపు దక్కించుకుంది. ఈ మేరకు యూజీసీ ఉత్తర్వులను జారీ చేసింది. ఓ.యూకు న్యాక్ ఏప్లస్ గుర్తింపు ఉండటం, ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న అన్ని విభాగాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు సాధించడం లాంటి అంశాలను యూజీసీ పరిగణలోకి తీసుకుంది. దీంతో ఓ.యూ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించకుండానే పదేళ్లపాటు స్వయం ప్రతిపత్తి అమల్లో ఉంటుంది. ఇంత సుదీర్ఘ కాలం పాటు అటనామస్ హోదా కల్గిన క ళాశాలలు దేశంలోనే అతి స్వల్పమని ఓ.యూ అధ్యాపకులు పేర్కొన్నారు. తమ కళాశాలకు దక్కిన ఈ హోదాతో కోర్సులు, సలబస్ రూపకల్పన అంశాల్లో స్వేచ్ఛ ఉంటుందని, పరి శోధనా ప్రాజెక్టుల్లోను ప్రాధాన్యత ఉంటుందని ఓ.యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్ పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కళాశాలో మౌళిక వసతులు కల్పన కోసం ఇటీవలే పనులు ప్రారంభించడంలో పాటు ఆధునిక కోర్సు లు, అందుబాటులోకి తీసుకొచ్చామని వైస్‌చాన్సలర్ ప్రొ.రవీందర్‌యాదవ్ పేర్కొ న్నారు. రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ మాట్లాడుతూ పదేళ్లపాటు స్వయంప్రతిపత్తి హోదా దక్కటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## నేడు బిజెపి పదాధికారుల సమావేశం

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర పధాధికారుల సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యాలయంలో జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 1గంటలకు రాష్ట్ర కార్యాలయంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జాతీయ పధాధికారులు, కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్రపధాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్‌లు పాల్గొంటున్నారన్నారు. బిజెపి రాష్ట్రంలో చేపట్టబోయే కార్యక్రమాలు, బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుం దన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, పలు అంశాలపై చర్చించనున్నారన్నారు.

# 1,940 మంది డిగ్రీ గెస్ట్‌లెక్చరర్లను యథావిధిగా కొనసాగించాలి

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కాలేజీల్లో పని చేస్తున్న 1940 మంది గెస్ట్ లెక్చరర్లను యథావిధిగా కొనసాగించాలని వారికి 9నెలలకు కాకుండా 12నెలల కన్సలిడేట్ జీతం ఇవ్వాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై పలువురు గెస్ట్ లెక్చరర్లతో కలిసి మాట్లడారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దాదాపు 3లక్షల మంది నిరుపేద బడుగుల బలహీనవర్గాల పిల్లలు విద్యనభ్యసిస్తు న్నారన్నారు. వారిని సరైన మార్గంలో నిర్దేశింపజేసేది ఆకశాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లేనన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకంటే ముందు నుంచి డిగ్రీ కళాశా లల్లో పనిచేస్తున్న అతిధి అధ్యాపకులకు మొదట ఒకగంటలకు రూ.50చొప్పున ఒకనెలలో 72 గంటలకు 3600 చెల్లించేవారని, ఆతర్వాత దానికి గంటకు 100 చేశారన్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రిగా కడియం శ్రీహరి ఉన్నప్పుడు గంటకు 300చొప్పు చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. దీంతో 72గంటలకు నెలకు 21600 జీతం వచ్చేదన్నారు. అలాగే ఆనెలలో పండగ సెలవులు లాంటివి ఉంటే అధ్యాపకులకు జీతాలు ఇవ్వట్లేదన్నారు. విద్యార్థులకు అధ్యాపకులు 72గంటలకు మించి క్లాసులు చెప్పినా వారికి మాత్రం 72గంటలకే చెల్లిస్తున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో సంవత్సర కాలానికి కూడా వీరికి జీతాలను పొందని సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఇన్ని ఇబ్బందులు పడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికోసం పాటుపడుతున్న వీరికి ప్రభుత్వం ఎలాంటి ప్రధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. దాదాపు పదేళ్లుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న వీరిని కాదని కొత్తవారికి పెట్టుకుంటే ఊరుకునేది లేదని వారిని యథావిధిగా కొనసాగించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లపల్లి అంజి, రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, సందగోపాల్, తెలంగాణ ఢిగ్రీ లెక్చరర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జె.నాగేశ్వర్‌రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.జయరాములు, బి.వెంకటస్వామి, గెస్ట్ లెక్చరర్లు భార్గవిగౌడ్, మమత, శ్యామల, కరుణాకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




డిగ్రీ లెక్చరర్లతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

## సోషల్ మీడియాలో పైశాచికత్వం

**బతికి ఉన్న వ్యక్తి చనిపోయినట్లు పోస్టింగ్**

**కేసు నమోదు చేసిన పోలీసులు**



బాధితుడు గణేష్ (ఫైల్)

**హైదరాబాద్ (అల్వాల్), జులై 10, ప్రభాత వార్త:** ఆర్థికపరమైన లావాదేవీల్లో ఉన్న కక్షల నేపథ్యంలో బతికిఉన్న వ్యక్తి చనిపోయినట్లు సోషల్ మీడియాలో ప్రత్యక్షమైన పోస్టింగ్ కలకలానికి దారితీసింది. బాధితుని భార్య పోస్టింగ్ చూసి అనారోగ్యానికి గురై ఆసుపత్రిపాలైన ఘటన అల్వాల్‌లో జరిగింది. మచ్చ బొల్లారంలో నివసించే గణేష్ పాతబస్తీకి చెందిన దూరపు బంధువు అనిల్ నుంచి అప్పు తీసుకున్నాడు. ఇరువురి మధ్య ఇదే విషయమై తరుచూ గొడవలు జరుగు తున్నాయి. గణేష్‌పై కోపం పెంచుకున్న అనిల్ అదునుకోసం వేచి ఉన్నాడు. ఆదివారం అనిల్ స్నేహితులతో కలిసి శ్రీశైలం వెళ్లాడు. ఆదేరోజు సోషల్ మీడి యాలో గణేష్ చనిపోయినట్లు అనిల్ పోస్టింగ్ పెట్టాడు. విషయం గణేష్ భార్యకు తెలియడం.. అదే సమయంలో భర్త సెల్‌ఫోన్ స్విచ్‌ఆఫ్ కావడంతో ఒక్కసారిగా కుప్పకూలింది. గతంలో ఆమెకు గుండెపోటు కూడా వచ్చింది. కుటుంబసభ్యులు వైద్యపరీక్షలు నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించగా ఆరోగ్యం నిలకడగా ఉంది. శ్రీశైలం నుంచి తిరిగివచ్చిన గణేష్ పోస్టింగ్‌కు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పిఎం కిసాన్ కోసం రైతులకు ఇ-కెవైసి తిప్పలు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం త్వరలో కేంద్రం నిధులను జమ చేయనున్న నేపథ్యంలో ఈ కేవైసీ రైతులకు పెద్ద సమస్యగా తయారైంది. ప్రతీ ఏటా రైతులకు పెట్టుబడి సాయం కింద మూడు విడతలుగా విడతకు 2 వేల రూపాయల చొప్పున పిఎం కిసాన్ సమ్మాన్ నిధులను కేంద్రం విడుదల చేస్తోంది. అయితే కొందరు స్థానికంగా లేకపోవడంతో ఈకేవైసీ చేయించుకోలేదు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన రైతులను స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి వారిని కేవైసీ చేయించుకునేలా సహకరించాల్సి ఉంది. మారుమూల ప్రాంతాల్లో సాంకేతిక ఇబ్బందులుంటే ఈకేవైసీ యాప్‌తో పాటు, ఆధార్ లింక్‌తో లేదా మీ సేవా కేంద్రాల్లో బయోమెట్రిక్ ద్వారా చేసుకునే అవకాశం ఉంది. కానీ కొంత మంది రైతులకు ఇవి తెలియక ఈకేవైసీ చేయించుకోకపోవడంత వారికి పిఎం కిసాన్ నిధులు వచ్చే పరిస్థితులు లేకుండా పోయాయి.

## సిఎం కెసిఆర్‌పై కేంద్రం చర్యలు తీసుకోవాలి

**మాజీ ఎంపి రవీంద్రనాయక్**

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదిలోగా కెసిఆర్‌పై చర్యలు తీసుకోవా లన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభకు ఆహ్వానం లేదన్నారు. నరేంద్రమోడి సభ సందర్భంగా తనకు అవామనం జరిగిందన్న వాస్తవమన్నారు. నరేంద్రమోడి అవినీతి జరిగిందని చెపుతున్నామని, వెంటనే సుమోటోగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపిలోకి వచ్చింది కేవంలం కెసిఆర్‌ను ఓడించేందుకే అని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సాభిమానం, స్వయం పాలన కోసం తెలంగాణ పోరాటం చేశామన్నారు. కానీ ఇవి ఏమీ కెసిఆర్ ప్రభుత్వంలో లేవన్నారు. దేశ సంపాదన దోచుకుంటుంటే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందన్నారు. ప్రధానిమంత్రి ఆధారాలు లేకుంటే విమర్శలు చేయరన్నారు. వెంటనే సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు. నరేంద్రమోడి గిరిజన మహిళలను రాష్ట్రపతి చేశారని, కెసిఆర్ దళితులను సిఎం చేస్తానని మోసం చేశారన్నారు. సీతక్కను సిఎం చేస్తానన్న రేవంత్‌రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నానని అన్నారు. ఒకడైనమిక్ పిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అంటూ కొనియాడారు. బిసిలు ఎదుగుతున్న సమయంలో బండి సంజయ్‌ను అధ్యక్షపదవి నుంచి తప్పించడం అన్యాయం అన్నారు. సంజయ్‌ను తొలగిస్తే మరో బిసికి అధ్యక్ష పదవి ఇవ్వాల్సిందేనన్నారు.

# ఉపాధ్యాయ దంపతుల బదలీలు తక్షణమే చేపట్టాలి

**● స్పౌజ్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఆవేదన సభకు ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి మద్దతు**

**● బోనాలతో నిరసన తెలిపిన మహిళా ఉపాధ్యాయులు**




స్పౌజ్ ఫోరమ్ ఆవేదన సభకు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 10, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దంపతుల బదలీలు వెంటనే చేపట్టాలని వేరువేరు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దంపతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో స్పౌజ్ ఫోరమ్ ఆధ్వర్యంలో 13 జిల్లాల ఉపాధ్యాయ దంపతులు ఆవేదన సభ పేరుతో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఫోరం అధ్యక్షుడు వివేక్, సభ్యులు నరేష్ తదితరులు మాట్లాడుతూ భార్య ఒక జిల్లాలో భర్త ఒక జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఉండటం వల్ల కుటుంబాలు విడిపోయి, పిల్లలను చూసుకోలేక, వయోవృద్ధులైన తల్లితండ్రులను చూసుకోలేక నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ మా ఆవేదన గుర్తించి, తక్షణమే భార్యాభర్తలు ఇరువురూ ఒకే ప్రాంతంలో విధులు నిర్వహించేలా చర్యలు చేప ట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒకటి రెండు క్యాడర్లు మినహా మిగతా అన్ని విభాగాల్లోపూ స్పౌజ్ బదలీలు నిర్వహించటానికి 13 జిల్లాలో అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే బదలీలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు ప్రత్యేక బోనాలతో ర్యాలీగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

**మద్దతు తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు**

ఉపాధ్యాయ దంపతుల బదిలీలను తక్షణమే జరపండి అంటూ ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పౌజ్ ఆవేదన సభకు టీఎస్ యూటీఎఫ్ నుండి చావ రవి, టీపీటీఎఫ్ నుండి రవీందర్, తపస్ నుండి హనుమంతరావు, ఎస్టీయూ నుండి సదానంద్‌గౌడ్, ఆర్‌యుపిపిటీఎస్ నుండి జగదీష్, టిఎస్‌టియూ నుండి అబ్దుల్లా, పిఆర్‌టియు తెలంగాణ నుండి చెన్నయ్య పాల్గొని, ఆవేదన సభకు మద్దతు తెలిపారు. స్పౌజ్ ఫోరం ఆవేదన సభకు హాజరైన ఎమ్మెల్సీ ఎ.వి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ 13 జిల్లాల్లో మిగిలిపోయిన 1600 మంది ఉపాధ్యాయ దంపతులకు బదలీలు చేయటం జటిలమైన సమస్య కాదని స్పష్టం చేశారు.సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉపాధ్యాయులకు అండగా ఉంటానని, అవసరమైతే కౌన్సిల్‌లో నిలదీస్తానని హామీ ఇచ్చారు.

## ముగిసిన కామన్‌పిజి ఎంట్రన్స్ పరీక్షలు

**87.12 శాతం విద్యార్థులు హాజరు**

**19 నుంచి 22 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలకు అవకాశం**

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్న 7 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్-2023 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పరీక్షలకు 87.12 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7 యూనివర్సిటీల్లో 45 సబ్జెక్టుల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీజీఈటీ-2023ని ఎంట్రన్స్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించింది. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలోని పీజీలోని 45 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఎంట్రన్స్ పరీక్షలను జూన్ 30 నుంచి 10 వరకు కొనసాగాయి. రాష్ట్రంలో 69,377 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 60,443 మంది (87.12 శాతం) హాజరయ్యారు. పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా 45 సెంటర్లలో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీలను వెబ్ సైట్‌లో పొందుపరుస్తామని.. అభ్యంతరాలను ఈ నెల 19 నుంచి 22 వరకు నమోదు చేసుకోవాలని సూచించారు.

## 'కాళేశ్వరం' తెలంగాణ నెత్తిన గుదిబండ

**వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు జలజాతర కాదు, రాష్ట్రం నెత్తిన గుదిబండ అని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు సోమవారం ట్వీట్ చేశారు. ఊరుగొప్ప, పేరు దిబ్బ లెక్కుందన్నారు. దొరగారి డ్రీమ్డ్ ప్రాజెక్టు కాళేశ్వరం దుస్థితి. కష్టమొస్తే విలువ తెలుస్తదని చెప్పిన మాటలకు, కష్టకాలంలో ప్రాజెక్టు చూపే ప్రతిభకు పొంతన లేదన్నారు. ఎగువ నుంచి వరద నీరు పొటెత్తుతున్నా, ఎత్తిపోయాల్సిన బాహుబలి మోటాలర్లు దొర లెక్కన నిద్రపోతున్నాయ్యన్నారు. వారంలో 21 టిఎంసిలు తోడాల్సిన కెసిఆర్ కీర్తి కిరీటం 4 టిఎంసిలకు చతికిల పడిందన్నారు. రోజుకు 3టిఎంసిలు అని చెప్పిన ప్రాజెక్టు అసలు స్వరూపం అర టిఎంసి దాటలేదన్నారు. 17 మోటార్లకు పట్టుమని పది మోటార్లు కూడా నడుస్తలేవన్నారు. కాళేశ్వరానికి అన్ని తానై కట్టిన దొర అండ్ ఇంజనీరింగ్ పనితనం మూడు నాళ్లముచ్చటే అన్నారు. వర్షాలు లేకున్నా కోటి ఎకరాల మాగానికి సాగునీరు అని చెప్పి, నార్లు పోసేందుకు చుక్కనీరు అందకపోయే అన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో సంగం కరెంటు వాటి ఏ ప్రాజెక్టు నింపలేదన్నారు. నికరంగా ఎకరాకు రూ.6లక్షలు ఖర్చు పెట్టినా, కనీసం రైతుకు లక్ష ప్రయోజనం కూడా దక్కలేదన్నారు. ఒక్కతడికైనా సాగునీరు పారాలంటే ఎకరాకు అయ్యే ఖర్చు అక్షరాల రూ.46 వేలు అన్నారు. రైతు పండించే పంటకు వచ్చే లాభం కంటే దొర కాళేశ్వరంపై పెట్టే ఖర్చే తడిసిమోపెడు అన్నారు. రాష్ట్ర సంపదను కాళేశ్వరం చిల్లులు పెడుతుంటే దొర ఖజానాలో కాసులు గలగలమంటున్నాయన్నారు.

# బోనాల జాతరవేళ కత్తులు, వేటకొడవలి, డమ్మీ తుపాకుల అమ్మకాలు

**● టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన రాజస్థాన్‌కు చెందిన తండ్రీకొడుకులు**

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాజస్థాన్‌కు చెందిన తండ్రి కొడుకులైన ఇద్దరు వ్యాపారులు చిన్నపాటి చేనేత వస్త్రాల వ్యాపారం చేస్తూ నగరంలో వుండసాగారు. అయితే తమ వ్యాపారంలో పెద్దగా లాభాలు లేకపోవడంతో ఉన్నట్లుండి కత్తులు, వేట కొడవళ్లతో పాటు డబుల్ బోర్ తుపాకులను తలపించే డమ్మీ తుపాకులను తమ ఊరి నుంచి కొనుగోలు చేసి ఏకంగా బోనాల జాతర సమయంలో బోయిన్‌పల్లి ప్రాంతంలో అమ్మకాలకు పెట్టారు. అయితే దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మూడు పొడవాటి పదునైన కత్తులు, ఒక వేటకొడవలి, నాలుగు డమ్మీ తుపాకులను జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాల ను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జైపూర్‌కు చెందిన వినయ్ శర్మ కొలారియా (53), అ తని కుమారుడు ఆకాష్ కొలారియా (23)లు కొంతకాలం క్రితం హైదరాబాద్‌కు వలసవచ్చి చిన్నపాటి చేనేత వస్త్రాలను అమ్ముతూ పొట్టపోసుకుంటున్నారు. అయితే ఇం దులో ఆశించిన మేరకు లాభాలు రాకపోవడంతో ఇద్దరు దారితప్పారు. ఉన్నట్లుండి ఏమనుకున్నారో? ఏమో? పదునైన పొడవాటి కత్తులతో పాటు ఓ వేట కొడవ లి, అసలైన డబుల్ బోర్ తుపాకులను తలపించే విధంగా వున్న రెండు డమ్మీ తుపాకులను తమ సొంత ఊరు జైపూర్ నుంచి చేనేత వస్త్రాలతో పాటు ట్రాన్స్‌పోర్టులో తీసుకువచ్చి వాటిని బోనాల జాతరలో అమ్మకాలకు పెట్టారు. జంట నగరాలలో పండగల సీజన్‌లో కొన్నిచోట్ల వీటిని ఊరేగింపు సమయాలలో వాడడం తెలిసిందే. అ యితే అసలైన ఆ యుధాలకు బదులు బొమ్మ ఆయుధాల వరకే ఊరేగింపులో అనుమతి వుంది. దీనికి భిన్నంగా వినయ్ శర్మ, ఆకాష్ కొలారియాలు అసలైన కత్తులు, వేట కొడవలితో పాటు డమ్మీ తు పాకులను అమ్మేందుకు యత్నించారు. ఒక్కో కత్తిని డిమాండ్‌ను బట్టి ఆరు వేల రూపాయల నుంచి 15 వేల రూపాయల వరకు, డమ్మీ తుపాకులను మంచి ధరకు అమ్మేందుకు యత్నించారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలో ని పోలీసు బృందం ఆదివారం రాత్రి బోయిన్‌పల్లిలోని సౌజన్య కాలనిలో వీరుండే ఇంటిపై దాడిచేసింది. ఈ సందర్భంగా మూడు పదునైన కత్తులు, ఒక వేట కొడవలి, నాలుగు డమ్మీ తుపాకులను జప్తు చేశారు. పట్టుబడ్డ తండ్రి కొడుకులను తదుపరి విచారణ నిమిత్తం బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు.




కత్తులు, వేట కొడవలి, డమ్మీ తుపాకులతో టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన రాజస్థాన్ వ్యాపారులు.

# అంతర్జాతీయ స్థాయికి ఉన్నత విద్య ప్రమాణాలు, కోర్సులు

### తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణ దేశంలో ఉన్నత విద్యా రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని, ఇందుకోసం అవసరమైన సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్ర గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో(జీఈఆర్) అత్యధికంగా ఉందన్న ఆయన విద్యారంగంలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని వివరించారు. న్యూఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్(నీపా)లో జరిగిన సమావేశానికి ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ దండెబోయిన రవీందర్ యాదవ్‌తో కలిసి లింబాద్రి హాజరయ్యారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం ఒక హాఫ్ ఇయర్లీ, ఈ-న్యూస్ లెటర్ తీసుకురావాలని నిర్ణయించారు. దానికి సంబంధించిన విషయాలపై చర్చించిన వివిధ రాష్ట్రాల ఉన్నత విద్యా మండళ్ల ఛైర్మన్ల సమన్వయంతో సెప్టెంబర్‌లోనే ఈ-న్యూస్ లెటర్ తీసుకు రానున్నట్టు తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నత విద్యా మండళ్లలో నీపా మరియు విశ్వవిద్యాలయాల సమన్వయంతో సదస్సులు, వర్క్‌షాప్‌లు, నిర్వహించి దేశంలో ఉన్నత విద్య బలోపేతానికి కృషి చేయాలని తీర్మానించారు. అలానే ఉన్నత విద్య అంతర్జాతీయీకరణకు తీసుకోవాల్సిన తదుపరి చర్యలు, భవిష్యత్‌లో విద్యార్థుల ప్రయోజనం కోసం తీసుకురావల్సిన కోర్సులు, కరికులానికి సంబంధించిన అంశాలపై లోతుగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, నేషనల్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్(నీపా) న్యూఢిల్లీ ఉపకులపతి ప్రొఫెసర్ శశికల వంజరి నీపా ఉన్నత విద్యా విభాగాధిపతి ప్రొఫెసర్ సుధాంశు భూషణ్, ప్రొఫెసర్ ప్రదీప్ మిశ్రా, ప్రొఫెసర్ గరిమా మాలిక తదితరులు పాల్గొన్నారు.

# షార్‌లో తుది ఏర్పాట్లు, వివిధ పరీక్షలు

### చంద్రయాన్-3 ప్రయోగ ముహూర్తం దగ్గరవుతోంది

### అందరిచూపు ఎల్‌విఎం3-ఎం4 రాకెట్‌పైనే



రాకెట్ శీర్షభాగంలో భద్రంగా ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), జూలై 10 ప్రభాతవార్త:** జాబిల్లి రాక కోసం, వెన్నెల వెలుగుల కోసం పక్షం రోజులకోసారి ఆకాశం ఏ విధంగా ఎదురు చూస్తుందో, చంద్రయాన్-3 ప్రయోగం కోసం దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి ఈ నెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు. ఇప్పటికే 3900 కిలోల బరువైన చంద్రయాన్ భద్రంగా ఎల్‌విఎం3 రాకెట్‌లో గువ్వలా ఒదిగి ఉంది. ఈ శాటిలైట్‌ను ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ నిర్ణీత కక్ష్యలోకి చేర్చవలసి ఉంది. ప్రస్తుతం రాకెట్‌కు సంబంధించిన తుది పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక లాంచ్ రిహార్సల్స్ ముగించుకొని ఎల్‌ఎబి సమావేశంలో సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొనాల్సి ఉంది. మిషన్ సంసిద్ధత సమావేశం కూడా ముగిసిన తర్వాత రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. రాకెట్ ప్రయోగం కోసం దేశ ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా ఎదురు చూస్తున్నారు.

**ఇది అత్యాధునిక ఉపగ్రహం**

ప్రపంచంలోని అంతరిక్ష శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు గ్రహాల పరిశోధనలకోసం అద్భుతాలే సృష్టిస్తున్నారు. చంద్రయాన్-3 కూడా అలాంటిదే. చంద్రునిపై పరిశోధనలు శాస్త్రవేత్తలకు కొత్తకాదు. అయితే ప్రస్తుతం ప్రయోగిస్తున్న చంద్రయాన్-3లో కూడా విశ్వవ్యాప్తంగా అవసరమైన పరిశోధనల కోసం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించారు. ఈ పరిశోధనలతో చంద్రునిపై ఉన్న అద్భుత రహస్యాలను కనుక్కొని ప్రపంచ మేధావులు అటువైపు దృష్టి సారించి భారత్‌కు జేజేలు పలికే విధంగా తమ సామర్థ్య ఉంటుందని ఇస్రో పెద్దలుకూడా నమ్ముతున్నారు. గతంలో మంగళ్ యాన్ ప్రయోగం మొదటిసారి విజయవంతమైంది. చంద్రయాన్-1, చంద్రయాన్-2 కూడా పాక్షిక విజయాలు సాధించినప్పటికీ మన సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి తెలిసివచ్చింది. ఇప్పుడు చంద్రయాన్-3 ఆ దిశలో దిగ్విజయం సాధిస్తే త్వరలోనే సూర్యగ్రహంపై పరిశోధనల కోసం ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని పంపించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు.

# గవర్నర్ వద్ద ఎలాంటి బిల్లులు పెండింగ్‌లో లేవు

### తెలంగాణ రాజభవన్ వివరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 10:** పెండింగ్ బిల్లుల అంశంపై గత కొంతకాలంగా ప్రగతి భవన్,రాజ్‌భవన్ మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధిని అడ్డుకునే విధంగా గవర్నర్ బిల్లులను పెండింగ్‌లో పెడుతున్నారంటూ అధికార పార్టీ నేతలు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌పై గత కొన్ని రోజులుగా విమర్శలు చేస్తూ వస్తున్నారు. తాజాగా సోమవారంనాడు ఈ పెండింగ్ బిల్లుల అంశంపై రాజ్‌భవన్ వివరణ ఇచ్చింది. గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ వద్ద ఎలాంటి బిల్లులు పెండింగ్‌లో లేవని స్పష్టం చేసింది. గతంలో 3 బిల్లులను గవర్నర్ ఆమోదించారని వెల్లడించింది. మరో 2 బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారని పేర్కొంది. మిగిలిన బిల్లులపై వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపినట్లు పేర్కొంది. ఇటీవల ప్రధాని మోదీ వరంగల్ పర్యటన సందర్భంగా బిల్లుల పెండింగ్‌లో పెట్టిన గవర్నర్‌కు మోదీ ఓ మాట చెబితే బాగుండేదని కెటిఆర్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో రాజ్‌భవన్ పైవిధంగా స్పందించింది.

### ట్రాఫిక్‌లో చిక్కుకున్న గవర్నర్ తమిళిసై వాహనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 10:** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ వాహనం హైదరాబాద్ ట్రాఫిక్‌లో చిక్కుకుంది. సోమవారం సాయంత్రం గవర్నర్ తమిళిసై ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా సోమాజిగూడ వద్ద యూటర్న్ తీసుకునే క్రమంలో కాన్వాయ్ నిలిచిపోయింది. ఎర్రమంజిల్ నుంచి ఖైరతాబాద్ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఉండటంతో యూటర్న్ తీసుకునేందుకు గవర్నర్ వాహనం వేచి ఉండాల్సి వచ్చింది. ట్రాఫిక్ పోలీసుల సమన్వయ లోపం వల్ల ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. వెంటనే ఆమె భద్రతా సిబ్బంది కారు నుంచి దిగి యూటర్న్ తీసుకునేందుకు రహదారిపై వాహనాలను నిలిపివేశారు. కొద్దిసేపు వాహనాలు నిలిపివేసిన తర్వాత గవర్నర్ కాన్వాయ్ ముందుకు కదిలింది.

# ఐటిఆర్ ఫైలింగ్‌లో తప్పుడు వివరాలిస్తే కఠినచర్యలు

### పిబిఐ ట్విట్టర్ ద్వారా ఆదాయ పన్ను శాఖ హెచ్చరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 10:** ఐటీ రిటర్నులకు తుది గడువు సమీపిస్తున్న తరుణంలో ఆదాయ పన్ను శాఖ తాజా హెచ్చరిక జారీ చేసింది. ఆదాయపు పన్ను చట్టం-1961(చట్టం) కింద ఆదాయాన్ని తప్పుగా నివేదించడం, తప్పుడు తగ్గింపులను క్లెయిమ్ చేస్తే కఠినమైన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించింది. ఇందులో నేరం రుజువైతే ఏడాదికి 12శాతం వడ్డీ, పన్ను మీద 200 శాతం జరిమానా ఉంటుందని ప్రకటించింది. జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని పిఐబీ తెలంగాణ ట్విటర్ హ్యాండిల్ ఓ ట్వీట్ షేర్ చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐటిఆర్ దాఖలు ప్రక్రియ గడువు జూలై 31తో గడువు ముగియనుంది.

పన్ను చెల్లింపు దారులంగా ఐటిఆర్ ఫారంలో కచ్చితంగా సరైన వివరాలను పొందుపర్చాల్సి ఉంటుంది. ఐటిఆర్ ఫైల్ చేసే సమయంలో తప్పుడు వివరాలు సమర్పించినా, డిడక్షన్లు తప్పుగా చూపించినా, ఆదాయ పన్ను చట్టం 1961 ప్రకారం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలంగాణ,ఏపీ ఆదాయ పన్ను ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మిథాలి మధుస్మిత పన్ను చెల్లింపు దారులను హెచ్చరించారు. తప్పుడు వివరాలు ఇచ్చినట్లు రుజువైతే ఏడాదికి 12శాతం వడ్డీ,200 శాతం పెనాల్టీ చెల్లించాలని పేర్కొన్నారు. అంతేకాదు న్యాయపరమైన చర్యలు తీసుకుంటే జైలు శిక్ష పడే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. కాదా ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసేవారు పాత లేదా కొత్త విధానంలో ఒక దాన్ని ఎంపిక చేసుకుని ఐటిఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఇందుకు ఆధార్,ప్యాన్,ఫాం-16,బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఫారం 26 ఏఎస్, పెట్టుబడి ధ్రువపత్రాలు,రెంట్ అగ్రిమెంట్,సేల్ డీడ్,డివిడెండ్ వారెంట్స్ వంటి పత్రాలు అవసరం అవుతాయి.

# కెటిఆర్ కొడుకు హిమాన్షు ఔదార్యం

### గచ్చిబౌలి కేశవనగర్‌లో ప్రభుత్వపాఠశాలను రూ. కోటి ఖర్చుతో అత్యాధునికంగా మార్పు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 10:** ముఖ్యమంత్రి కెసిఆర్ మనవడు,మంత్రి కెటిఆర్ కుమారుడు హిమాన్షు పలు సేవా కార్యక్రమాల్లో ముందుంటారు. తాజాగా హిమాన్షు మరోసారి తన పెద్ద మనస్సు చాటుకున్నాడు.. తండ్రికి తగ్గ తనయుడిని నిరూపించుకున్నాడు. ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుని సుమారు కోటీ రూపాయలు వెచ్చించి కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాడు. హిమాన్షు జన్మదినమైన ఈ నెల 12న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ పాఠశాలను ప్రారంభించనున్నారు. హిమాన్షు ఖాజాగూడలోని ఓ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో చదివే సమయంలో ఆ పరిసర ప్రాంత గచ్చిబౌలి కేశవనగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించాడు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో హిమాన్షు పలుమార్లు మాట్లాడారు. ఈ క్రమంలో పేద విద్యార్థులు చదివే ఆ పాఠశాలను అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నాడు. దీంతో ఆ పాఠశాలను దత్తత తీసుకున్నాడు. అనంతరం పాఠశాల అభివృద్ధి కోసం సుమారు రూ.80 లక్షల నుంచి కోటీ రూపాయలకు వరకు ఖర్చు చేసి అత్యాధునికంగా తీర్చిదిద్దాడు. ఈ విషయాలను ఆ స్కూల్ హెడ్‌మాస్టర్ రాములు యాదవ్ వెల్లడించారు. హిమాన్షు సమకూర్చిన నిధులతో విద్యార్థులకు బెంచీలు. మరొగుదొడ్ల నిర్మాణం,డైనింగ్ గది, ఆట స్థలాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను హిమాన్షు ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. ఇదిలా ఉండగా, హిమాన్షు పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 12న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆ పాఠశాలను ప్రారంభించనున్నారు. ఈ విషయంపై నెటిజన్లు స్పందిస్తూ హిమాన్షును ప్రశంసిస్తున్నారు.

# హెచ్‌సిఎస్‌సి ఆధ్వర్యంలో 12న స్త్రీ ఉత్సవాలు

### ● కమాండ్ కంట్రోల్‌లో ప్రారంభించనున్న హోంమంత్రి

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** జంట నగరాలలో పౌరుల భద్రత కోసం ఏర్పాటైన హైదరా బాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి) మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించి 'స్త్రీ' పేరిట మరో వినూత్న వేడుకలను నిర్వహించనుంది. ఈ నెల 12వ తేదీన బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో నిర్వహించనున్న ఈ వేడుకలను హోం మంత్రి మహమూద్ అలీ లాంఛనం గా ప్రారంభించనున్నారు. కాగా స్త్రీ వేడుకలకు సంబంధించిన బుక్‌లెట్‌ను సిటీ కొత్వాల్ ఆనంద్ సోమవారం నాడు కమాండ్ కంట్రోల్‌లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పౌరుల భద్రతకు హెచ్‌సిఎస్‌సి అనేక కార్యక్రమా లను చేబట్టిందని, ఇందులో భాగంగా స్త్రీ పేరిట మహిళలు, చిన్నారుల రక్షణకు కొత్త కార్యక్రమం చేబడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తోపాటు చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, ఎఐజి ఆసుపత్రుల ఛైర్మన్ పద్మశ్రీ నాగేశ్వర్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు పాల్గొనున్నారని ఆయన తెలిపారు. కాగా బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో హెచ్‌సిఎస్‌సి సెక్రటరీ జనరల్ గొరెపాటి చైతన్య, సంయుక్త కార్యదర్శి గోటి గీత తదితరులు పాల్గొన్నారు.




స్త్రీ ఉత్సవాలకు సంబంధించిన బుక్‌లెట్‌ను విడుదల చేసిన సిటీ కొత్వాల్ ఆనంద్

# ఆర్టీసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

### టిఎస్‌ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలి : ఆర్టీసి జెఏసి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 10, ప్రభాతవార్త:** ఆర్టీసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ టిఎస్‌ఆర్‌టిసి జేఏసీ నేతలు సోమవారం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ ఇ.అశ్వత్థామరెడ్డి, కన్వీనర్ కె.హనుమంతు ముదిరాజ్‌లు మాట్లాడుతూ చట్టవ్యతిరేకంగా నిలిపివేసిన మెజారిటీ యూనియన్ ఎన్నికలు వెంటనే నిర్వహించి యూనియన్ కార్యకలాపాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రంలో మాదిరిగా టిఎస్‌ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి ఉద్యోగులు గత 10 సంవత్సరాలుగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆర్టీసి ఉద్యోగుల జీతాల నుంచి రికవరీ చేసిన ఉద్యోగులు పొదుపు సంస్థలైన సీసీఎస్ నుంచి రూ.1050కోట్లున్న, పిఎఫ్ నుంచి రూ.1235కోట్లు, ఎస్‌బిటి నుంచి రూ.500 కోట్లు, ఎస్‌ఆర్‌బిఎస్ నుంచి రూ.500 కోట్లు వెంటనే రిలీజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్ నరేందర్, ఎర్రస్వామి, అబ్రహం, సుద్దాల సురేశ్, యాదగిరి, పున్న హరికిషన్, రాజలింగం, గంట సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండో ఎఎన్‌ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలి: కూనంనేని

**హైదరాబాద్ (గోషామహాల్), జులై 10 ప్రభాతవార్త:** పదహారు సంవత్సరాల నుండి తెలంగాణలో ఎన్.హెచ్.ఎంలో పనిచేస్తున్న రెండో ఎఎన్‌ఎంల అందరిన్ని బేషరతుగా రెగ్యులర్ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో ఎ.ఎన్.ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎఐటియూసి ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్య, శాఖ కమిషన్ కార్యాలయం ఎదుట వివిధ జిల్లాల నుంచి ఎఎన్‌ఎంలు పెద్దఎత్తున తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు. ఎ.ఐ.టి.యూ.సి రాష్ట్ర నాయ కులు తోట రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ధర్నాలో కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ అసలు రెండో ఎఎన్‌ఎం అనే పదంలోనే వివక్షత ఉందన్నారు. సెకండ్ ఎఎన్‌ఎంలకు 41వేల వేతనంతో పాటు,10లక్షల హెల్త్ ఇన్స్యూరెన్స్,ఎవరైనా సెకండ్ ఏ.ఎం.ఎన్‌లు దురదృష్టవశాత్తు మరణిస్తే 10లక్షలు ఎక్స్‌గ్రేషియా పాటు కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామాంకాన్ని ఆరు నెలల్లోపు అందించాలని ఏఐటియూసి డిప్యూటి ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కూకట్‌పల్లిలో భారీస్థాయిలో గంజాయి స్వాధీనం

**హైదరాబాద్ (మూసాపేట), జులై 10, ప్రభాతవార్త:** ఏదో ఒక ప్రాంతంలో గంజాయి దొరికిందనే వార్తలు వింటున్నాం. దేశంలో ఎప్పటినుంచో గంజాయి వాడుతున్నా ఈ మధ్యే ఎక్కువగా సీజ్ అవుతోంది. అయినప్పటికీ అమ్మకాలు మాత్రం ఆగడంలేదు. పోలీసులు పట్టుకున్న మరుసటిరోజే ఎక్కడో ఒక చోట ట్రాన్స్‌పోర్ట్ జరుగుతోంది.

కాస్త ప్రయత్నిస్తే చాలు సామాన్యుడికి కూడా దొరుకుతుందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కాగా సోమవారం కూకట్‌పల్లి, మాధాపూర్ పరిధిలోని స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ విశ్వసనీయత సమాచారం మేరకు భారీ స్థాయిలో గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. కూకట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బాలానగర్ డిసిపి టి.శ్రీనివాసరావు, కూకట్‌పల్లి ఏసిపి చంద్రశేఖర్ కేసు విషయాలు తెలియజేశారు. గంజాయిని ఆంధ్రప్రదేశ్‌లో మారేడిమిల్లి అడవుల నుంచి తెలంగాణలోని జహీరాబాద్‌కు తరలించి అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు నిందితులు ప్రయత్నం చేయగా సమాచారం అందుకున్న స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ కూకట్‌పల్లి వై జంక్షన్‌లో పట్టుకోవడం జరిగింది.

పోలీసులు జరిపిన దాడిలో 115 ప్యాకెట్ల అనగా దాదాపు 230కేజీల బరువు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే 2 ఇన్నోవా కార్లు, 2 సెల్‌ఫోన్స్, 5గురు నిందితులను అరెస్టు చేశారు. గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో దాదాపు 50లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలియజేశారు.

# మారుతీ సుజుకి హాచ్‌బ్యాక్ విడుదల



**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** భారతదేశపు అగ్రగామిప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా దేశీయ విపణిలో విక్రయిస్తున్న ఎంట్రీ లెవల్ హ్యాచ్బ్యాక్ మారుతి సుజుకి ఇండియాలో ఓ స్పెషల్ డిషన్‌ను విడుదల చేసింది. నెక్సా బంజారా హిల్స్‌లో మొదటి కారు డెలివరీ చేసింది. తొలి కారును మారుతి సుజుకి రీజనల్ మేనజర్ అమిత్‌కుమార్ సింగ్‌తో కలసి సినిమా నటుడు డాక్టర్ ఎస్ సుర్యన్ విడుదల చేశారు. మారుతి సుజుక ఈ ఏడాది ప్రారంభంలో 79 లక్షల ప్రీమియం కలిగిన త్రీరో యువి7 మరియు 8 సీటర్ కాన్ఫిగరేషన్‌తో అందుబాటులోకి తీసుకొచ్చిందని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో సంస్థ తెలిపింది.నెక్సా డిజైన్ ఫిలాసఫీతో డిజైన్ చేశారు. విప్లవాత్మక ఇంటిలిజెంట్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ పవర్ట్రెయిస్‌తో 2.0ఎల్ ఇంజన్ కలిగి ఉంది. లీటరుకు 23.24 కిలోమీటర్ల మైలేజీనిస్తుంది. అలాగే అధునాత భద్రతకు 6 ఎస్ఆర్ఎస్ ఎయిర్ బ్యాగులు, 3 పాయింట్ ఇఎల్ఆర్ సీట్బెల్ట్‌లతో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఖాతాదారుల రక్షణ, భద్రత కోసం కొత్త ప్రమాణాలతో రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్‌చందర్, హెచ్‌డిఎఫ్‌సి ఆర్‌ఎం వరదరాజు, వరుణ్ నెక్సా డైరక్టర్ డికె రాజు, సిఎం వెంకట్, వరుణ్ నెక్సా బంజారాహిల్స్ బ్రాంచ్ హెడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ శాఖలో సీసియర్ అధికారుల బదలీలు

### డిటిసిపికి దేవందేర్‌రెడ్డి.. జిహెచ్‌ఎంసి సిసిపిగా రాజేంద్రప్రసాద్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా టౌన్‌ప్లానింగ్ అధికారులను బదిలీ చేస్తూ పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఉత్వర్వులు జారీచేశారు. జిహెచ్‌ఎంసిలో సిసిపిగా దేవేందర్‌రెడ్డిని డైరక్టర్ ఆఫ్ టౌన్‌ప్లానింగ్‌కు బదిలీ చేయగా, అదేవిధంగా టౌన్‌ప్లానింగ్ మెంబర్ బదిలీ చేశారు. డిటిపిసి విధులో నిర్వహిస్తున్న విద్యాసాగర్‌ను హెచ్‌ఎండిఎ ప్లానింగ్ డైరక్టర్‌గా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ బాలకృష్ణను హెచ్‌ఎంఆర్ఎల్ ప్లానింగ్ అధికారిగా బదిలీ చేశారు. హెచ్‌ఎండిఎ డైరక్టర్ 2లో విధులు నిర్వహిస్తున్న శివశరణప్పను ఎంఎయుడికి బదిలీ చేశారు. హౌజ్ నెంబరింగ్ డైరక్టర్‌గా ఉన్న కె.శ్రీనివాస్‌ను హెచ్‌ఎండిఎ ప్లాన్ 2కు బదిలీ చేశారు. హెచ్‌ఎంఆర్ఎల్‌లో విధులు నిర్వహిస్తున్న రాజేంద్రప్రసాద్ నాయక్‌ను జిహెచ్‌ఎంసి సిసిపిగా బదిలీచేశారు.

పదోన్నతిపై ఎం.భవాని రానిని వి అండ్ ఈ శాఖకు బదిలీ చేయగా, చంద్రికను విటిఎడిఎకు, ప్రదీప్‌కుమార్‌ను అదనపు సిసిసిగా, జిడబ్లుఎంసికి పదోన్నతిపై వెంకన్నను, అదేవిధంగా టౌన్‌ప్లానింగ్‌లో విధులు కె.గంగాధర్‌కు జిహెచ్‌ఎంసి అదనపు సిసిపిగా బదిలీ చేస్తూ అరవింద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# కసాయి తండ్రి కర్కశం

### కుటుంబకలహాలతో పిల్లల్ని చంపాడు

**మధిర, జులై 10, ప్రభాతవార్త:** చోర ప్రవృత్తికి అలవాటు పడిన వ్యక్తి భార్యపై ఉన్న కోపంతో తనలో ఉన్న కసాయి తనానికి కర్కశత్వాన్ని జోడించి కడుపున పుట్టిన బిడ్డలను నిర్ధాక్షిణ్యంగా కడతేర్చిన విషాద ఘటన సోమవారం ఖమ్మం జిల్లా మధిర మండలం రాయపట్నం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పార్శపు శివరామగోపాల్(30)కి ఇదే గ్రామానికి చెందిన ఆరోగ్య(25)తో 15 ఏళ్ళక్రితం వివాహం జరిగింది. వైవాహిక జీవితంలో భాగంగా కూలి పనులు చేసుకుని జీవనం సాగించే ఈ కుటుంబంలో ఆర్థిక సమస్యలతో భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవి. ఈక్రమంలో నిందితుడు చెడు వ్యసనాలకు బానిసగా మారడంతో పాటు చోర ప్రవృత్తికి అలవాటు పడ్డాడు. ఇటీవలి కృష్ణాజిల్లా ప్రాంతంలోని ఓ పట్టణానికి చెందిన లారీ యజమాని వద్ద క్లీనర్‌గా పనిచేస్తూ వారి వద్ద నుండి రూ.50వేలను చోరీచేసి తీసుకురావడం తో వారు పోలీసులకు ఫిర్యాదు చేయడం, ఆ తరువాత మధిర ప్రాంతంలో ద్విచక్రవాహనాలను చోరీ చేసినట్లుగా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకుని జామీనుపై వదిలిపెట్టినట్లు సమాచారం. ప్రస్తుతం నిందితుని వ్యసనాలు, మద్యం తాగి భార్యను కొట్టడం వంటి సంఘటనల నేపథ్యంలో భార్య ఆరోగ్య తన ఇరువురు పిల్లలైన రామకృష్ణ(8) ఆరాధ్య(6)లను తన వద్ద ఉంచుకుని పుట్టింటి వద్ద ఉంటూ కూలీపనులు చేసుకుని జీవిస్తున్నది. ఇరువురు పిల్లలు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రామకృష్ణ మూడోతరగతి, ఆరాధ్య 1వతరగతి చదువుతున్నారు. కాగా నిందితుడు సోమవారం మధ్యాహ్నం సమయంలో భార్య కూలిపనులకు వెళ్ళిన సమయంలో పాఠశాలకు వెళ్ళి ఇరువురు పిల్లలను తీసుకుని ఇంటికి వచ్చాడు. వారితో సరదాగా గడిపిన శివగోపాల్ సాయంత్రం సమయంలో వారిని గొంతునులిమి చంపి గోనె సంచిలో పెట్టి ఏమితెలియని వానిగా పరారయ్యాడు. కూలీ పనులకు పోయి ఇంటికి వచ్చిన భార్య ఆరోగ్య పిల్లలు కనిపించకపోవడం, ఇంటిలో గోనెసంచులు కనిపించడంతో అనుమానం వచ్చి చూసే సరికి ఇరువురు పిల్లలు విగతజీవులుగా కనిపించడంతో బోరుమని విలపించింది. ఈమె ఏడుపుతో అక్కడికి చేరుకున్న స్థానికులు నిందితుడు చేసిన కర్కశపుదుశ్చర్యపై ఆవేదనను వ్యక్తం చేశారు. అప్పటివరకు ఆడుకున్న పిల్లలు మృత్యువాత పడ్డారన్న విషయంతో గ్రామంలోని ఎస్సీకాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయాన్ని తెలుసుకున్న మధిరపట్టణ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్,ఎస్‌ఐ సతీష్‌కుమార్ సంఘటనా స్థలానికి వెళ్ళి వివరాలు తెలుసుకుని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ సిహెచ్‌సికి తరలించారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. కాగా సంఘటన వివరాలు తెలుసుకున్న వైరా ఎసిపి రహమాన్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేసారు.

# రసాభాసగా ముగిసిన తానా సభలు

### ఖరారు కాని ఎగ్జిక్యూటివ్ కమిటీ నియామకం

### సామరస్యపూర్వకంగా వ్యవహరించేందుకు ఇరువర్గాల సమ్మతి

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ (తానా) ద్వైవార్షిక సభలు ఈసారి రసాభాసగా ముగిసాయి. ఇరువర్గాలు ఘర్షణకు దిగడం, ఎన్నికల నిర్వహణ పూర్తి కాకుండానే సభలు ముగియడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు. సాధారణంగా గతంలో ఎగ్జికూటివ్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించిన వారు అధ్యక్షుడిగా కొనసాగుతారు. ఈమేరకు నిరంజన్ శృంగవరపు కొత్త అధ్యక్షుడిగా వ్యవహారిస్తారు. అయితే తానా చరిత్రలోనే మొట్టమొదటి సారిగా పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక జరగక పోవడం విశేషం. ఈనెల 7వ తేదీన ప్రారంభమైన తానా సభలు 9వ తేదీన (భారత కాలమాన ప్రకారం) ముగిసాయి. తానాలోని మూడు విభాగాల్లో ఖాళీగా ఉన్న స్థానాలను ఎన్నికలకు బదులు ఎంపిక విధానంలో భర్తీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇలాంటి విధానాన్ని అనుసరించడం తానాలో ఇదే మొదటిసారిగా పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న తానా ఎగ్జిక్యూటివ్ కమిటీ పదవీకాలం ఈ సభలతో ముగుస్తుంది. తానా ఫౌండేషన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌లో ఖాళీగా ఉన్న స్థానాలను కూడా సాధారణంగా సమావేశాలు పూర్తి అయ్యే సరికి నియమించాల్సి ఉంటుంది. అయితే అనుకోని అవాంతరాలు ఎదురుకావడంతో ఎంపిక ద్వారా ఈ స్థానాల భర్తీకి నిర్ణయించారు. 2021-23 కమిటీ అధ్యక్షుడు లావు అంజలా చౌదరి నుంచి కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరిస్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి తానా విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు సభలు ముగిసిన తరువాత బోర్డు సమావేశం జరుగుతుంది. సంక్షోభ పరిస్థితుల నుంచి పరిష్కారాన్ని రూపొందించడమే ప్రధాన అజెండాగా ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. తానాలో పోరాడుతున్న గ్రూపులు కూడా ఈ సమస్యను పరిష్కరించేందుకు సామరస్యపూర్వక పరిష్కారాన్ని అంగీకరించాయి. రెండు గ్రూపుల్లోని మెజారిటీ సభ్యులను ఎంపిక చేయడానికి కసరత్తు జరుగుతోంది. అధ్యక్షుడిగా ఎంపిక అయిన నిరంజన్. అతని కుటుంబ సభ్యులపై కొందరు పెప్పర్ స్ప్రే చేయడం వివాదానికి దారి తీసింది. సభలో భద్రత కల్పించాల్సిన భద్రతా సిబ్బంది సమర్థవంతంగా పనిచేయలేదన్న విమర్శలు వచ్చాయి. అంతకు ముందు భారత కాలమాన ప్రకారం జూనియర్ ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. రాష్ట్రంతో తెలుగుదేశం పూర్వవైభవాన్ని సంతరించుకోవాలంటే జూనియర్ ఎన్టీఆర్ రావాలని ఒక వర్గం చెప్పడమే కాకుండా చంద్రబాబునాయుడు వల్ల పార్టీ మనుగడ కోల్పోతుందని వ్యాఖ్యానించారు. దీనితో అక్కడే ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక వర్గం అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీనితో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. సభకు హాజరైన కొందరు రెండు వర్గాలను అదుపుచేయడానికి ప్రయాస పడాల్సి వచ్చింది. మొత్తం మీద ఈ సభలు ఈసారి రసాభాసగానే ముగిసాయి. ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ సమావేశాలకు భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ, సినీనటుడు నందమూరి బాలకృష్ణ, భారత్ బయోటెక్ ఎండి కృష్ణ యెల్లా, సినీ ప్రముఖులు దేవీశ్రీ ప్రసాద్, ఇళయరాజా, చిత్ర తదితరులు హాజరయ్యారు.

# డబుల్ ఇస్మార్ట్ గ్రాండ్ లాంచ్

ఉస్తాద్ రామ్, సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ క్రేజీ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను అలరించనుంది.. వారి కల్ట్ బ్లాక్‌బస్టర్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ కోసం వీరిద్దరూ మళ్లీ కలిశారు. ఈసారి డబుల్ మాస్, డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతోంది.. పూరి కనెక్ట్స్ పై పూరీజగన్నాథ్, చార్మి కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విషురెడ్డి సిఇఒగా వ్యవహరిస్తున్నారు. సోమవారం కోర్‌టీమ్, కొంతమంది ప్రత్యేక అతిథుల సమక్షంలో డబుల్ ఇస్మార్ట్ లాంచ్ వేడుక



గ్రాండ్‌గా జరిగింది.. చార్మి క్లాప్ ఇచ్చారు. హీరో రామ్ పోతినేనిపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి స్వయంగా పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించారు. ముహూర్తపు సన్నివేశంలో ఇస్మార్ట్ శంకర్ ఆలియాస్ డబుల్ ఇస్మార్ట్ అని రామ్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఈనెల 12 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది. తెలుగు తమిళ, కన్నడ, మలయాళ , హిందీ భాషల్లో 2024 మార్చి 8న మహాశివరాత్రికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'బ్రో' ఎంతో మందిని కదిలిస్తుంది

**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో పి.సముద్రఖని దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'బ్రో'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా సంగీత దర్శకుడు థమన్ మీడియాతో మాట్లాడారు.**

**రీమేక్ చిత్రాలకు సంగీతం అందివంచటం అనేది ఛాలెంజ్ కదా?**

ఎవరెస్ట్‌ని అధిరోహించటం లాంటిది.. నాకు పవన్‌కల్యాణ్‌గారితో మూడు సినిమాలూ రీమేక్‌లో వచ్చాయి. వకీల్ సాబ్ గానీ, బీమ్లానాయక్‌గానీ, బ్రో గానీ సంగీతం పరంగా నేనుచేయాల్సింది చేస్తున్నాను.. సాంగ్స్ సినిమాకు హెల్ప్ చేస్తాయి.. వకీల్‌సాబ్ లో మగువ, మగువ వంటి పాటను కూడ మాసీగా ఫైట్‌కి ఉయోగించాం.. బ్రో అనే సినిమా విడుదలయ్యాక, ఎంతోమందిని కదిలిస్తుంది.. హత్తుకునే సన్నివేశాలు ఎన్నో ఉన్నా యి.. స్క్రీన్‌ప్లే, డైలాగులు అద్భుతంగా ఉంటాయి.. త్రివిక్రమ్‌గారి రచన సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లింది.. ఇక పవన్‌కల్యాణ్‌గారు ఉన్నారంటే సహజంగానే సినిమా స్థాయి పెరుగు తుంది..

**మాతృక ప్రభావం మీ సంగీతంపై ఉందా?**

ఒరిజినల్ ఫిల్మ్‌లో పాటల్లేవు.. నేపథ్య సంగీతం మాత్రం బాగా చేశారు.. అక్కడ ఆ పాత్ర సముద్రఖనిగారు చేశారు కాబట్టే అది సరిపో తుంది.. కానీ ఇక్కడ పవన్‌కల్యాణ్ గారు కాబట్టి ఇంకా ఎక్కువ వర్క్‌చేయాల్సి ఉంటుంది. ఆయన తెర మీద కన్పిస్తే చాలు సంగీతం అడిగేస్తాం... అందుకే బ్రో శ్లోకం స్వరపరిచాం.. నేపథ్య సంగీతం పరంగా అయితే చాలా సంతోషంగా ఉన్నాను. ఉన్నతస్థాయిలో ఉంటుంది.



**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో పాట అంటే ఏమైనా ఛాలెంజింగ్‌గా అన్పించిందా?**

ఆ పాటను మాస్‌గా చేయలేం.. సామెతలు లాగానే చెప్పాలి.. ప్రత్యేక గీతాలు లాంటివి స్వరపరచలేం.. ఇది అలాంటి సినిమాకాదు.. కొననఇన పరిధులు ఉన్నాయి.. కాలం ఎంత ముఖ్యం అనే దానిపై ఒక ప్రమోషనల్ సాంగ్ చేస్తున్నాం. త్వరలో తేజ్ డ్యూయట్ సాంగ్ ఒకటి రానుంది.. అలాగే శ్లోకాలను అన్నింటినీ కలిపి ఒక పాటలా విడుదల చేయబోతున్నాం.. అంత కాకుండా క్లైమాక్స్‌లో ఒక మాంటేజ్ సాంగ్‌కి సన్నాహాలు చేస్తున్నాం. మొత్తం నాలుగు పాటలు ఉంటాయి. పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ అద్భుతంగా నటించారు. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి.

**పవన్‌కల్యాణ్‌కు మ్యూజిక్ చేయటం ప్లెజరా? ప్రజరా?**

ఒక అభిమానిగా ప్లెజర్.. అభిమానుల నుంచి ప్రెజర్ (నవ్వుతూ) ..అలాంటి ఒత్తిడి ఉన్నపుడే మన అనుభవం సహాయపడుతుంది.. సినిమాను బట్టి సంగీతం ఉంటుంది. భీమ్లానాయక్ సినిమాలో మాస్ పాటలకు ఆస్కారం ఉంది కాబట్టి..లాలా బీమ్లా.. వంటి పాటలు చేయగలిగాం.

**తమ్ముడు సినిమాలోని 'వయ్యారి భామ..' సాంగ్ వస్త్రధారణలో పవన్‌కల్యాణ్ కన్పిస్తున్నారు కదా.. ఆ సన్నివేశం గురించి చెప్పండి?**

మీరు సినిమాచూడండి.. ప్రతి సన్నివేశం నచ్చుతుంది.. పవన్‌కల్యాణ్ చాలాబాగా చేశ్వారు.. చాలా రోజుల తర్వాత నేను వేరే పవన్‌కల్యాణ్‌గారిని చూస్తున్నాను. ఈసినిమాలో వకీల్‌సాబ్, బీమ్లానాయక్ సినిమాలకు భిన్నంగా కొత్త పవన్‌కల్యాణ్‌గారిని చూస్తాం.

**మీ సంగీతం ఎలా ఉండబోతోంది?**

బీమ్లానాయక్ తరహాలో బ్రో సినిమాలో మాస్ పాటలు ఉండవు.. సినిమాకు ఎలాంటి పాటలు అవసరమో అలాంటి పాటలు స్వరపరుస్తాను. సంగీతమైనా, సాహిత్యమైనా సినిమాలోని సందర్భానికి తగట్టుగానే ఉంటాయి.. సముద్రఖని గారు, త్రివిక్రమ్‌గారు లాంటి దిగ్గజాలు ఉఆన్నరు. ఈ కథలో ఏం కావాలో ఎలాంటి పాట రావాలో వారికి తెలుసు. దానికి తగ్గట్టుగానే పాటలు ఉంటాయి. బ్రో సినిమాలో పాటల్లోనూ, నేపథ్య సంగీతంలోనూ కొత్తదనం కన్పిస్తుంది. దర్శక, నిర్మాతలతో పాటు ఇతర యూనిట్ ఇప్పటికే ఈచిత్రం చూసి నేపథ్య సంగీతానికి కంటతడిపెట్టుకున్నారు. మేమందరం సినిమా పట్ల సంగీతం పట్ల చాలా సంతోషంగా ఉన్నాం.

**సోషల్ మీడియా ట్రోల్స్‌ని పట్టించుకుంటారా?**

ట్రోల్స్ చూస్తూనే ఉంటాను.. అందులోమంచిని తీసుకుంటాను.. చెడుని పక్కన పెట్టేస్తాను. ప్రశంసలు తీసుకున్నపుడు , విమర్శలు కూడ తీసుకోగలగాలి.. నేను సంగీతం మీద ఎంత శ్రద్ధ పెడతానో, సంగీతం కోసం ఎంతో కష్టపడతానో మా దర్శక,నిర్మాతలకు తెలుసు. కొందరేదో కావాలని సోషల్‌మీడియాలో విమర్శలు చేస్తే, మనం వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

**'గుంటూరు కారం' సినిమా గురించి చెప్పండి?**

ఆరు నెలల నుంచి దానిమీద పనిచేస్తున్నాం.. బయట జరిగే అసత్య ప్రచారాలను పట్టించుకోకండి... ఏదైనా ఉంటే నిర్మాతలే అధికారికంగా ప్రకటిస్తారు.. కావాలని ఎవరూ ఫ్లాప్ సినిమాలు చేయరు.. కొన్నిసార్లు సినిమా ఆలస్యమవ్వటం అనేది సహజం.. దానిని భూతద్ధంలో పెట్టి చూస్తే పదేపదే దాని గురించి రాయాల్సిన అవసరం లేదు.

**ఒకేసారి ఇన్ని సినిమాలకు ఎలా చేయగలుగుతున్నారు?**

నేను ఈస్థాయికి రావటానికి 25 ఏళ్లు పట్టింది.. నేర్చుకుంటూ, ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇంత దూరం వచ్చాను.. ఒత్తిడిని తట్టుకుని పనిచేయటం నేర్చుకున్నాను.. 2013-14 సమయంలో ఒకే ఏడాది నేను పనిచేసిన పదికి పైగా సినిమాలు విడుదలయ్యాయి. ఎన్ని సినిమాలు చేతిలో ఉన్నా.. నా వల్ల ఎపుడూ ఆలస్యం అవ్వదు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా కష్టపడి సమయానికి సంగీతం పూర్తిచేస్తాను.

# అందుకే మళ్లీ రిలీజ్ : ఆర్.నారాయణమూర్తి



స్నేహచిత్ర పిక్చర్స్ బ్యానర్‌పై నేను తీసిన యూనివర్సిటీ సినిమా జూన్ 9న రిలీజ్ అయ్యిందని, అపుడు ఎండలు, వడగాల్పులు వలన సినిమా చూసేందుకు ప్రేక్షకులు బయటకు రాకవటం వల్ల నా సినిమా నలిగిపోయిందని ప్రముఖ నటుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. చూసిన కొద్దిమంది చాలా బాగా తీశావని, విద్యార్థుల ఎగ్జామ్స్ టైంలో పేపర్ లీకేజ్‌లు ఎందుకు జరుగుతున్నాయి.. ఎవరు జరుపుతున్నారు. అనే విషయాన్ని, ఉద్యోగుల ప్రశ్నపత్రాలను ఎందుకులీవకవుతున్నాయి? ఎవరు లీక్ చేస్తున్నారు. అనే విషయాన్ని చాలా బాగా చూపించావు దానివల్ల విద్యార్థులు , నిరుద్యోగులు ఎలాంటి కష్టాలకు గురవుతున్నారు అనే విషయాన్ని చాలా బాగా చూపించావని ప్రశంసించారని అన్నారు. మళ్లీ ఈచిత్రాన్ని వచ్చేనెల్లో విడుదల చేస్తున్నట్టు తెలిపారు. సహకరిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు ధన్యవాదాలు అని నారాయణమూర్తి పేర్కొన్నారు.



# బి రెడీ ఫర్ సెకండ్ సింగిల్ జామ్ జామ్ ..

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైన ర్ భోళాశంకర్.. సెకండ్ సింగిల్ జామ్ జామ్ జజ్జనక.. ఈనెల 11న విడుదల కానుంది. మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది.. రామబ్రహ్మ సుంకర నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. మొదటి సింగిల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. ఇపుడు మరో ట్రీట్ రెడీ అయ్యింది. సెకండ్ సింగిల్ జామ్ జామ్ .. ఈనెల 11న విడుదల కానుంది.. ఈ పాట ప్రోమోను సోమవారం సాయంత్రం విడుదల చేశారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. అనిల్ సుంకర ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిషోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భోళాశంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. చిరంజీవి, తమన్నా , కీర్తిసురేష్, సుశాంత్, రఘుబాబు, మురళీశర్మ, రవిశంకర్, వెన్నెల కిశోర్, తులసి, సురేఖావాణి, శ్రీముఖి, హైపర్ ఆది, వైవా హర్ష, ప్రదీప్, అనీ, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, వేణు టిల్లు, తాగుబోతు రమేష్ , రష్మీగౌతమ్, ఉత్తేజ్, వీర్, షావర్ ఆలీ, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు.




# 'బేబీ' ఫ్రెష్ అప్రోచ్ లవ్‌స్టోరీ



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కలిసి నటించిన చిత్రం బేబీ.. సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ సినిమా రూపొందుతోంది.. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీనుంచి విడుదలైన టీజర్, పాటలు ఇప్పటికే మంచి స్పందన రాబట్టుకున్నాయి.. ఈనెల 14న ఈచిత్రం విడుదల కాబోతోంది. ఈనేపథ్యంలో హీరో విరాజ్ అశ్విన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. ఈసినిమాలో నా పాత్ర పేరు విరాజ్.. తొలిసారి రియల్ నేమ్ క్యారెక్టర్ చేయటం సంతోషంగా ఉంది.. ఈసినిమాలో ఆనంద్, వైష్ణవి నా పాత్రలు చుట్టూ సహజంగా ఉంటాయి రియల్ వరల్డ్‌తో కనెక్ట్ అయినట్టు బిహేవ్ చేస్తుంటాయి.. నేను కాలేజ్ స్టూడెంట్ క్యారెక్టర్ చేస్తున్నాను. జీవితం గురించి ఏమీ తెలియని ఓ కుర్రాడు యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఈచిత్రం గురించి చెప్పాలంటే దర్శకుడు సాయి రాజేష్ ప్రతి విషయాన్ని జాగ్రత్తగా డీల్ చేశారు. ప్రతి క్యారెరకట్ర్‌కు ఒక బ్యాక్‌స్టోరీ చెప్పారు.. దాంతో నా క్యారెక్టర్ అలా ఎందుకు బిహేవ్ చేస్తుంది అనేది తెలిసిపోయి యాక్టింగ్ ఈజీ అయ్యింది. మాసినిమా ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. బేబీ సినిమాలో డైలాగులు ప్రత్యేకంగా ఉంటాయి. నా సినిమాల్లో ప్రాపర్‌గా థియేటర్ రిలీజ్‌కు వస్తున్న సినిమా ఇది.. ఇందులో ప్రతి క్యారెక్టర్‌కు యాక్టింగ్‌కు స్కోప్ ఉంటుంది.. నా క్యారెక్టర్‌కు కూడ యాక్టింగ్ స్కోప్ బాగుంది. ఈసినిమాలో ప్రేమను పెయిన్ ద్వారా చూపించాం.. అందుకే ఇదొక ఎమోషనల్ లవ్‌స్టోరీ అనుకుంటున్నారు. మంచి కాన్సెప్ట్ ఉన్న మూవీస్ సెలక్ట్ చేసుకుంటున్నాను.. ప్రస్తుతం మరీచిక అనే మూవీ చేస్తున్నాను. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టు ఉన్నాయి.



# రవితేజ,గోపీచంద్ మలినేని కొత్తచిత్రం






రవితేజ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని సక్సెస్‌ఫుల్ కాంబినేషన్.. వారి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ విజయాలను పూర్తిచేశారు. ఇపుడు బ్లాక్‌బస్టర్ కాంబో నాలుగోసారి చేతులు కలిపింది. ఈ ప్రాజెక్టును టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తోంది.. తాజాగా ఆర్‌టి4జిఎం సినిమా అధికారికంగా అనౌన్స్ చేశారు. గోపీచంద్‌మలినేని గత బ్లాక్‌బస్టర్ మూవీస్ క్రాక్, వీరసింహారెడ్డి లానే వాస్తవ సంఘటనల ఆధారంగా యూనిక్ అండ్ పవర్‌ఫుల్ కథను రాశారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో భయానక స్థితిలో ఉన్న ఒగ్రామం, కాలిపోతున్న ఇల్లు, డేంజర్ బోర్డు కన్పిస్తున్నాయి.. టెర్రిఫిక్‌గా ఉన్న ఈ పోస్టర్ క్యూరియాసిటీని పెంచుతోంది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించనున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నారు.

# విజయభాస్కర్ కమ్‌బ్యాక్ మూవీ 'జిలేబి'

ప్రముఖ దర్శకుడు కె.విజయభాస్కర్ చాలా విరామం తర్వాత చేస్తున్న చిత్రం జిలేబి.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. అంజు అశ్రాని ఈచిత్రా న్ని





సమర్పిస్తున్నారు.. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో శివాని రాజశేఖర్ హీరో యిన్‌గా నటిస్తోంది. నటకిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో కన్పించ నున్నారు. ఇప్పటికే విడు దలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. జిలేబి హిలేరియస్ థ్రిల్లింగ్ ఎంటర్ టైనర్ అని టీజర్ భరోసా ఇచ్చింది. తాజాగా మేకర్స్ ఈసినిమా రిలజ్ డేట్‌ను అనౌన్స్‌చేశారు.. ఈనెల 21న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రిలీజ్ డేట్ పోస్టర్‌లో శ్రీకమల్, శివాని దేన్నో చాటుగా చూడటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సాంగ్



నవీన్ పోలిశెట్టి, అనుష్కశెట్టి కాంబినేషన్‌లో రూపొందు తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యూనిట్ బిజీగా ఉంది.. తాజాగా ఈచిత్రం నుంచి లేడీ లక్ అంటూ సాగే వీడియో పాటను రిలీజ్ చేశారు. లేడీ లక్ అంటూ సాగే పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. కార్తిక్ ఆలపించారు.. థమన్ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది.. హీరో, హీరోయిన్ల లుక్ ఆకట్టుకునేలా ఉన్నాయి.. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, పాటల కు మంచి స్పందన వచ్చింది.. స్టార్ హీరో ధనుష్ పాడిన పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది, అన్విత రవళి శెట్టి పాత్రలో అనుష్కశెట్టి, స్టాండప్ కమెడియన్ సిద్ధు పోలిశెట్టి పాత్రలో నవీన్ పోలిశెట్టి నటిస్తున్నారు.

# 'బ్లడ్ అండ్ చాక్లెట్' గీతాలు



లెజండరీ డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్స్ ఎస్‌పిక్చర్స్ పతాకంపై రూపొందిన ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్ మాల్ వంటి చిత్రాలన్నీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అదే పంథాలో దర్శకుడు శంకర్ ప్రొడక్షన్‌లో మొదటసారి సస్పెన్స్ థ్రిల్లర్‌గా బ్లడ్ అండ్ చాక్లెట్ చిత్రాన్ని నిర్మించారు. షాపింగ్ మాల్, ఏకవీర వంటి సెన్సిబుల్ చిత్రాలను రూపొందించి, జాతీయ అవార్డు కూడ సొం తం చేసుకున్న వసంతబాలన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. అర్జున్ దాస్ హీరోగా, దుశా రా విజయన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈచిత్రం ఆడియోను దర్శకుడు శంకర్ చేతుల మీదుగా విడుదల చేశారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందించారు.. దర్శకుడు శంకర్ మాట్లాడుతూ, ఈసినిమా చూడగానే చాలా బాగా నచ్చిందన్నారు. మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంద న్నారు. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో జూలై 21న విడుదల కానుందని తెలిపారు. తెలుగులో ఎస్‌ఆర్‌డిఎస్ సంస్థ ఈచిత్రాన్ని విడుదల చేయనుంది.. వనితా విజయ్‌కుమార్, అర్జున్ చిదంబరం, సురేష్ చక్రవర్తి తదితరులు నటించారు.


# 'స్లమ్ డాగ్ హజ్బెండ్' ప్రీరిలీజ్ వేడుక

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'. చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. కంప్లీట్ కామికల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈచిత్రంలో బ్రహ్మాజీ, సప్తగిరి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా మూవీ రిలీజ్ డేట్‌ను జూలై 12 పోస్టర్‌ను హీరో సత్యదేవ్ విడుదల చేశారు. సత్యదేవ్ మాట్లాడుతూ, ఈచిత్రం కాన్సెప్ట్ ముందే




తెలుసని,జ్యోతిలక్ష్మి టైంలోనే విన్నానని అన్నారు. కానీ ఇంత ఎంటుర్‌టైనర్‌గా ఉంటుం దని అనుకోలేదన్నారు. ట్రైలర్ బాగుందన్నారు. ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటు న్నానని అన్నారు. నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడుతూ, మొదటి నుంచి ఈసినిమాకు ఇదే టైటిల్ అనుకున్నామని, ఈ టైటిల్ చూసి నేను స్క్రిప్టును విన్నానని అన్నారు. ఇది వినోదాత్మకంగా ఉంటుందన్నారు. కొత్త పాయింట్ ఆకట్టుకుంటుందన్నారు. సంజయ్ ఓ డాగ్ లవర్ అని, ఈసినిమా ఆయనకు రాసిపెట్టి ఉందన్నారు. కార్యక్రమంలో సంజయ్‌రావు, బ్రహ్మాజీ, దర్శకుడు శ్రీధర్, ప్రణవి మానుకొండ, కోప్రొడ్యూసర్ నిహార్ దేవెళ్ల, మైక్ టివి సిఇఒ చక్రధర్ మాట్లాడారు.

# ఏ మేకప్‌బ్రష్ వాడుతున్నారు?



మేకప్ వేసుకోవాలనుకునే వారు మొదట ఆలోచించేది ఎలాంటి బ్రష్‌లు ఎంచుకోవాలనే! అసలు ఎన్ని రకాలున్నాయో తెలుసుకుంటే.. ఎంతందంగా వేసుకోవచ్చో అర్థమైపోతుంది.

**ఫౌండేషన్ బ్రష్ :** ఫౌండేషన్ ముఖమంతా సమానంగా పరుచుకునేందుకు ఈ బ్రష్‌ని వాడతారు. దీని కుచ్చులు కాస్త మందంగా ఉంటాయి. వాడే ముందు గోరువెచ్చని నీటిలో ముంచి తువాలు లేదా టీష్యూతో తుడిచి తర్వాత మేకప్ ప్రారంభిస్తే ముద్దలు ముద్దులుగా అతుక్కోదు .

**కన్సీలర్ బ్రష్..** ఇది కాస్త భిన్నగా ఉండి ఒత్తైన కుచ్చులతో ఫ్లాట్‌గా ఉంటుంది. చివర కొనదేలినట్లుగా ఉండటంతో కళ్ల అడుగునా, మచ్చలు కనపడకుండా సులువుగా కన్సీలర్ వేసుకోవచ్చు.

**కాంపాక్ట్ బ్రష్ :** ఒత్తైన మెత్తని కుచ్చులతో గుండ్రంగా ఉంటుందీ బ్రష్, దీన్ని బ్రాంజర్ కోసమే కాదు,కాంపాక్ట్ వేసుకునేందుకూ వాడుకోవచ్చు. వేసుకున్నాక ఒకసారి దులిపేస్తే.. దానిపై పేరుకున్న దుమ్ము వదిలిపోతుంది. ఆపై సులువుగా రాసుకోవచ్చు.

**టాల్కం పౌడర్ బ్రష్:** ఇది లూజ్ పౌడర్ రాసుకునేందుకు ఉపయోగపడుతుంది. దీని బ్రిసిల్స్ వెడల్పుగా, విచ్చుకున్నట్లుగా ఉంటాయి. ఈ బ్రష్ వల్ల పౌడర్ సన్నని గీతలూ, చిన్నచిన్న లోపాలపై అదనంగా పేరుకోదు.

**ఐషాడో బ్రష్..** పొట్టిగా ఉండి మెత్తని కుచ్చులతో ఉన్న ఈ బ్రష్ కళ్లను మెరిసేలా చేస్తుంది. ఐ మేకప్ సమానంగా పరుచుకుంటుంది. ❑

# ఈ తరానికి సంప్రదాయం అందివ్వాలని..



'అమ్మ పెళ్లినాటిది', ఇది తమ్ముడు మొదటి జీతంతో కొన్నది' అలమరా తెరవాలే కానీ.. ప్రతిచీరతో మనకు ఏదొక జ్ఞాపకం ముడిపడి ఉంటుంది. భారతీయ సంప్రదాయానికీ ప్రతీక. అలాంటిదాన్ని 'అసౌకర్యం' పేరుతో ఈ తరం పక్కన పెట్టాడాన్ని తట్టుకోలేక పోయారామె. తన 'చీరస్మరణీయం' ద్వారా వాళ్ల మార్గంలోనే వెళ్లి దాని గొప్పదనాన్ని చాటుతున్నారు గొట్టాపు దుర్గప్రియ. ఆవిడ గూర్చి తెలుసుకుందాం..

ఒకప్పుడు ఇంటి పని, బరువులు మోయడం, పొలం పని.. దేన్నైనా చీరలోనే చేసేవారు. ఇప్పుడు పండగలప్పుడు కాసేపు కట్టుకోమన్నా 'అమ్మో.. మావల్ల కాదు' అనేవారే ఎక్కువ. చుడీదార్, లెహెంగాలు సంప్రదాయ దుస్తులేగా అంటారు. మన తెలుగు సంప్రదాయమే చీర కదా! 'కంఫర్ట్ లేదని చెప్పి పక్కన పడేస్తే దాన్ని ముందుకెవరు తీసుకెళతారు అనిపించింది. అందుకే 2020 అక్టోబరులో ఫేస్‌బుక్‌లో చీరస్మరణీయం ప్రారంభించా. మాది విజయవాడైనా పెరిగిందంతా చెన్నై. అక్కడ స్థిరపడి తెలుగు దూరమయ్యానన్న భావనతో నాన్న మమ్మల్ని పట్టుపట్టి తెలుగు చదివించారు. భాష, సంప్రదాయాలను మర్చిపోకూడదనే వారాయన, చెప్పులు వదిలేసినట్లు ఇతర భాషలనూ గుమ్మం బయటే వదిలి రావాలనే వారు. ఆయన ప్రభావంతోనే తెలుగు సాహిత్యంలో బిఏ చేశా. మావారు కెమికల్ ఇంజినీర్, ఆయన ఉద్యోగరీత్యా విదేశాలకు వెళ్లాం. మలేసియా తెలుగు సంఘంలో టీచర్‌గా చేశా. విదేశాల్లో ఉన్న తెలుగు వారికీ, ఇతరులకీ 16 ఏళ్లుగా తెలుగు బోధిస్తున్నా. నా విద్యార్థులు 3 వేలకు పైనే!

**ఆలోచన అలా...** విదేశాల్లో ఉన్నా.. ఏ కార్యక్రమమైనా నా ఎంపిక చీరే!

ఓసారి ఫేస్‌బుక్‌లో ఉత్తర భారతదేశానికి చెందిన చీర గ్రూపు చూశా. అందులో సంప్రదాయం కంటే గ్లామర్‌కే ప్రాధాన్యం. చీరను ప్రేమించే నాకు ఊపిరాడలేదక్కడ. వెంటనే బయటకు వచ్చేశా. కానీ నా మనసూరుకోలేదు. మనకో గ్రూపుంటే బాగుండునని కారులో వస్తూ 'చీరస్మరణీయం' ప్రారంభించా. నా ఆలోచన చెప్పినప్పుడు చీరకి గ్రూపేంటి అనడిగిందో అమ్మాయి. ఆడవాళ్లకి చీరంటే ఓ జ్ఞాపకం. అలమర తెరిస్తే చాలు.. 'తొలిసారి కట్టిన చీర, అమ్మ జ్ఞాపకం, ఫలానా వారు పెట్టారంటూ చెప్పుకొస్తారు. కొన్నాళ్లకు అది చిరిగి పోయినా ఫొటో దాన్ని గుర్తుకు తెస్తుందిగా అన్నా. అప్పుడామ్మాయే ఆలోచన భలేగుంది అంది. ఆనందంగా స్నేహితులందరినీ ఆహ్వానించా. తెలుగు పోస్టు, ఫొటోతోపాటు చీర ప్రత్యేకతను చెప్పమనేదాన్ని. ఒక్కక్కరుగా ఎందరో చేరారు. వీరిలో పెద్ద పెద్ద ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, రచయిత్రులు, గాయనులూ ఇలా ఎందరో, వెయ్యి మంది అయ్యాక సాయం కోసం గ్రూపులో యాక్టివ్‌గా ఉండే వారు, వనితలను అడ్మిన్లుగా చేర్చుకున్నా.

**అదో కుటుంబం...** వారానికి రెండు థీమ్‌లు ఇస్తాం. వేసవిలో పచ్చడి పెడుతూ ఫొటోకి తయారీని జోడించమన్నాం. నువ్వు ఆవకాయ, నీరావకాయ, మెంతి ఆవకాయ, మాగాయ అంటూ ఎన్నిరకాల పోస్ట్ చేశారో! ఓల్డెన్ శారీ –గోల్డెన్ శారీ పేరుతో ఒకే చీరని కొన్నేళ్ల క్రితం, ఇప్పుడు కట్టుకొని దిగిన ఫొటోల్ను పంచుకోమన్నాం. నేను మా బాబు బారసాల రోజుది 28 ఏళ్ల తర్వాత కట్టుకుని పెట్టా. ఒకావిడ 39 ఏళ్లనాటి చీర ఆవిడని పెళ్లికూతురిని చేసినప్పటిది. ఇలా ఒక్కొక్కరూ జ్ఞాపకాలను పంచుకున్నారు. కొందరు ఫొటోతో పాటు కవితలు రాస్తుంటారు. ఇంకొకరు తిరుపతి విశేషాలు చెబుతుంటారు. పుస్తకాలు మంచి కథనాలు.. 70–80 ఏళ్లనాటి చీరలు.. పలస, పుట్టపాక, బొబ్బిలి కాటన్, పొందూరు, బండారు లంక.. అంటూ నేత ప్రత్యేకతలెన్నో పంచుకుంటూ ఉంటారు. మా గ్రూపులో దాదాపు 3 వేల మందున్నారు. మూడేళ్లలో ఒక్కసారీ ఇబ్బంది ఎదురవలేదు. ఓసారి నా ఆరోగ్యం బాగోకపోతే గ్రూపువాళ్లు ఎక్కడెక్కడి నుంచో చూడటానికి వచ్చారు. అది చూసి మా ఇంట్లో ఆశ్చర్యపోయారు. అందుకే చీరస్మరణీయాన్ని కుటుంబమని చెబుతుంటా. చీరకట్టుకునే సందర్భాన్ని ఆసక్తిని కలగజేయడమే మా గ్రూపు ఉద్దేశం. అలాగైనా తర్వాతి తరాలు దీన్ని కొనసాగించేలా చేయొచ్చన్న కోరిక. కొన్ని రాష్ట్రాల్లో 10 వేల మంది చీరలో మారథాన్ చేశారు. బైకు ప్రయాణాలు, డ్యాన్స్ వ్యాయామం వంటి ప్రయోగాలూ జరుగుతున్నాయి. అలా మన దగ్గర చేయాలనుంది. ❑




# నెట్టింట వెతుకుతున్నారా?

ఇంట్లో వాళ్లకు చిన్న నలత చేసినా వైద్యులను సంప్రదించే ఆడాళ్లు.. వాళ్ల అనారోగ్యాల్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇప్పుడు లక్షణాలను గూగుల్‌లో వెతికి నిర్ణయాలు తీసుకుంటున్న వారు పెరిగారు. ఓ అధ్యయనం ప్రకారం ఇలా చేస్తున్న వారిలో మహిళలే ఎక్కువ. ఇది సరికాదంటున్నారు నిపుణులు.

◆ మానవ శరీరమే ప్రత్యేకం. ఏ ఒక్కరి అనారోగ్యమూ ఒకేలా ఉండదు. ఉదాహరణకు వాంతులు అవుతున్నాయనుకుందాం. అందరూ గర్భవతులే అవ్వాలనేమీ లేదు కదా! అన్నం అరగకపోవడం, కడుపులో ఇన్ఫెక్షన్. ఇలా చాలా కారణాలుంటాయి. కడుపులోది అంతా బయటకు పోతుంది కాబట్టి, నీరసమూ సాధారణమే. వాంతులు, కళ్లు తిరగడం, నీరసం అని వెదికి, ఆ ఫలితాల ఆధారంగా మందులు తీసుకుంటే పప్పులో కాలేసినట్లేగా !

◆ ఈ నెట్టింట ఆధారపడే తీరు కొన్నిసార్లు ఒత్తిడినీ పెంచుతోందట. కొలెస్ట్రాల్ ఎక్కువ ఉందని వెతికితే.. గుండె జబ్బు ప్రమాదం అని రావొచ్చు. కానీ అందరికీ అది వర్తిస్తుందనేం లేదు. ఇతర అంశాలనూ పరిగణించాలి. ఆ ఫలితం చూసి అనవసర కంగారు, ఇతర అనారోగ్యాల పాలయ్యే అవకాశం ఉంది. కాబట్టి, శరీరం సహకరించట్లేదు అన్నప్పుడు వైద్యులను సంప్రదించడమే దారి.

◆ తీసుకెళ్లే వాళ్లు లేకపోవడం, ఒంటరిగా వెళ్లడం అయిష్టమా? అప్పుడు ఇంటర్నెట్ సాయం తీసుకోండి. అదెలాగంటే..



ఇప్పుడు ఎన్నో వేదికలు ఆన్‌లైన్ వైద్య సదుపాయం కల్పిస్తున్నాయి. నామమాత్రపు ఫీజు తీసుకుంటారు. ఇంటికొచ్చి చికిత్స చేస్తున్నవారూ ఉన్నారు. అలా ఉపయోగించుకుంటే పర్లేదు. అంతేకానీ నెట్ ఫలితాలపై ఆధారపడి సొంత వైద్యం చేసుకుంటే శరీరానికీ, మనసుకీ రెంటికే దెబ్బే ! ❑

# కండరాల నొప్పులా ?

రోజులో గంటసేపైనా వ్యాయామాలు చేయాలని కొంతమందికి ఉంటుంది. అయతే రెండు మూడు రోజులకే కండరాలు, పాదాల నొప్పులు మొదలవుతాయి. దాంతో మూడు నాలుగు వారాల పాటు వర్కవుట్లకు దూరమవు తారు. గాయాల పాలవకుండా ఫిట్‌నెస్‌ను కాపాడు కోవడమెలా..



**స్మార్ట్‌గా..** వర్కవుట్లు చేసేటప్పుడు ధరించే దుస్తుల నుంచి పాదరక్షల ఎంపిక వరకు జాగ్రత్త వహించాలి. వ్యాయామం మొదలుపెడుతున్నామనే ఉత్సాహంతో రంగు నచ్చిందనో, డిజైన్ బాగుందనో నచ్చిన వాటిని కొనేయారాదు. ఎంత దూరం నడిచినా పాదాలకు అలసట తెలియని, కండరాలపై ఒత్తిడి కలిగించని మేలిరకం వాటిని ఎంచుకోవాలి. పాదాలకు చెమట పట్టినా దుర్వాసన ఇన్‌ఫెక్షన్లు రాకుండా చేసేవాటికి పెద్దపీట వేయాలి. ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకంగా స్పోర్ట్స్ వేర్ లభ్యమవుతున్నాయి. చెమటను పీలుస్తూ, శరీరానికి సౌకర్యవంతంగా అనిపించాలి. బిగుతుగా ఉంటే కండరాలపై ఒత్తిడి పెరుగుతుంది. దాంతో అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది.

**సరైనరీతిలో..** వ్యాయామాలను ఎంచుకొనేటప్పుడు శిక్షకుల సలహాలను పాటించాలి. శరీర బరువుతోపాటు, వయసునూ దృష్టిలో ఉంచుకొని ఎంచుకోవాలి. ఏయే వ్యాయామం ఎంతసేపు, ఎన్నిసార్లు ఎలా చేయాలో అవగాహన పొందాలి. కొత్తగా మొదలుపెట్టేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. లేదంటే కండరాలు, ఎముకలు గాయపడే అవకాశా లెక్కువ. దీంతోపాటు వ్యాయామాలు చేసేటప్పుడు, ఆ తర్వాత తీసుకోవా ల్సిన జాగ్రత్తలు తెలుసుండాలి. డీహైడ్రేట్ కాకుండా ద్రవ పదార్థాలు, పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి.

**రన్నింగ్‌లో..** వాకింగ్ లేదా రన్నింగ్ చేయానలు కున్నప్పుడు మొదటిరోజే ఎక్కువ దూరం ప్రయత్నించడం మంచిది కాదు. ఇది కండరాలు , ఎముకలను ఆయాలపాలు చేస్తుంది. వ్యాయామం మాట అటుంచి, వారాల తరబడ విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. తక్కువ దూరంతో మొదలుపెట్టి క్రమేపీ దూరం పెంచాలి. అలాగే రోజూ కిలోమీటర్ల కొద్దీ పరుగుపెట్టాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. వారంలోనాలుగైదు రోజులపాటు రన్నింగ్, మిగతా రెండు రోజులు వేరే రకమైన వ్యాయామాలు చేస్తే చాలని సూచిస్తు న్నారు. ఇందుకు నిపుణులు లేదా శిక్షకుల సలహాలను పాటిస్తే మంచిది. ❑

# మెంతికూర చికెన్



**కావాల్సినవి :**
బేబీ మెంతికూర కట్ట – ఒకటి, చికెన్–500 గ్రా, ఉల్లి పాయలు – రెండు, టమాటా–ఒకటి (గుజ్జుచేసుకోవాలి), అల్లంవెల్లుల్లిముద్ద – చెంచా, పెరుగు– పావుకప్పు, పసుపు– తగినంత, కారం– చెంచా, జీలకర్రపొడి – అరచెంచా, ధనియాలపొడి – అచెంచా, గరం మసాలా– అర చెంచా, లవంగాలు– మూడు, దాల్చిన చెక్క – చిన్నముక్క, జీడి పప్పులు – ఐదు (నానబెట్టి రుబ్బి పెట్టుకోవాలి), ఉప్పు, నూనె– తగినంత

**తయారీ చేయు విధానం :**
అడుగు మందంగా ఉన్న కడాయిలో నూనె పోసి వేడెక్కాక.. ఉల్లిపాయ ముక్కలని దోరగా వేయించి, స్టౌ కట్టేయాలి. చల్లారిన తర్వాత పెరుగుతో కలిపి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు మరో పాత్ర తీసుకుని చెంచా నూనె వేసుకుని మెంతికూరని పైపైన వేయించుకని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయలో నూనె వేసుకుని అందులో లవంగాలు, దాల్చిన చెక్కవేసి వేయించి.. అందులో ముందుగా రుబ్బి పెట్టుకున్న పెరుగు, ఉల్లి పాయ ముద్ద.. టమాటా గుజ్జు వేసుకోవాలి. అవి ఉడికిన తర్వాత కారం, పసుపు, జీలకర్ర పొడి, ఉప్పు, ధనియాలపొడి, అల్లంవెల్లుల్లి ముద్ద కూడా వేసుకోవాలి. రెండు నిమిషాల తర్వాత చికెన్ వేసి కూరని దాదాపుగా ఉడికిపోనివ్వాలి. చివరిగా జీడిపప్పు పేస్ట్, వేయించిన బేబీ మెంతికూర, గరంమసాలా వేసి కూరని మరో పది నిమిషాలపాటు ఉడికించుకుని దింపుకోవాలి. ❑

# ఈజీగా ట్విస్ట్ బన్ ..

**ట్రెడిషనల్, మోడ్రన్..** అవుట్‌ఫిట్ ఏదైనా బన్ హెయిర్‌స్టైల్‌తో లుక్ పూర్తి చేయడం ఈ కాలపు అమ్మాయిలకు కామనైపోయింది. ఈ క్రమంలోనే హై, లో, ట్విస్ట్, టాప్ నాట్, మెస్సీ.. తరహా బన్ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నిస్తున్నారు. నిజానికి ఇవి వేసుకోవడం కష్టమనుకుంటారు కొందరు. కానీ కొన్ని గ్యాడ్జెట్స్ వల్ల వీటిని క్షణాల్లోనే వేసేసుకొని అందంగా ముస్తాబైపోవచ్చంటున్నారు నిపుణులు. అలాంటిదే ఈ 'ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్'

**ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్...** పొడవాటి క్లిప్‌లా ఉండే దీనికి మధ్యలో చీలిక ఉంటుంది. ఇరువైపులా రెండు హుక్స్ ఉంటాయి. ఇప్పుడు బన్ హెయిర్‌స్టైల్ కోసం.. ముందు జుట్టును నీట్‌గా దువ్వి పోనీ వేసుకోవాలి. ఆపై ఆఖర్లో కాస్త హెయిర్ వదిలేసి రబ్బర్ బ్యాండ్ పెట్టేసుకోవాలి. ఇప్పుడు ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్ చీలికలో జుట్టు చివర్లను ఉంచి.. గుండ్రంగా పైపైపుగా చుట్టుకుంటూ రావాలి. ఆపై రౌండ్‌గా మలిచి రెండు హుక్స్‌ని ఒక దాంట్లో ఒకటి తొడిగేయాలి. ఇక చివరగా బన్ మొత్తాన్నీ సమానంగా పరచుకునేలా వెంట్రుకల్ని సర్దుకోవాలి. అంతే.. చూడ్డానికి ఎంతో అందంగా కనిపించే ఈ ట్విస్ట్ బన్



వేసుకోవడమూ సులభమే కదూ! ఇలాంటి ట్విస్ట్ బన్ హెయిర్ క్లిప్స్ ప్రస్తుతం మార్కెట్లో విభిన్న ఆకృతుల్లో, డిజైన్లలో లభ్యమవుతున్నాయి. ❑

## చెలి చిట్కా

గారెల పిండి పల్చనయితే వడలు నూనెలో వేయగానే చిటపటలాడతాయి కదా. అలాంటప్పుడు ఆ పిండిలో కాస్త నెయ్యి కలిపితే ఈ సమస్య ఉండదు.



# ఆహారశుద్ధి

భగవద్గీతలో శ్రీ కృష్ణపరమాత్ముడు 'యుక్తాహారం'ను గూర్చి చెబుతాడు యుక్తాహారం అంటే శాఖాహారమేనని కొందరు, కాదు మితాహారం అని కొందరు వ్యాఖ్యానిస్తారు. ఇతర కులస్థులు వండిన ఆహారాన్ని చద్ది అన్నాన్ని తినరాదన ఇమరి కొందరంటారు. మనకు తెలిసిన శ్రీరామకృష్ణ పరమహంస, వివేకానందుడు, రమణ మహర్షి ఇతర కులస్థులు వండిన ఆహారేన్ని, చద్ది ఆహార పదార్థాలను తిననట్లు వారి జీవిత చరిత్రలు తెలుపుతాయి. ధర్మ బద్ధంగా సంపాదించిన సొమ్ముతో చేయబడిన ఆహారం, శుభ్రంగా చేయబడిన ఆహారం స్వీకరింపదగినవంటూ గురునానక్ తన జీవితంలో ఆచరించి చూపారు. అయితే వారంతా అవతార పురుషులు, కారణ జన్ములు, దైవాంశ సంభూతులు, వారు ఏమి తిన్నా చెల్లు తుంది. మనం అలా చేయరాదు. మన కులస్థులు లేదా మనకంటే ఉన్నత కులానికి చెందిన వారు వండిన దాన్నే తినాలి, ఇప్పుడు చేసిన దాన్నే తినాలి, చద్దన్నాన్ని తినరాదు, అంటారు కొందరు.

మన శారీరక, మానసిక, ఆధ్యాత్మికాభివృద్ధి అంతా ఈ ఆహారంపైనే ఆధారపడిందనుకొంటారు. 'ఆహారం' అంటే నోటితో గ్రహించేదొక్కటేకాదు, కళ్ళతో గ్రహించేదీ, చెవులతో గ్రహించేదీ కూడా. ఆ ఆహారం మంచిదికాకపోతే మన మనస్సే కుళ్ళి పోయి భయంకర మానసిక రుత్మతలకు కారణమవుతుంది. ఆధ్యాత్మిక పతనానికి హేతువవుతుంది. నిమ్న కులాలవారి వంట, వారు శుభ్రంగా దాన్ని చేసి ఉంటే అది ఎలాంటి కీడు చేయదు. నీచ మనస్సు కలవారు చేసిన వంట చెప్పలేని హానిని కల్గిస్తుంది. రాత్రి చేసిన చద్దన్నం, సరైన జాగ్రత్తలు తీసుకొని నిల్వచేసింటే, చెప్పుకోదగ్గ శారీరక రోగాల్ని కల్గించదు. కానీ ఎప్పుడో ఏండ్ల క్రింద జరిగిన విషయాలను మనస్సులో భద్రంగా నిల్వచేసికొంటే అవి కుళ్ళి కంపుకొట్టి మనసును శరీరాన్ని, యావజ్జీవితాన్ని నాశనం చేస్తాయి. అందుకే ప్రస్తుతంలో జీవించు అని మహాత్ములంతా బోధిస్తారు. ఎక్కువ కాలం నిల్వచేసిన భౌతిక ఆహారం శారీరక ఆరోగ్యాన్ని చెడగొడుతుంది. ఎక్కువ కాలం నిల్వచేసిన మానసిక ఆహారం శరీరాన్ని మనస్సుని బుద్ధిని భ్రష్టుపట్టిస్తుంది.

**రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# పిల్లలకు వీటిని అలవాటు చేద్దాం !

**చిన్న పిల్లలన్నాక ముద్దు చేస్తాం.. మారాం చేస్తుంటే మరి మురిపెంగా చూస్తుంటాం.. ఏడిస్తే అక్కున చేర్చుకుంటాం. కానీ అన్ని సమయాల్లోనూ ఇది మంచిది కాదంటున్నారు నిపుణులు.**

ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగులైతే పిల్లలతో గడిపే సమయం తగ్గుతోంది. దీంతో వాళ్లు అడిగిందల్లా కొనివ్వడం జరుగుతోంది. ఈ క్రమంలోనే వారికి కొన్ని అలవాట్లు నేర్పిస్తే భవిష్యత్‌లో తల్లిదండ్రులు. స్నేహితులు, బంధువులతో ఎలా మెలగాలనేది వారికి అలవడుతుంది.

**అభ్యర్థన...** మీ పిల్లలకు బంధువులు స్నేహితుల నుంచి తమకు కావల్సిన వస్తువులేవైనా కావాల్సివస్తే వాటిని అభ్యర్థన పూర్వకంగా ప్లీజ్ అనే పదాన్ని వినియోగించి అడగాలని చెప్పాలి. ఈ పదాన్ని ఎప్పుడు. ఎక్కడ ఉపయోగించాలో దాని ప్రాముఖ్యతను వివరించాలి. అలా చెప్పడం వల్ల వారికి ఏ విధంగా మాట్లాడాలో తెలుస్తుంది.

**క్షమాపణ...** పిల్లలన్నాక తప్పులు చేయడం సహజం. అయితే అన్ని వేళలా ఇది శ్రేయస్కరం కాకపోవచ్చు. దీనిని



వారికి వివరిస్తూ తప్పు చేసినప్పుడు 'సారీ' చెప్పమనండి. ఇలా చేయడం వల్ల అవతలి వ్యక్తికి తమ పట్ల కలిగే భావనల్ని వివరించాలి. దానివల్ల జరిగే ప్రయోజనాన్ని చెప్పాలి. తప్పు చేశామనే అపరాధ భావన కలిగినప్పుడు క్షమాపణలు చెప్పడం నేర్చుకుంటారు.

**అనుమతి కోరడం..** ఒకరి వస్తువుని తీసుకునే ముందు వారి అనుమతి కోరమని చెప్పండి. ఇలా చెప్పడానికి మీరే వాళ్ల వస్తువులను అనుమతి అడిగి తీసుకుని ఉదాహరణగా చూపించండి. వారికి సులభంగా అర్థమవుతుంది.

**ధన్యవాదాలు..** స్నేహితులు, బంధువుల దగ్గర సాయం తీసుకుంటే వారికి 'థాంక్స్' చెప్పడం అలవాటు చేయండి. మీరు కూడా సాయం పొందినప్పుడు ధన్యవాదాలు తెలపడం మర్చిపోవద్దు.

**మధ్యలో మాట్లాడనివ్వద్దు..** కొంతమంది పిల్లలు పెద్దలు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మాట్లాడుతుంటారు. అలా చేయకూడదని చెప్పాలి. వారైదైనా చెప్పాలంటే పెద్దవాళ్ల సంభాషణ పూర్తయ్యేదాకా ఆగమని చెప్పండి. మరీ ముఖ్యమైన విషయమైతే ఇద్దరికీ సారీ చెప్పి, అప్పుడు తను చెప్పదలచుకున్నది వివరించాలని తెలపండి. ❑



## యాషెస్ 2023: ధోనీ రికార్డు బద్దలు కొట్టిన బెన్ స్టోక్స్!

**న్యూఢిల్లీ:** యాషెష్ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి విజయం సాధించింది. హెడింగ్లే వేదికగా జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో ఆస్ట్రేలియా ఆధిక్యం 2 ,1 తగ్గింది. ఇదే జోరు కొనసాగించి నాలుగో టెస్టులో కూడా గెలవాలని ఇంగ్లండ్ అనుకుంటోంది. మూడో టెస్టు విజయంతో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అరుదైన రికార్డు సాధించాడు. ఈ క్రమంలో టీమిండియా లెజెండ్ ఎంఎస్ ధోనీ రికార్డును బద్దలుకొట్టాడు. హెడింగ్లేటెస్టులో ఇంగ్లండ్ 251 పరుగుల టార్గెట్‌ను కేవలం 50 ఓవర్లలోనే ఛేజ్ చేసింది. దీంతో అత్యధిక సార్లు 250 స్కోర్లను ఛేజ్ చేసిన జట్టు కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్ రికార్డు సృష్టించాడు. స్టోక్స్ కెప్టెన్సీలో ఇలా 250 స్కోరును ఛేజ్ చేయడం ఇంగ్లండ్‌కు ఇది అయిదో సారి కావడం గమనార్హం. ఇంతకు ముందు ఈ రికార్డు ఎంఎస్‌ధోనీ పేరిట ఉండేది. ధోనీ హయాంలో భారత జట్టు నాలుగు సార్లు 250 పరుగుల టార్గెట్‌ను ఛేజ్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ అయిదు వికెట్లతో చెలరేగాడు. ఒకానొక సమయంలో ఇంగ్లండ్ ఈ మ్యాచ్ గెలవడం అసాధ్యంగా కనిపించింది. అయితే యువ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అరుదైన ఇన్నింగ్స్ ఆడాడు. వన్డే తరహాలో బ్యాటింగ్ చేసిన అతను ఈ క్రమంలో అత్యంత తక్కువ బంతుల్లో 1000 టెస్టు పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. అతనితో పాటు క్రిస్‌వోక్స్ కూడా రాణించాడు. ఇక మార్క్‌వుడ్ కేవలం 8 బంతుల్లోనే 16 పరుగులతో అజేయంగా నిలిచాడు. బంతితో కూడా అతను చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు తీసుకున్న అతను రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. దీంతో అతనికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# కెకెఆర్ సంచలన నిర్ణయం



## ముగ్గురు భారత ఆటగాళ్లకు గుడ్‌బై!

**హైదరాబాద్:** ఐపిఎల్ 2024 సీజన్ నేపథ్యంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ 2023 సీజన్ వైఫల్యం నేపథ్యంలో జట్టు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండా ఇంటిదారిపట్టడంపై టీమ్ మేనేజ్‌మెంట్ ఆగ్రహంగా ఉంది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే నమోదు చేసిన కెకెఆర్ 12 పాయింట్లతో ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. రింకూసింగ్ సెన్సేషనల్ బ్యాటింగ్ మినహా కెకెఆర్ అభిమానులకు సంతోషాన్నిచ్చే అంశం ఒక్కటి కూడా లేదు. కెప్టెన్‌గా నితీశ్ పర్వాలేదనిపించినా స్టార్ ఆటగాళ్ల వైఫల్యం జట్టు ఓటములకు కారణమైంది. ముఖ్యంగా ఆండ్రీరస్సెల్, సునీల్ నరైన్, ఉమేశ్‌యాదవ్, లాకీ ఫెర్గూసన్, లిటన్‌దాస్ పెద్దగా ఆకట్టుకోలేక పోయారు. దాంతో కోల్‌కతా తరచూ టీమ్ కాంబినేషన్‌ను మార్చింది. యువ ఆటగాళ్లు నారాయణ్‌జగదీషన్, మన్‌దీప్ సింగ్‌లు కూడా దారుణంగా విఫలమయ్యారు. ఈ క్రమంలోనే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు ముగ్గురు భారత ఆటగాళ్లపై వేటు వేసేందుకు కెకెఆర్ సిద్ధమయింది. వెన్నుగాయంతో ఆటకు దూరమైన శ్రేయస్ అయ్యర్ ఇంకా కోలుకోకపోవడంతో అతన్ని వేలంలోకి వదిలేయాలని కెకెఆర్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతని స్థానంలో మరో భారత ప్లేయర్‌ను తీసుకోవాలనుకుంటోంది. ఐపిఎల్ 2024 సీజన్‌కు అయ్యర్ అందుబాటులో ఉంటే మాత్రమే అతన్ని కొనసాగించనుంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో మన్‌దీప్ సింగ్ దారుణంగా విఫలమయ్యాడు. 3 మ్యాచ్‌ల్లో 14 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో తుది జట్టు నుంచి మన్‌దీప్ సింగ్‌ను కెకెఆర్ తప్పించింది. ఈ యేడాది డిసెంబర్‌లో జరిగే ఐపిఎల్ 2024 మినీ వేలానికి ముందు అతన్ని కెకెఆర్ వదిలేసే అవకాశం ఉంది. నారాయణ్‌జగదీషన్ దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన జగదీషన్ ఐపిఎల్ 2023 సీజన్‌లో దారుణంగా విఫలమయ్యాడు. 6 మ్యాచ్‌ల్లో 89 పరుగులే మాత్రమే చేశాడు. అత్యధిక స్కోర్ 36 మాత్రమే. ఓపెనర్‌గా ఒక్క ఇన్నింగ్స్ కూడా సరిగ్గా ఆడని జగదీషన్‌ను వదులుకునేందుకు కెకెఆర్ సిద్ధమైంది. ఇప్పటికే వదిలేసుకునే ఆటగాళ్లతో కెకెఆర్ ఓ జాబితాను సిద్ధం చేసుకుంది.





## రోహిత్ ఒక్కడినే విమర్శించడం అన్యాయం: హర్బజన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో టీమిండియా ఓటమికి రోహిత్ శర్మ ఒక్కడినే బాధ్యుడిని చేస్తూ విమర్శలు గుప్పించడం సరికాదని మాజీ స్పిన్నర్ హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. క్రికెట్ అనేది టీమ్ గేమ్ అని, ఒక్కడి ప్రదర్శనతో ఫలితం రాదని తెలిపాడు. ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ కెప్టెన్సీ వైఫల్యంతోనే టీమిండియా ఓటమిపాలైందని భారత దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్‌తోపాటు ఇతర మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా స్పందించిన హర్భజన్‌సింగ్ వాటిని తప్పుబట్టాడు. మరో మూడు నెలల్లో వన్డే ప్రపంచకప్ ఉన్నందున బిసిసిఐ రోహిత్‌కు అన్నిరకాలుగా మద్దతుగా నిలవాల్సి న అవసరముందని హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. అప్పుడే కెప్టెన్‌గా అతను సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలడని హర్భజన్‌సింగ్ పేర్కొన్నాడు. భారత జట్టుతో పాటు ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ టీమ్‌లోని ప్రతి ఒక్కరూ రోహిత్ శర్మను ఎంతో గౌరవిస్తారని హర్భజన్‌సింగ్ గుర్తు చేశారు. రోహిత్ శర్మ కెప్టెన్సీపై వస్తున్న విమర్శలు చూస్తున్నా. క్రికెట్ అనేది ఒక జట్టు ఆట. ఒక్క ఆటగాడి ప్రదర్శనతో ఫలితాలు రావు. ఏ ఒక్క ఆటగాడో జట్టును ఉన్నతస్థాయిలో నిలబెట్టలేడు. డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా బాగా రాణించలేదు. ఆ ప్రదర్శన గురించి మాట్లాడి ముందుకు సాగాలి. అంతేకానీ ఒక్క రోహిత్‌నే విమర్శించడం అన్యాయం. రోహిత్ మళ్లీ రాణిస్తాడు. బిసిసిఐ తన కెప్టెన్లందరికి ఏ విధంగానైనా మద్దతుగా నిలిచిందో రోహిత్‌కు కూడా అదే విధంగా అండగా నిలవాలి అని హర్భజన్‌సింగ్ బిసిసిఐకి రిక్వెస్ట్ చేశాడు.

## ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్ రవీంద్ర జడేజా

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియాలోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్‌గా గుర్తింపు సాధించిన భారత క్రికెటర్ రవీంద్ర జడేజా. మైదానంలో చురుగ్గా ఫీల్డింగ్ చేయడమే కాకుండా ఆల్‌రౌండర్‌గాను జడేజాకు



పేరుంది. కష్టకాలంలో భారత జట్టును ఓటమి అంచుల నుంచి అతడు గట్టెక్కించిన సందర్భాలు క్రికెట్ అభిమానులకు సుపరిచితమే. జడేజా ఫీల్డింగ్‌కు సంబంధించిన కొన్ని అద్భుతమైన విజువల్స్‌తో ఐసిసి ఓ వీడియోను షేర్ చేసింది.



## లక్నో సూపర్‌జెయింట్స్ హెడ్‌కోచ్‌గా ఆసీస్ మాజీ ఓపెనర్..

**న్యూఢిల్లీ:** వచ్చే ఐపిఎల్ సీజన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంఛైజీ ఇప్పటి నుంచే సన్నాహకాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఆ జట్టు తమ హెడ్‌కోచ్‌ను మార్చాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హెచ్‌కోచ్‌గా ఉన్న ఆండీ ఫ్లవర్ కాంట్రాక్ట్ 2023 సీజన్‌తోనే ముగియడంతో ఆ జట్టు కొత్త కోచ్ అన్వేషణలో పడింది. ఈ పదవి కోసం ఎల్ఎస్‌జి మేనేజ్‌మెంట్ ఆసీస్ మాజీ హెడ్ కోచ్, ఆ జట్టు మాజీ ఓపెనర్ జస్టిన్ లాంగర్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై లాంగర్ కాని, ఎల్ఎస్‌జి యాజమాన్యం కాని ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, ఇరు వర్గాల మధ్య మంతనాలు జరుగుతున్నట్లు క్రికెట్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే వచ్చే సీజన్ నుంచి ఎల్ఎస్‌జి హెడ్‌కోచ్‌గా లాంగర్ వ్యవహరించే అవకాశం ఉంది. 52 ఏళ్ల జస్టిన్ లాంగర్ ఆసీస్‌ను 2021 టి20 వరల్డ్‌కప్ విజేతగా, బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చర్స్‌ను మూడుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టాడు. ఇదిలా ఉంటే కెఎల్ రాహుల్, కృనాల్‌పాండ్యాల నేతృత్వంలో, ఆండీ ఫ్లవర్ ఆధ్వర్యంలో ఎల్ఎస్‌జి గత రెండు సీజన్లలో ఓ మోస్తరు ప్రదర్శనలతో పర్వాలేదనిపించింది. ఈ రెండు సీజన్లలో ఆ జట్టు మూడో స్థానంలో నిలిచింది. వ్యాపార దిగ్గజం సంజీవ్ గోయెంకా కొనుగోలు చేసిన ఎల్ఎస్‌జి ఫ్రాంఛైజీకి టీమిండియా మాజీ ఓపెనర్‌గౌతమ్ గంభీర్ మెంటార్‌గా, మోర్నీ మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా, జాంటీరోడ్స్ ఫీల్డింగ్ కోచ్‌గా, విజయ్ దాహియా అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు.

## చైనా ఆటగాడికి చుక్కలు చూపించిన లక్ష్యసేన్




### కెనడా ఓపెన్ టైటిల్ సొంతం

**న్యూఢిల్లీ:** భారత బ్యాడ్మింటన్ సంచలనం, కామన్వెల్త్ క్రీడల ఛాంపియన్ లక్ష్యసేన్ మరోసారి అదరగొట్టాడు. కెనడా ఓపెన్ పురు =షుల సింగిల్స్ ఫైనల్‌లో ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ , చైనాకు చెందిన షై ఫెంగ్‌పై విజయం సాధించాడు. 21,18, 22,20 తేడాతో వరుస గేముల్లో ప్రత్యర్థిని చిత్తుచేసి టైటిల్ సాధించాడు. లక్ష్యసేన్‌కు ఇది రెండో బిడబ్ల్యుఎఫ్ సూపర్ 500 టైటిల్. ప్రపంచ 19వ ర్యాంకర్‌గా ఉన్న లక్ష్యసేన్ ప్రపంచ 10 వ ర్యాంకులో ఉన్న షై ఫెంగ్‌పై అసాధారణ ఆటతీరుతో కెనడా ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అతడిపై 4,2గా ఉన్న రికార్డును ఈ మ్యాచ్‌లో గెలిచి 5,2గా మార్చాడు. ఈ మ్యాచ్‌కు ముందు షై ఫెంగ్‌తో ఆరుసార్లు తలపడ్డ లక్ష్యసేన్ 4 సార్లు పై చేయి సాధించాడు. ఈ మ్యాచ్ విజయంతో ఆధిక్యాన్ని మరింత పెంచుకున్నాడు. 21 యేళ్ల లక్ష్యసేన్‌కు 2023లో ఇదే తొలి టైటిల్ కావడం గమనార్హం. జనవరి 2022లో ఇండియా ఓపెన్ గెలిచిన తర్వాత లక్ష్యసేన్ గెలిచిన రెండో బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ ఇదే కావడం విశేషం. తీవ్ర ఒత్తిడిలోనూ లక్ష్యసేన్ అద్భుతంగా రాణించాడు. ఫైనల్‌లో అసాధారణ ఆటతీరుతో సత్తా చాటాడు. ఈ టోర్నీ అసాంతం లక్ష్యసేన్ అద్భుత ఆట తీరును కనబర్చాడు. టోర్నీ ప్రారంభంలోనే నాలుగవ ర్యాంకర్ ఆటగాడు కున్లావుడ్ విటిడ్‌సర్న్‌ను ఓడించి తానేంటో నిరూపించుకున్నాడు. సెమీఫైనల్‌లో నాలుగో సీడ్ జపాన్‌కు చెందిన నిషిమొటోను చిత్తు చేశాడు. వరుస సెట్లలో 21,17, 21, 14తో ఓడించాడు. కేవలం 44 నిమిషాల్లోనే మట్టికరిపించాడు.

## మెటా థ్రెడ్స్ సరికొత్త రికార్డు!

**వాషింగ్టన్, జులై 10:** థ్రెడ్స్ యాప్ సరికొత్త సంచలనం సృష్టించింది. ఫేస్‌బుక్ పేరెంట్ కంపెనీ మెటా లాంచ్ చేసిన వారంరోజుల్లోపే ఈ యాప్ 100 మిలియన్ల యూజర్లు దాటినట్ల పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం మధ్యాహ్నానికి 100 మిలియన్ యూజర్లను దాటింది. ట్విట్టర్‌కు ప్రత్యామ్నాయంగా మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాగ్రామ్ యాప్‌కు లింక్ చేస్తూ థ్రెడ్స్ అనే యాప్‌ను యూజర్లకు అందించారు. యూరోపియన్ యూనియన్ మినహాయించి 100కిపైగా దేశాల యూజర్లు ఈ యాప్‌ను వినియోగించుకునే అవకాశం కల్పించారు. అలా ఈ యాప్ లాంచ్ అయ్యిందో లేదో తొలి రెండు గంటల్లోనే 20 లక్షల మంది ఖాతాలు తెరవగా, 4 గంటల్లో ఆ సంఖ్య 50 లక్షలకు చేరింది. రోజులు గడిచే కొద్దీ యూజర్ల సంఖ్య రాకెట్ వేగంతో దూసుకెళ్తుంది. యూజర్లు అంతకంతకూ



పెరగడానికి ముఖ్య కారణం ఇన్‌స్టాగ్రామ్‌కు థ్రెడ్స్‌ను జత చేయడమే. ఇన్‌స్టా నెలవారీ 2.35 బిలియన్లకు పైగా యాక్టీవ్ యూజర్లు ఉన్నారు. వారే థ్రెడ్స్ యాప్‌నూ ఉపయోగించేందుకు మక్కువ చూపుతున్నారు. థ్రెడ్స్ యాప్‌ను ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌కు ఇంటిగ్రేషన్ చేసి ఉంది. ఇక్కడే యూజర్లకు సమస్యలు తలెత్తుతున్నాయి. థ్రెడ్స్‌కు లాగిన్ అవ్వాలంటే ఇన్‌స్టా అకౌంట్‌ను డీయాక్టివేట్ చేయాల్సి వస్తుంది. దానికి పరిష్కారం చూపేందుకు ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మోస్సేరి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో వినియోగదారులు ప్లాట్‌ఫామ్‌లో వారి ప్రొఫైల్, పోస్ట్‌లను హైడ్ చేసి థ్రెడ్ అకౌంట్‌లను డీయాక్టివేట్ చేసుకోవచ్చు.




# ఈ వారం మార్కెట్లోకి నాలుగు ఐపిఒలు

**ముంబై, జులై 10:** ఈ వారం భారతీయ స్టాక్ మార్కెట్ చాలా బిజీగా ఉండనుంది. ఈ వారంలో నాలుగు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు రానుండగా, మరో ఐదు రోజుల్లో ఆరు కంపెనీల షేర్లు స్టాక్ ఎక్సేంజీలలో లిస్ట్ కానున్నాయి. ఈ వారం ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ మాత్రమే మెయిన్‌బోర్డ్ ఆఫర్‌గా రానుంది. ఈ ఐపిఒ జులై 12 ప్రారంభమై 14న ముగుస్తుంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు షేర్ ప్రైస్ బాండ్ రూ.23 నుంచి రూ.25గా ఉంది. సంస్థాగత కొనుగోలు దారుల కోసం దాని యాంకర్ బుకింగ్ జులై 11న ఒక రోజు పాటు తెరవనుంది. ఐపిఒలో 75శాతం క్యుఐబిలకు, 15 శాతం, 10 శాతం రిటైల్ పెట్టుబడిదారులకు రిజర్వ్ చేశారు. భవిష్యత్తు కోసం మూలధనాన్ని సమీకరించడానికి ఐపిఒ ప్రారంభించాలని నిర్ణయించిట్లు కంపెనీ తెలిపింది. మిగిలిన మూడు ఐపిఒలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎంఇలు) కంపెనీలకు చెందినవి. జులై 7న యాంకర్ బుక్ ద్వారా రూ.6 కోట్లకుపైగా సేకరించిన తర్వాత, పాలిమర్ ఆధారిత ప్రొఫైల్ తయారీదారు కాకా ఇండస్ట్రీస్ ఆఫర్ జులై 10న బిడ్డింగ్‌కు తెరవనుంది. ఒక్కో షేరుకు రూ.55-58 ధరతో రూ.21.23 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఆఫర్ జులై 12న ముగుస్తుంది. సోలార్ ఎనర్జీ సొల్యూషన్ ప్రొవైడర్ అహాసోలార్ టెక్నాలజీస్ కంపెనీ రూ.12.85 కోట్ల ఐపిఒ కూడా జులై 10న ప్రారంభం కానుంది. దీని ఇష్యూ ధర ఒక్కో షేరుకు రూ.157గా నిర్ణయించారు. స్టాఫింగ్, అవుట్‌సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్ సర్వీస్ కేర్ ఐపిఒ జులై 14న ఓపెన్ కానుంది. 30.86 లక్షల షేర్లతో ఐపిఒ ఇష్యూ ధరను ఇంకా నిర్ణయించలేదు. కోల్‌కతాకు చెందిన ఆభరణాల విక్రయ సంస్థ సెన్‌కో గోల్డ్ జులై 14న లిస్ట్ కానుంది. ఇది గ్రే మార్కెట్‌లో షేరుకు చివరి ఇష్యూ ధర రూ.317కి 35శాతం ప్రీమియంతో ట్రేడవుతోంది.



## ఎఫ్‌పిఐ పెట్టుబడులు రూ.22వేల కోట్లు

**ముంబై, జులై 10:** అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్ మార్కెట్లో కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ ఈక్విటీల్లో భారీగా పెట్టుబడులను కొనసాగించారు. ఈ నెల మొదటి వారంలో దాదాపు రూ.22వేల కోట్ల విలువైన నిధులను విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) పెట్టుబడి పెట్టారు. గత కొన్ని వారాలుగా దేశీయ ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉండడం, ఇతర మార్కెట్ల కంటే భారత ఈక్విటీలపై విశ్వాసం పెరగడంతో ఎఫ్‌పిఐలు పెట్టుబడులను కొనసాగిస్తున్నారు. ఇటీవల భారత షేర్ మార్కెట్ల రికార్డు ర్యాలీకి ఎఫ్‌పిఐలు కీలక మద్దతు ఇచ్చారు. ఇదే ధోరణి కొనసాగితే జులై నెలలో అత్యధికంగా విదేశీ నిధులు రావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతకుముందు మేలో రూ.43,838 కోట్లు, జూన్‌లో రూ.47,148 కోట్ల కంటే ఎక్కువ నిధులు ఎఫ్‌పిఐలు పెట్టవచ్చని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తెలిపింది. ఇటీవల అమెరికా ఫెడ్ మరోసారి కీలక రేట్లనుపెంచనుందనే సంకేతాలమధ్య రానున్న రోజుల్లో నిధుల ఉపసంహరణకు మొగ్గు చూపవచ్చని కూడా కోటక్ సెక్యూరిటీస్ తెలిపింది. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ప్రస్తుత నెలలో 7వ తేదీ వరకు ఎఫ్‌పిఐలు మొత్తం రూ.21,944 కోట్ల విలువైన భారతీయ షేర్లను కొన్నారు.

## 'ఫెడిలిటీ'కి సెబి రూ.కోటి జరిమానా

**ముంబై, జులై 10:** కేపిటల్ మార్కెట్స్ నియంత్రణ సంస్థ సెబి మార్కెట్లో జరిగే దాదాపు అన్ని అవకతవకలను దేగకన్నుతో పరిశీలిస్తూ ఉంటుంది. ఏవైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే, భారీగా జరిమానాలు విధిస్తుంది. మరికొన్ని సార్లు మార్కెట్ నుంచి బహిష్కరణ కు కూడా వెనకాడదు. ఫారెన్ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్(ఎఫ్‌పిఐ) నిబంధనలు ఉల్లంగించినందుకు గాను ఫిడిలిటీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీలపై సెబి చర్యలకు దిగింది. ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ మనీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఐఎంఎం) విషయంలో జరిగిన ఈ పొరపాట్లపై కోటి రూపాయల జరిమానా విధించింది. మెటీరియల్ ఇన్ఫర్మేషన్‌లో మార్పును తెలియచేయడంలో జరిగిన జాప్యం కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌పిఐగా ఎఫ్ఐఎంఎం నమోదైంది. కాగా దాని అనుబంధసంస్థ ఫిడిలిటీమేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీతో ఎఫ్ఐఎంఎం విలీనం చేయబడింది. తద్వారా సొంత ఎఫ్‌పిఐ రిజిస్ట్రేషన్ లేకుండానే, ఎఫ్ఐఎంఎంకు సంబంధించిన అకౌంట్ వినియోగించి ఎఫ్ఎంఆర్‌సి ట్రేడింగ్ కొనసాగించినట్లు సెబి గుర్తించింది. యేడాది 6నెలల 20రోజుల పాటు ఎఫ్‌పిఐ లైసెన్స్ లేకుండా 183 బై, 344 సెల్ లావాదేవీలు జరిగినట్లు సెబి న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందు వల్ల మెటీరియల్ సమాచారంలో మార్పును అందించడంలో ఎఫ్ఎంఆర్‌సి విఫలమైంది.




## సైయంట్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 10:** సైయంట్ డిఎల్ఎం షేర్లు సోమవారం దలాల్ స్ట్రీట్‌లో ప్రీమియంలో లిస్టయ్యాయి. సైయంట్ డిఎంఎం కంపెనీ ఒక్కో షేరు రూ.403 వద్ద లిస్టయింది. నేషనల్ స్టాక్ ఎక్చేంజ్‌లో దాని ఇష్యూ ధర ఒక్కొక్కటి రూ.265తో పోలిస్తే 52శాతం ప్రీమియంతో లిస్టయింది. బిఎస్ఇలో షేరు 51శాతం ప్రీమియంతో రూ.401 లిస్టయింది. లిస్టింగ్‌కు ముందు సైయంట్ డిఎల్ఎం షేర్లు గ్రే మార్కెట్‌లో ఒక్కో షేరుకు రూ.160-165 ప్రీమియంలో ట్రేడయ్యాయి. ఇది ఇష్యూ ధర రూ.265 కంటే దాదాపు 60 శాతం ఎక్కువ. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ కంపెనీ ఈ ఐపిఒ పెట్టుబడి దారుల మొదటి రోజు భారీగా రాబడి ఇచ్చింది. ఈ ఐపిఒ 71.35 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. జూన్ 27-30 మధ్య ఒక్కో షేరు ధర రూ.250-265 మధ్య సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ చేశారు. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్లు కోసం రిజర్వుఅయిన కోటా 95.87 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్‌ల పోర్షన్ 47.75 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కేటాయింపు 52.17 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఉద్యోగుల కోసం 2.60 రెట్లు మాత్రమే బుక్ అయింది. ఈ కంపెనీని 1993లో స్థాపించారు. సైయంట్ డిఎల్ఎం ఎలక్ట్రానిక్ తయారీ సేవలను బిల్డ్ టు ప్రింట్, బిల్డ్ టు స్పెసిఫికేషన్ సేవలతో సహా ఉత్పత్తి రూపకల్పన, వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన సౌకర్యవంతమైన తయారీ సేవలను అందిస్తుంది.




# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 10:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచీతూచీ వ్యవహరించారు. అయితే రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్ల వెల్లువెత్తడంతో సూచీలకు కలిసొచ్చింది. దీంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగించాయి. ఉదయం 65,482 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా ఒడుదుడుకులకు లోనైంది. ఇంట్రాడేలో 65,246-65,633 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 63.72 పాయింట్లు పుంజుకొని 65,344.17 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 24.10 పాయింట్లు పెరిది 19,355.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాస్టీల్, భారతీ ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. టైటాన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 'సీనియర్ సిటిజన్ కేర్' గడువు పొడిగింపు

**ముంబై, జులై 10:** ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సీనియర్ సిటిజన్ల కోసం అందిస్తున్న స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2020లో 'సీనియర్ సిటిజన్ కేర్' పేరుతో తీసుకొచ్చిన ఈ ప్రత్యేక ఎఫ్‌డి పథకం గడువును ఈ యేడాది నవంబర్ 7వరకు పొడిగించింది. ఈ పథకం కింద రూ.5 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు ఇచ్చే అదనపు వడ్డీ 0.50 శాతంతో పాటు,అదనంగా మరో 0.25శాతం వడ్డీని బ్యాంకు అందిస్తోంది. 5-10 సంవత్సరాల కాలానికి 7.75 శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. దీంతో ఈ పథకం ఎంచుకున్న సీనియర్ సిటిజన్లు సాధారణ ఖాతాదారుల కంటే 0.75శాతం ఎక్కువ వడ్డీ ఆదాయం పొందుతారు. ఇక సాధారణ ఎఫ్‌డిలో సీనియర్ సిటిజన్లకు బ్యాంకు అందిస్తున్న వడ్డీరేట్లు 7రోజుల నుంచి 10 యేళ్ల మధ్య కాలపరిమితులపై కనిష్టంగా 3.50 శాతం నుంచి గరిష్టంగా రూ.7.75 శాతం మధ్య వడ్డీ ఇస్తోంది. ఇందులో 4యేళ్ల 7 నెలల కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిపై అత్యధికంగా 7.75శాతం వడ్డీ అందిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.